కించ, యల్లాజీయ్యే॥ శ్లో॥ శుచీన్మంత్రవిద్యో దైవేత్రీన్ విప్రాన్ పితృకర్మణి। దైవేప్యేకథవైకైకం సపిండీకరణంవినా॥

తా॥ సపిండీకరణముసందుతప్ప ప్రతిసంవత్సరముచేయు శ్రాద్ధ మునందు విశ్వేదేవ స్థానమున పరిశుద్ధులగు బ్రాహ్మణుల నిద్దఱిని, పితృస్థానమున ముగ్గుఱిని లేక ఒకరొకరినిగాని నియమింప వలయును.

కొందరు విష్ణుస్థానమునుగూడ నుంచుదురు. దేశాచారముల ననుసరింపవలయును. ఇతి శ్రాద్ధభోక్తృ సంఖ్యావిషయసమాప్తః.

* అథ వైతరణీగోదానవిషయః. *

శ్లో॥ పిండ సంయోజనాదూర్ధ్వం ప్రేతత్వస్య నివృత్తయే । మార్జనాదిషు సర్వేషు చతుర్థోపి నివర్తయే । ఏతస్మిన్ కాలే వా బ్రాహ్మణ విసర్జనాంతేవా వైతరణీ గోదానం కార్యమ్॥ స్మృతిసారే॥ శ్లో॥ ప్రేతలోకా త్పితృలోక గమనార్థంచ వైతతః । నద్యా వైతరణీ నామ్న్యా గాందద్యో త్తరణాయవై॥

తా॥ ప్రేత తన నివాసస్థానమునుంచి పితృలోకమునకుఁ బోవునప్పుడు వైతరణీనదినిదాటుటకుగాను వైతరణీగోదానం చేయవలెను.

ఇతి వైతరణీగోదాన విషయస్సమాప్తః.

* అథ పాలాశవిధిః. *

యది పితుర్మరణకాలే దేశకాలాదిభిస్సంస్కార కృత్యం నకుర్వీతచేత్ । తదా సంవత్సరమధ్యే గురుశుక్రమౌఢ్య మలమాస చాతుర్మాస్యాది దోషరహితకాలే భద్రతిథి త్రిపదర్క్ష భృగ్వంగారార్కి వార ధనిష్ఠాపంచక వ్యతిరిక్తశుద్ధదినే చంద్రతారా బలాన్వితే పునస్సంస్కార ముపక్రమేత్ । యద్యస్థి స్థితిచేత్తదా అస్థిభిరేవ పునర్దాహః అస్థ్యభావశ్చే త్తదా పలాశవృంతైః శరీరాకృతిం కృత్వా పునర్దాహయేత్ ॥

తా॥ తండ్రియొక్క మరణకాలమువందు దేశకాలాది వైపరీత్యములచేత సంస్కారకృత్యమును జేయనియెడల సంవత్సరకాల మతిమించకమునుపే గురుశుక్రమౌఢ్యముల మాసాది దోషరహిత మైనదియును త్రిపదర్క్షాది దుష్టనక్షత్ర వ్యతిరిక్త దినమునందు తారాబల చంద్రబలములు గలిగియుండఁగా మఱల సంస్కారమును జేయునట్టి విధము నుపక్రమించవలయును. అప్పు డస్థులున్నయెడల మంత్రములతో ఆ అస్థులచేత పునర్దహనమును జేయవలయును. అస్థులు నష్టమైనయెడల పలాశవృంతములచేత శరీరాకృతిని జేసి మంత్రవిధిగా దహనము జేయవలయును. పాలాశవిధికి సంచయనములేదు. క్షీరములుజల్లి పిండప్రదానము చేయవలెను.

* దేశాంతరగతమృతినిర్ణయః. *

దేశాంతరమునకుఁ బోయిన వానియొక్క వృత్తాంతము ౧౫ సంవత్సరములలోపలఁ దెలియఁబడకపోయెనేని పుత్రుఁడు ౧౬ వ సంవత్సరమందు ఔర్ధ్వదైహిక క్రియలను జేయవలయునని జాతూకర్ణ్యుఁడు వచించెను. పితృ వ్యతిరిక్తులకు ౧౨ సంవత్సరములు గడచిన పిమ్మట పైతృమేధిక కర్మలను జేయవలయునని బృహస్పతివచించెను

* అథ కర్త్రాంతరే పితుః సజీవత్వమ్ *

కర్మానంతరమందు తండ్రి జీవించియున్నాఁడని తెలిసినను, లేక తండ్రి స్వయముగ గృహమునకు వచ్చినను చేయఁదగిన విధిని జెప్పుచున్నాను. అప్పుడా వచ్చినవానిని ఘృతకుంభమునందుఁబెట్టి జ్యోతిశాస్త్రముచే నిర్దిష్టమైన లగ్నమునందు లేవఁదీసి జాతకర్మ మొదలు చూడా కర్మాది సంస్కారంబులను జేసి యేదైన నొకపర్వతమునందు ౧౨ దినములు ఉపవాసములను జేయించి పూర్వము పరిణీతయైన భార్యనుగాని, యట్టిభార్య లేనప్పుడు వేరొకభార్యనుగాని పాణీగ్రహణము వారివారి విధిచేచేసి గ్రహించవలయునని వృద్ధమనువువచించె. ఘృతకుంభాదున్మగ్నం పునర్జాతకర్మణా సద్యస్థాలం సంస్కరిష్యే ॥ ఇతి సంకల్ప్య ॥ తక్కిన ప్రయోగము అచార్యునియొక్క అనుమతి ప్రకారము జరుపవలెను. గ్రంథవిస్తరభీతిచే వ్రాయనైతి.

* అథ రజస్వలా కంఠసూత్రవిసర్జనమ్ *

శ్లో॥ దశాహాభ్యంతరే దైవాత్ప్రేతభార్యా రజస్వలా ॥ తదా శ్రాద్ధాదికం కార్యం స్నాత్వా సూత్రం విసర్జయేత్ ॥

తా॥ పదిదినములలోపల ప్రేతభార్య రజస్వల యయ్యెనేని అప్పుడు శ్రాద్ధమునుమాత్రమునిలుపకచేసి స్నానానంతరమందు కంఠసూత్రాదికమును విసర్జించవలయును.

* అథ జ్ఞాతిభోజనమ్ *

శ్లో॥ సపిండాన్ భోజయేత్సర్వాన్ సాదశాహం స్వశక్తితః ।
విషమాహస్సు వాన్యాంశ్చ పుణ్యం ప్రేతస్య దుర్లభమ్ ॥

తా॥ మరణాది పదిదినముల వఱకును కర్తయగువాఁడు జ్ఞాతులతోఁగూడ భోజనము జేయవలెను. లేదా బేసిదినములయందైనను

భోజనమును జేయించవలయును. సపిండులు తృప్తిని బొందినయెడల ప్రేతకు సర్వోత్తమమైన తృప్తిగలుగును.

* అ ధ స పిం డీ క ర ణే ము ఖ్య క ర్తా ర ః *

శ్లో॥ పితుస్సపిండీకరణం బంధుభిస్తుకృతం యది । పునః ప్రేతత్వ ముక్త్యర్థం సుతః కుర్యాత్సపిండనమ్ ॥

తా॥ తండ్రికి సపిండీకరణము బంధువులచేఁ జేయఁబడెనేని ప్రేతత్వవిముక్తికొఱకు పుత్రుఁడు మఱలసపిండీకరణము చేయవలెను.

శ్లో॥ జ్యేష్ఠపుత్రస్య సద్భావే కనిష్ఠః కురుతేక్రియాం । ప్రేతత్వాన్న విముచ్యేత పితృత్వం నచగచ్ఛతి ॥

తా॥ జ్యేష్ఠపుత్రుఁడుండఁగ కనిష్ఠుఁడు ప్రేత కృత్యంబులను జేసినయెడల తండ్రికి ప్రేతత్వముపోదు. పితృలోకంబునుగలుగదు.

శ్లో॥ జ్యేష్ఠోవాథ కనిష్ఠోవా జ్యేష్ఠభార్యా సుతోదహేత్ । అగ్నికార్యే ప్రధానత్వాత్ జ్యేష్ఠభార్యా సుతోగ్రజః ॥ అనేకపత్నీ పుత్రాణాం యస్తు జ్యేష్ఠస్స ఏవహి । పితు స్సపిండీకరణం కు ర్యా దిత్యాహ కాశ్యపః ॥

తా॥ జ్యేష్ఠుఁడయినను, కనిష్ఠుఁడయినను జ్యేష్ఠ భార్యాసుతుఁడు అగ్నికార్యమునందుఁ బ్రధానుఁడు. అనేకపత్నులయొక్క పుత్రులలో జ్యేష్ఠపుత్రుఁడు తండ్రికి సపిండీకరణమును జేయవలయును.

ఇతి సపిండీకరణ కర్తృవిషయ స్సమాప్తః.

* అ థ క ర్తృ ప త్నీ ర జో ద ర్శ న వి ష య మ్ *

స్మృతిసంగ్రహే॥ శ్లో॥ దశాహాభ్యంతరే దైవాత్ప్రేతభార్యా రజస్వలా । తదాశ్రాద్ధాదికం కార్యం స్నాత్వాసూత్రం విసర్జయేత్॥ శ్లో॥ దశాహమధ్యేతు రజస్వలాచే త్ప్రేతస్య భార్యా యదివా ప్రసూతా । తత్స్నాతకాంతే విధిరత్రసర్వం తదుక్తకాలేపి సపిండనం స్యాత్ । ప్రేతస్య భార్యా యదివా రజస్వలా కర్తుశ్చ భార్యాత్వథవా రజస్వలా । సపిండనం నైవ విధీయతేత్ర స్యాద్వాపరేషాం విధిరేష ఉక్తః ॥ కించ ॥ శ్లో॥ ఏకాదశేహ్ని సంప్రాప్తే కర్తృభార్యా రజస్వలా। అద్యశ్రాద్ధం ప్రకుర్వీత దానాదీంశ్చ విసర్జయేత్॥ రజస్వలా పతిశ్చైవ సూతికాయాః పతిస్తథా । భాండస్పర్శన పర్యంతం భర్తు

రేవ నశుద్ధ్యతా ॥ ఉపరాగే పరదినే సూతావేకాదశే స్మృతాః ।
మృతాహేష్టుత్రయోదశ్యా మాస్తృవే ప్రథమేహని ॥

తా॥ ప్రేతకృత్యము మధ్యయందు కర్తృ ప్రేతల యొక్క భార్యలు రజస్వలలైనను, ప్రసవించినను అప్పుడు శ్రాద్ధాదికంబును వదలివేసి పిమ్మట భార్య స్నానముజేసిన వెనుక మిగిలిన కృత్యంబుల నన్నింటిని జేయవలెను. శుద్ధిదినంబున కర్తయొక్క భార్య రజస్వలయైనను, ప్రసవించినను ఆద్యశ్రాద్ధంబును మాత్రము చేయవలెను. శుద్ధిదినంబున మిగిలిన కృత్యములను జేయవలయును. ఉపరాగము నందు పరదినంబునందును, ప్రసూతియందు శుద్ధిదినమునందును, రజస్వల యందైదవ దినమునందును, మరణంబునందు పదమూడవదిన మునందును శుద్ధిదినంబులు. మఱియొకవిషయము- ఒక స్త్రీ ఋతు దినమునకు నాలుగవదినంబున తనభర్తయొక్క మృతతిథి సంప్రాప్త మైనప్పుడు మృతదినంబుననే భర్తయొక్క ప్రత్యాబ్దికము తిథితప్పించకుండా ఆదినమందే జరిపించుట కొందరిమతము.

ఇతి కర్తృ ప్రేతయోః భార్యాణాం రజోవిషయస్సమాప్తః.

* అథ సర్పహత శ్రాద్ధ ప్రయోగః *

ఈ శ్రాద్ధమునే కొందఱు సర్పశాంతియని చెప్పుదురు. భార్యకు గర్భోత్పత్తికాకున్నను, మృతాపత్యము గలిగినను అట్లు ప్రతిబంధకమైన ప్రేతోపద్రవము నివర్తించుటకై నారాయణబలియు, నాగబలియు జేయవలయును. అందు నారాయణబలి శుక్లైకాదశి యందుగాని, పూర్ణిమయందుగాని చేయవలెను. ఇక నాగబలి దర్శయందుగాని, పూర్ణిమయందుగాని, పంచమియందుగాని, ఆశ్లేషతోగూడిన నవమియందుగాని చేయవలెను. తత్రాయం ప్రయోగః ॥ ఏవం...త్థం బ్రాహ్మణసభాయాం మమ ఇహజన్మని జన్మాంతరేవా సంజాత సర్పవధదోష పరిహారార్థం ప్రాయశ్చిత్త ముపదిశంతు భవంతః ॥ (బ్రాహ్మణులతో మనవిచేయవలెను) పిమ్మట సభయందు గోమూల్యము నుంచి ప్రార్థించునది. "సర్వేధర్మవివక్తారః"

అని ప్రార్థింపఁగా సభ్యులు చతుర్దశకృచ్ఛ్రప్రాయశ్చిత్తే నాముకప్రత్యామ్నాయద్వారా పూర్వోత్తరాంగసహితేనా చరితేన తవశుద్ధిర్భవిష్యతి ॥ అని యుపదేశించినపైన దేశకాలములుచ్చరించి పరిషదుపదిష్ట చతుర్దశకృచ్ఛ్ర ప్రాయశ్చిత్త మముస ప్రత్యామ్నాయేనాహమాచరిష్యే ॥ యని సంకల్పించి క్షౌరము మొదలగునవి జేసికొనవలెను. (అథ సర్పవధదోషపరిహారార్థంలోహ దండదానంకుర్యాత్ ॥ శాలిచూర్ణేన సర్ప ప్రతిమాంకృత్వా ॥ తతః ప్రార్థనం ॥ శ్లో॥ ఏహి పూర్వమృతస్సర్ప అస్మిన్ పిష్టే సమావిశ । సంస్కారార్థం మహం భక్త్యా ప్రార్థయామి సమాహితః ॥ ఇత్యావాహ్య ॥ సంపూజ్య ॥ అథ బలిః ॥ భోసర్పఇమం బలింగృహాణ మమాభ్యుదయంకురు॥ ఇతి బలింకుర్యాత్ ॥ కర్తా పాదాప్రక్షాళ్య॥ ఏవం... ...ర్థం సభార్యస్య మమేహజన్మని జన్మాంతరేవా జ్ఞానాదజ్ఞానాద్వా సంజాత 'ర్పవధ దోష పరిహారార్థం సర్పసంస్కార కర్మకరిష్యే ॥ ఇతి సంకల్ప్య ॥ అథాగిదిం ప్రతిష్ఠాప్య ॥ ప్రజ్వల్య ॥ అస్మిన్ సర్పసంస్కార కర్మణి దేవతా పరిగ్రహార్థ మన్వాధానం కరిష్యే॥ అథ సర్పముఖే ఆజ్యం నిధాయ॥ శ్లో॥ త్రాహి త్రాహి మహాభోగిన్ సర్వోపద్రవ దుఃఖితః । సంతతిందేహిమే పుణ్యాం నిర్దుష్టాం దీర్ఘదేహినీమ్॥ ప్రసన్నం పాహి మాం భక్త్యాకృపాళోదీనవత్సల । జ్ఞానతోఽజ్ఞానతోవాపి కృతస్సర్ప వధోమయా ॥ జన్మాంతరే తథైతస్మిన్ మత్పూర్వైరథవావిభో । తత్పాపం నాశయక్షిప్ర మపరాధం క్షమస్వమే ॥ ఇతి సంప్రార్థ్య నాగేంద్రం స్నాత్వాఽగత్యతతః పునః ॥ అగ్నయేనమః ఇతి సర్పదహనం కార్యమ్ ॥ (సర్పము హుతముకాఁగానే జలముచే చల్లార్పవలయును.) సవ్యముచేతనే సర్పసంస్కారకర్మయు జేయువలయును. అస్థిసంచయన ముక్కఱలేదు స్నానముఁజేసి గృహమునకురావలెను. భార్యతోఁగూడ తనకు త్రిరాత్రమాశౌచము. ౪వ దినమందు సచేల స్నానముఁజేసి- ఏవం...ర్థం సర్పస్వరూపిణే బ్రాహ్మణాయ యథాశక్తి ఆమదానం కరిష్యేనమః ॥ అథ ప్రాయశ్చిత్తంకృత్వా ॥ ఏవం ...ర్థం సర్పశ్రాద్ధం సద్యః కరిష్యేనమః ॥ సర్ప- అనంత- శేష- కపిల- నాగ- కాలిక- శంఖపాల- భూధర- ఇత్యష్ట బ్రాహ్మణాన్

నిమంత్ర్య ॥ క్షణం దద్యాత్ ॥ మండలం కుర్యాత్॥ సర్పస్వరూపిణే బ్రాహ్మణాయ ఇదం పాద్యందదామి ॥ అనంతస్వరూ...మి॥ శేష స్వరూ...మి ॥ కపిలస్వరూ...మి ॥ నాగస్వరూ...మి ॥ కాలిక స్వరూ...మి ॥ శంఖపాల ... ...మి ॥ భూధర ... ...మి ॥ సర్వత్ర పాదాప్రక్షాళ్య ॥ నమో బ్రహ్మణ్య...నమ, ॥ శ్లో॥ యథేచ్ఛసి మహారాజ...నమోనమః ॥ తోయం శిరసిధారయేత్ ॥ కర్తా పాదా ప్రక్షాళ్య । సర్పస్వరూపిణే బ్రాహ్మణాయ ఇదమాసనందదామి । సర్వత్ర ఆసనందద్యాత్॥ అథావాహనంకుర్యాత్॥ క్షణానిదద్యాత్॥ భోసర్ప ఇదంతే అర్ఘ్యందదామి॥ అనంతాయ...దదామి॥ శేషాయ ...మి ॥ కపిలస్వరూపాయ...మి ॥ నాగస్వరూపాయ...మి ॥ కాలి కస్వ...మి ॥ శంఖపాల...మి ॥ భూధర...మి ॥ గంధాక్షత ధూప దీప వస్త్రాదిదానం సర్వత్రకార్యమ్ ॥ (పిమ్మట బియ్యము మొదలగు నవి బ్రాహ్మణులకు సమర్పించవలెను.) సర్పాయ ఇదమామం సపరి కరం సవ్యంజనం సతాంబూలం సదక్షిణాకం సతిలాపిధానోదకుంభం బ్రాహ్మణాయ సంప్రదదేనమమ॥ అనంతాయ...నమమ॥ శేషాయ ...నమమ ॥కపిల స్వరూపాయ...నమమ ॥ నాగ...నమమ॥ కాలిక ...నమమ॥ శంఖపాల...నమమ॥ భూధర...నమమ॥ బ్రాహ్మణాన్ సంతుష్టయేత్ ॥ ఏవం...ర్థం సర్పబలి పిండప్రదానాని కరిష్యేనమః॥ గోమయేనానులిప్య ॥ దర్భాన్ పరిస్తీర్య ॥ యవోదకం దదామి ॥ సర్పాయ ఇమం పిండందదామి ॥ అనంతాయ...దదామి॥ శేషాయ ...మి ॥ కపిలస్వరూపాయ...మి । నాగ... ...మి । కాలిక ... ... మి ॥ శంఖపాల... ...మి । భూధర... ...మి ॥ తూష్ణీం పిండశేషం నిధాయ । పిండానాముపరి యవోదకందదామి॥౮॥ అథ పిండపార్వణ పూజాం కరిష్యేనమః ॥ పిండే వస్త్రం నిధాయ ॥ దర్భపత్రాంత్సమ ర్పయామి ॥ ధూపమాఘ్రాపయామి ॥ దీపం దర్శయామి ॥ ధూప దీపానంతరం శుద్ధాచమనం సమర్పయామి ॥ అథనైవేద్యంకుర్యాత్॥ యథాశక్తి దక్షిణాం దద్యాత్ ॥ అథ గోదానం బ్రాహ్మణాయ దద్యాత్ ॥ అనేన సర్పబలి పిండప్రదానేన భగవాన్ త్సర్పా...భో సర్ప పుణ్యలోక ప్రాప్తిరస్తు ॥ మమ వంశవృద్ధింకురు ॥ అయోధ్యా

మధురా...లభేత్ ॥ పిండానుద్వాసయేత్ ॥ కర్తా పాదౌప్రక్షాళ్య ॥ ప్రాగ్భాగే నూరసవస్త్రం పరిస్తీర్య ॥ తత్ర తండులం పూరయిత్వా॥ ఏకం కలశం నిధాయ ॥ తదుపరి వస్త్రం నిక్షిప్య ॥ నాగ స్వరూప సువర్ణ ప్రతిమాం నిధాయ ॥ సర్పస్వరూప మావాహయామి। అనంత...యామి । శేష...యామి । కపిల...యామి । నాగ...యామి। కాలిక...యామి । శంఖపాల...యామి ॥ భూధర...యామి ॥ కేచిత్త్వష్ట కలశస్థాపనం కుర్యుః ॥ అథ షోడశోపచారైరభ్యర్చ్య ॥ అథ ప్రార్థనా ॥ శ్లో॥ బ్రహ్మలోకేచయే సర్పాశ్శేష నాగపులోగమాః । నమోస్తుతేభ్య స్సుప్రీతాః ప్రసన్నాస్సంతుతే సదా ॥ విష్ణులోకేచ యేసర్పాః వాసుకి ప్రముఖాశ్చయే । నమోస్తుతేభ్య స్సుప్రీతాః ప్రసన్నాస్సంతుతేసదా ॥ రుద్రలోకేచయేసర్పా స్తక్షక ప్రముఖాశ్చయే । నమోస్తు—సదా ॥ ఖాండవస్య తథాదాహే స్వర్గంయేచ సమాశ్రితాః । నమోస్తు—సదా ॥ సర్పసత్రేచయేసర్పా అస్తికేనచ రక్షితాః । నమోస్తు—సదా ॥ మలయేచైవవ యేసర్పాః కర్కోటక ముఖాశ్చయే । నమోస్తు...సదా ॥ ధర్మలోకేచ యేసర్పావైతరణ్యాం సమాశ్రితాః । నమోస్తు...సదా॥ యేసర్పాః పార్వతీయేషు దరీ సంధిషు సంస్థితాః । నమోస్తు...సదా ॥ గ్రామేవాయదివారణ్యే యేసర్పాః ప్రచరంతిహి । నమోస్తు... సదా ॥ పృథివ్యాంచైవయే సర్పా యేసర్పా బలిసంస్థితాః । నమోస్తు...సదా ॥ రసాతలేచయే సర్పా అనంతాద్యా మహాబలాః । నమోస్తు—సదా ॥ తతః ఆచార్యం సంపూజ్య ॥ ఏవం— ర్థం కృతస్య సంస్కార కర్మణ స్సద్గతి సిద్ధ్యర్థమిమం నాగం సౌవర్ణం సకలశం సవస్త్రం దక్షిణాకం తుభ్యమహం సంప్రదదేనమమ ॥ అనేన స్వర్ణనాగదానేన అనంతాదయో నాగదేవతాః ప్రియతామ్॥ యస్య స్మృత్యాచ నమోక్త్యా—మయా కృతం సర్పసంస్కారాఖ్యం కర్మ తద్భవతాం విప్రాణాం వచనాత్పరమేశ్వర ॥ ప్రసాదాత్సర్వం పరిపూర్ణమస్తు ॥ తథాస్తు । ఇతి విప్రాః వదేయుః ॥ బ్రాహ్మణేభ్యో దక్షిణాం దద్యాత్ ॥ ఆశీర్వాదః ॥ నూతన వస్త్రాణి ధారయేత్ ॥

శ్లో॥ కృత్వా సర్వస్య సంస్కారమనేన విధినానరః । నిరోగో జాయతే క్షిప్రం సంతతిం లభతే శుభామ్ ॥

ఈ పూర్వోక్తప్రకారముగ సంస్కారము జేయువానికి మహారోగమైనను శీఘ్రముగ నివర్తించును. శుభమైన సంతతియు గలుగును. సూర్యప్రార్థనం కుర్యాత్ ॥

ఇతి సర్వసంస్కారవిధి స్సమాప్తః.

* మృతాశౌచాంతర్గత శ్రాద్ధ విషయమ్. *

యాజ్ఞవల్క్యః॥ శ్లో॥ మాతుర్దశాహ మధ్యేతు పితుః ప్రత్యాబ్దికం యది । రుద్రాహే షోడశాత్పూర్వం పితుశ్శ్రాద్ధం సమాచరేత్ ॥ పితుర్దశాహమధ్యేతు మాతుః ప్రత్యాబ్దికంయది । రుద్రాహే షోడశాదూర్ధ్వం మాతుశ్శ్రాద్ధం సమాచరేత్ ॥ (షోడశాత్ సపిండీకరణాదిత్యర్థః ॥)

తా॥ తల్లియొక్క మరణదినము మొదలుకొని దశాహములోపల తండ్రియొక్క ప్రాతిసంవత్సరిక శ్రాద్ధము సంభవించెనేని ౧౧వ దినమునందు శ్రాద్ధహోమమైన పిమ్మట షోడశమునకు పూర్వమునందు ప్రత్యాబ్దిక శ్రాద్ధమును జేయవలయును ఆ ప్రకారముగానే తండ్రియొక్క మరణదినము మొదలుకొని పదిదినముల లోపల తల్లియొక్క ప్రాతిసాంవత్సరిక శ్రాద్ధ మంతరితమైనయెడల ౧౧వ దినమునందు షోడశ శ్రాద్ధమైన పిమ్మట తల్లియొక్క ప్రాతిసాంవత్సరిక శ్రాద్ధమును జేయవలయునని యాజ్ఞవల్క్యమునివరుండు చెప్పె. ఇచ్చట షోడశమనగా సపిండీకరణమునకని యర్థము. ఇతి మృతాశౌచాంతర్గత శ్రాద్ధవిషయ సమాప్తః.

* దశదానమంత్రాః. *

దేశకాలౌ సంకీర్త్య॥ మమ పితుః పాపక్షయార్థం దశదానాని కరిష్యే సమః । ఇతిసంకల్ప్య ॥ ప్రత్యేకం బ్రాహ్మణమభ్యర్చ్య ॥

గోదానం॥ శ్లో॥ గవామంగేషు తిష్ఠంతి భువనాని చతుర్దశ । యస్మాత్తస్మాచ్ఛివం మే స్యాదతశ్శాంతిం ప్రయచ్ఛమే ॥ ఇతి గోదానం దద్యాత్ ॥ భూదానం ॥ శ్లో॥ సర్వసస్యాశ్రయాభూమి ర్వరాహేణ సముద్ధృతా । అనంత పుణ్యఫలదా అతశ్శాంతిం ప్రయచ్ఛమే॥

భూదానం దద్యాత్ ॥ తిలదానం॥ శ్లో॥ తిలాః పాప హారాన్నిత్యం విష్ణోర్దేహ సముద్భవాః । పాపం హరంతుమే క్షిప్ర మతశ్శాంతిం ప్రయచ్ఛమే ॥ తిలదానంకుర్యాత్ ॥ హిరణ్యదానం ॥ శ్లో॥ హిరణ్యగర్భ గర్భస్థం హేమబీజం విభావసోః । అనంతపుణ్యఫలద మతశ్శాంతిం ప్రయచ్ఛమే ॥ హిరణ్యదానం కుర్యాత్ ॥ ఆజ్య దానం॥ శ్లో॥ కామధేనోస్సముద్భూతం సర్వక్రతుషు సంస్థితం । దేవానా మాజ్యమాహార మతశ్శాంతిం ప్రయచ్ఛమే ॥ ఆజ్యదానంకుర్యాత్ ॥ వస్త్రదానం॥ శ్లో॥ శీతవాతోష్ణ సంత్రాణం లజ్జాయా రక్షణంపరం। దేహాలంకరణం వస్త్ర మతశ్శాంతిం ప్రయచ్ఛమే॥ వస్త్రదానంకుర్యాత్ ॥ ధాన్యదానం ॥ శ్లో॥ ధన్యం కరోషిదాతార మిహలోకే పరత్రచ ॥ యస్మాత్తస్మాచ్ఛివంమేస్యాదత శ్శాంతి ప్రయచ్ఛమే ॥ ధాన్యం దద్యాత్ ॥ గుడదానం ॥ శ్లో॥ ఇక్షుఖండ సముద్భూతో గుడో మధువిరాజితః । యస్మాత్తస్మాచ్ఛివంమేస్యాదతశ్శాంతిం ప్రయచ్ఛమే ॥ గుడందద్యాత్ ॥ రజితదానం ॥ శ్లో॥ పితృప్రీతి కరత్వం హిరౌప్య చంద్రసముద్భూతే । త్వద్దానాది హచాముత్ర శ్రేయస్స్యాద్రజితం మమ ॥ రజితందద్యాత్ ॥ లవణదానం ॥ రసానామగ్రజం శ్రేష్ఠం లవణం బలవర్ధనం । యస్మాత్తస్మాచ్ఛివంమేస్యాదతశ్శాంతిం ప్రయచ్ఛమే ॥ ఇతి దశదానాని బ్రాహ్మణేభ్యో దద్యాత్ ॥

ఇతి దశదానాన మంత్రాస్సమాప్తాః

* అథ విశేష దానాని. *

హిరణ్యదానం॥ శ్లో॥ హిరణ్యగర్భగర్భస్థం హేమబీజం విభావసోః । అనంతపుణ్య ఫలదమతశ్శాంతిం ప్రయచ్ఛమే ॥ హిరణ్యదానం దద్యాత్ ॥ తిలపాత్రదానం ॥ శ్లో॥ తిలాః పాపహారాన్నిత్యం విష్ణోర్దేహ సముద్భవాః। తిలపాత్ర ప్రదానేన ప్రియతాంకమలాపతిః॥ తిలపాత్రంకుర్యాత్ ॥ ఛత్రదానం ॥ శ్లో॥ ఇహాముత్రాతప త్రాణాం కురు కేశవమే ప్రభో । ఛత్రం త్వత్ప్రీతయేదత్తం బ్రాహ్మణాయ మయాశుభమ్ ॥ ఛత్రదద్యాత్ ॥ పాదుకదానం॥ శ్లో॥ కంటకోచ్ఛిష్ట పాషాణ వృశ్చికాది నివారణే । పాదుకే సంప్రయచ్ఛామి కృపయా త్వం ద్విజోత్తమ ॥ పాదుకదానందద్యాత్ ॥ కటదానం॥ శ్లో॥ కటం

దాస్యామి విప్రేంద్ర । గృహాణత్వం సుఖప్రదం । అనేన కటదానేన ప్రియతాం పితరస్సదా ॥ కటం దద్యాత్ ॥ చందన ఖండదానం ॥ శ్లో॥ మలయావాస మందార సుఖ బృందారకార్చిత । చందనత్వ త్ప్రసాదేన్మ సాంద్రానందం ప్రవర్ధయ ॥ చందనం దద్యాత్ ॥ దీప దానం ॥ శ్లో॥ దీపం దాస్యామి విప్రేంద్ర తుభ్యం ధ్వాంతనివారం। అస్య ప్రదానాత్సకలాః దోషాః నాశయ కేశవ ॥ దీపందద్యాత్ ॥ ఘంటాదానం ॥ శ్లో॥ దేవానామిష్టదాఘంటా సర్వదైత్య నివాసినీ । తస్మాద్దాస్యామి తేఘంటాం తద్దానేన సుఖంకురు ఘంటా...కుర్యాత్ చామరదానం ॥ శ్లో॥ శశాంక కరసంకాశ హిమడిండీర పాండుర । ప్రోత్సారయాశు దురితం చామరామర వల్లభ ॥ చామరందద్యాత్ ॥ శయ్యాదానం ॥ శ్లో॥ యథానకృష్ణశయనం శూన్యంసాగరజాతయా। శయ్యామమాప్యశూన్యాస్తు తథా జనన్మనిజన్మని ॥ శయ్యా దానం దద్యాత్ ॥ సప్తధాన్యాని ॥ శ్లో॥ తృప్తిం కరోతిభూతాని ఇహలోకే పరత్రచ । తస్మాత్ప్రీయతే ధాన్య మతశ్శాంతిం ప్రయచ్ఛమే ॥ ఇతి సప్తధాన్యాని దద్యాత్ ॥ సువర్ణం ॥ శ్లో॥ సర్వపాప క్షయకరం సువర్ణం లోకభూషణం । అగ్నేర్బీజం ప్రదాస్యామి తస్మాచ్ఛాంతిం ప్రయచ్ఛమే ॥ ఇతి సువర్ణందానం దద్యాత్ ॥ తండులధానం॥ శ్లో॥ జీవనం సర్వభూతానాం బలపుష్టి వివర్ధనం । తండులందీయతేయస్మా దతశ్శాం... మే ॥ ఇతి తండుల.........త్ ॥ సరస్వతీ ... ॥ శ్లో॥ సరస్వతీ జ్ఞానధాత్రీ విద్యానా మధిదేవతా । విద్యాసాధక కౌశస్య దానాన్మక్తిం సమాప్నుయాత్ ॥ పుస్తక.........త్ ॥ వేణు... ॥ శ్లో॥ వేణుదండ శ్శుభకరో దశావస్థా సురక్షకః । వేణుదండస్య దానేనతృప్తిర్దండ ధరస్యవై ॥ వేణు.........త్ ॥ యజ్ఞోపవీత ॥ శ్లో॥ యజ్ఞోపవీతం పరమం పవిత్రం కర్మసాధకం । యజ్ఞోపవీతదానేన తుష్టాస్స ర్వా మరాస్సదా ॥ యజ్ఞోపవీత...మ్ ॥ అతః మహసోద్దిష్ట దానాని కుర్యాత్ ॥ విశేషదానమంత్రాః స్సమాప్తాః.

(౧౦౮ దానమంత్రములు అష్టోత్తర శతదానకల్పమందు వ్రాసి యున్నాను. ఆ గ్రంథమందు జూడఁదగును.)

———

* అ థ షో డ శ మ హా దా నా ని . *

ప్రాచీన గ్రంథే॥ శ్లో॥ కన్యాజాచ సువర్ణంచ శకటాశ్వ గజా గృహం ॥ లాంగలం సస్యధాత్రీచ కాలచక్రం తథా క్షితిః ॥ మేషశ్చ మహిషశ్చైవ అజినం శయనం తథా । సాలగ్రామశ్చ విజ్ఞేయా మహాదానాని షోడశ ॥

తా॥ ౧ కన్యాదానము, ౨ గోత్రదానము, ౩ సువర్ణదానము, ౪ బండిదానము, ౫ అశ్వదానము, ౬ ఏనుగ దానము, ౭ గృహ దానము, ౮ నాగలిదానము, ౯ పైరుతోనున్న సస్యభూదానము, ౧౦ కాలచక్రదానము, ౧౧ భూదానము, ౧౨ మేకదానము, ౧౩ దున్నపోతుదానము, ౧౪ కృష్ణాజినదానము, ౧౫ శయ్యా దానము, ౧౬ సాలగ్రామదానము. ఈ ౧౬ ను మహాదానములు.

కేచిత్॥ శ్లో॥ కన్యాకనకదాసీచ శకటాశ్వ గజా గృహం । లాంగలం కాలపురుషః కాలచక్రం తథాక్షితిః ॥ మేషశ్చ మహిషశ్చైవ భార్యాచోభయతోముఖీ । తిలపర్వత విజ్ఞేయామహాదానాని షోడశ ॥ ఏవం కేచిత్పాఠః ॥

దానకాలే విశేషః ॥ శ్లో॥ అశ్వం కర్ణేగజందంతే దాసీంకేశే అజాంగుళే । గృహస్తంభే వృషంస్కంధే గాంపుచ్ఛే కన్యకాంకరే ॥ స్పృష్ట్వాచైతాని దానాని తిష్ఠద్దద్యాన్న సంశయః ॥

ఈ షోడశమహాదానములు చేయుటవలన మహావిశేషము కలుగు. గ్రంథ విస్తరభీతిచే నీగ్రంథమందు వానివాని ఫలములు వ్రాయనైతిని ఇతి షోడశమహాదానాః సమాప్తాః.

* మృ తా హ స్సు దె లి య ని చో ని ర్ణ య ము . *

దేశాంతరమందు మృతుఁడగుటచే మాసముమాత్రము దెలిసి మృతిదినము దెలియనిచో నామాసమందమావాస్యయందయినను, శుక్లకృష్ణైకాదశులయందయినను ప్రతివార్షిక శ్రాద్ధముఁ జేయువలెను మృతదినము దెలిసి మాసము దెలియనిచో మార్గశీర్షము. మాఘము, భాద్రపదము, ఆషాఢము- వీనిలో నొకదానియందా తిథిలో వార్షిక శ్రాద్ధమును, మాసము తిథియు రెండును దెలియనిచో యింటినుండి బయలుదేరిన తిథియు మాసము గ్రహించునది. మత్స్యపురాణ

మందలి తిథిమాసములు దెలియనిచో మృతవార్త వినిపించిన తిథిమా
సములు గ్రహించునది. ప్రయాణమందును, మృతవార్తయందును
మాసముదెలిసి తిథితెలియనిచో నామాసమందలి దర్శాదికమందు
వార్షికము. ప్రయాణాదులయందు తిథిమాత్రము దెలిసి మాసము
దెలియనిచో పైనఁజెప్పిన మార్గశీర్షాదులలో నొకమాసమందా తిథి
యందు వార్షికము ప్రస్థాన మరణచ్ఛ్రవణములలో దినము మాసము
నెఱుగనియెడల మాఘమందుగాని, మార్గశీర్షమందుగాని, దర్శయం
దుగాని వార్షికముజేయునది దేశాంతరమృతి మొదలగునవి సంభ
వించిన పాలాశవిధిచే శ్రాద్ధమును జేయవలయును. అప్పుడు దాహ
దినమందే వార్షికముజేయునది ప్రతిసంవత్సరమందు జతిపే శ్రా
ద్ధాదులలో నొకవేళ మృతాహస్సునకు విఘ్నంబుగలిగినను, మృతదిన
ము దెలియఁబడకపోయినను కృష్ణపక్షైకాదశియందు శ్రాద్ధంబును
జేయవలెనుగాని మానఁగూడదు. జాతాశౌచ మృతాశౌచములు
సంభవించినచో శుద్ధిదినఁబుననే కర్తవ్యము.

ఇతి మృతాహనిర్ణయ స్సమాప్తః.

* అథ మృత్తికాస్నానప్రయోగః. *

శ్లో॥ విష్ణుశక్తి సముత్పన్నే శంఖవర్ణే మహీతలే । అనేకరత్న
సంపన్నే భూమిదేవి నమోస్తుతే ॥ (కర్త) నూతనవస్త్రం ధృత్వా ॥
ఆదౌ భూప్రార్థనం కృత్వా ॥ ఏవం...తిథౌ పితుః... గోత్ర
స్య...స్య మమ సమస్త పాపక్షయార్థం పిత్రాణాం పుణ్యలోకానాం
ప్ర్యర్థం అష్టోత్తరశత మృత్తికాస్నానాంగ కూర్చప్రతిష్ఠాపనంకరిష్యే
నమః ॥ అనుజ్ఞార్థం పరిమ ప్రాయశ్చిత్తంకృత్వా॥ కృచ్ఛ్రత్రయం
దద్యాత్ ॥ కూర్చం ప్రతిష్ఠాప్య ॥ ఆవాహ్య॥ ఏవం... ...ర్థం మృ
త్తికాస్నానార్థం ఋత్విగ్వరణం యథాశక్తి బ్రాహ్మణాయదద్యాత్॥
తతః బ్రాహ్మణేభ్యో నూతనవస్త్రాణి దద్యాత్ ॥ అథ మంత్రాః ॥
శ్లో॥ మృత్స్నేహర కృతంపాపం మృత్స్నేభవ శుభప్రదా । మూర్ధ్నిత్వ
త్ప్రేపనాద్దేవి పరమాస్తు గతిర్మమ ॥౧॥ మృత్తికే బ్రహ్మరూపేత్వం
మృత్తికే విష్ణురూపిణి । సుకృతం దుష్కృతంచైవ మాం ప్రాపయ
పరాంగతిమ్ ॥౨॥ మయేదానీం పురాయత్తు మృత్తికే కృతమంజసా।

పాపంనాశయ మే పుష్టిం ప్రియచ్ఛాశు వసుంధరే ॥౩॥ ఓజస్తేజః ప్రి
కాశశ్చ దేహి విశ్వంభరేసదా । ఐహికాముష్మికసుఖం తవమే ధార
ణాద్భవేత్ ॥౪॥ పృథిత్వయా ధృతాలోకా దేవిత్వం విష్ణునాధృతా।
త్వంచధారయమాం దేవి పవిత్రం కురుమాంసదా ॥౫॥

స్నాత్వా॥ ఆచమ్య॥ ఏవం...ర్థం యజమానస్య పితుః...గో
త్రస్య...స్య అంధత్వ మూకత్వ కాణత్వ బధిరత్వ పంగుత్వ పిశాచ
త్వ నివారణార్థం అన్యోన్యసహాయేన ప్రథమ మృత్తికాస్నానమహం
కరిష్యే ॥ స్నాత్వా ॥ తే బ్రాహ్మణాః జలమాదాయ ॥ కూర్చే
నిధాయ ॥ ఏవం...ర్థం యజమానస్య పితుః...గోత్రస్య...స్య అం
ధత్వ ... ర్థం అన్యోన్య సహాయేన ద్వితీయ మృత్తికాస్నానమహం
కరిష్యే॥ అవతెమృదం గృహీత్వా ॥ ఆదిత్యాయ మృత్తికాం దర్శ
యిత్వా ॥ శ్లో॥ మృన్మేహర కృతం...ర్మమ ॥ మృత్తికే బ్రహ్మ...
పరాంగతిం ॥ మయేదాపిం...వసుంధరే ॥ఓజస్తేజః ప్రకా... ద్భవే
త్ ॥ పృథిత్వయా ...సదా ॥ స్నాత్వా ॥ కూర్చే జలం నిధాయ ॥
ఏవం అష్టోత్తరశత మృత్తికాస్నానాని కుర్యాత్ ॥ యజమానస్య పిత
రం...గోత్రం...మయాకృతైః అంధత్వ మూక...ర్థం మృత్తికా
స్నానైః యజమానస్య పితుః...గోత్రస్య...అంధత్వ... పైశాచిక
బాధా నివృత్తిరస్తితి భవంతో బ్రువంతు॥ అంత్వ...రస్తు ॥ త్వయా
నిమిత్తేన మయాకృతేన అనేన పుణ్యేన పుణ్యవాన్ భవ ॥ బ్రాహ్మ
ణేభ్యో దక్షిణాదికం దద్యాత్॥ దశదానాని కుర్యాత్॥ కేచిత్ ఆమ
శ్రాద్ధం కుర్వంతి ॥ శ్లో॥ సర్వపాపహరం దేవం సర్వాభరణభూషితం।
సర్వాయుధ ధరం ధ్యాయే త్సర్వలోక మహేశ్వరమ్ ॥ బ్రాహ్మణాః
పఠిత్వా మృత్తికాస్నాన దోషపరిహారార్థం మహాస్నాన మహం
కరిష్యే॥ (తక్కిన స్నానాదివిధులు వారివారి వర్ణాచారములనుబట్టి
తెలియదగినవి.) (కర్త) తిరిగి స్నానముజేసి పితృదేవతల కర్ఘ్య
మిచ్చి శ్నానముజేసి సూర్యుని కర్ఘ్యమిచ్చి స్నానముచేయవలెను.
తక్కిన విషయములు పురాణోక్తకర్మప్రకాశికయందుఁ జూడవలెను.

ఇతి మృత్తికాస్నాన ప్రయోగస్సమాప్తః

* గయా శ్రాద్ధ ఫలమ్. *

శ్లో॥ పిత్రాదేర్బహుమాన కర్మఫలదం తృప్తిప్రదం స్వర్గదం। సాయుజ్య ప్రదమేవవా తదపి యత్కించి ద్గయాపార్వణమ్ ॥ సాయాం తాత్రిస్వథవా మహాసుఖకరీ దైవాచ్ఛ కర్తుర్మృతిః । స్యాదత్రైవహి ముక్తిదైనవహ తత్కర్తాః పితౄణాం భవేత్ ॥

తా॥ గయయందు స్వల్పముగనైన పిండప్రదానము చేసిన వాని పితృదేవతలకు షోడశ మహాదానాది కర్మలవలన గలిగెడి ఫలమును సంతుష్టియు స్వర్గంబును మోక్షంబును గలుగుననియు, గయా యాత్రవలన యపారమగు నానందములు గలుగజేయుననియు, దైవ వశమువలన గయకు బోవుచుండఁగ మార్గమధ్యంబున దేహత్యాగము సంభవించినను గయయందు పిండదానము చేసినఫలము సంభవించును. గయాశ్రాద్ధఫలం సమాప్తమ్.

* అథ సువాసినీత్వ నిర్ణయః. *

దక్షః ॥ శ్లో॥ అస్థిసంచయనాత్పూర్వం మృతాస్త్రీ యదివా పుమాన్। తేనాగ్నినా దహేత్తౌతునవైధవ్యమితి స్త్రియాః॥ దశాహ మధ్యే యదివాస్థి సంచయ స్తదాపి మాతా మ్రియతేసుతస్య। పుణ్యాం గనాం జ్ఞాప్య సువాసినీనాం సౌగంధ పుష్పాణ్యఖిలాని దద్యాత్ ॥ చితిభేదేన దాహశ్చే త్తత్కర్మాంతం పృథక్క్రియాః। భర్తుర్దశాహ మధ్యేతు తద్భార్యాచ మృతాయది । సువాసినీతివిజ్ఞేయా పుణ్యస్త్రీ పూజనం క్రియాత్ ॥ ...సుమంతుః ॥ శ్లో॥ భర్తృసూతక ప్రాగస్థి చయనాత్పూర్వమేవవా । తద్భార్యాతు మృతా పూజ్య సానైసౌ వాసినీభవేత్ ॥ ... అత్రసిద్ధాంతపక్షః ॥ శ్లో॥ అస్థిసంచయనాత్పూర్వం ప్రేతపత్నీ మృతింగతా । సువాసినీతి ఖ్యాతాపి వగం వైధవ్య మాప్నుయాత్ ॥ భర్తృసంచయనా త్పూర్వం భార్యాయది విపద్యతే । సువాసినీత్వం తస్యాస్తి అన్యథానిధనాభవేత్॥ స్సమాప్తః.

* అథ కర్తృ నిరూపణమ్. *

శ్లో॥ పుత్రః పౌత్రః ప్రపౌత్రశ్చ పుత్రికాపుత్ర ఏవచ। పత్నీ భ్రాతాచ తత్పుత్రః పితామాతా స్నుషాతథా ॥ భగినీభాగినేయశ్చ పిండదోఘనహార్యపి। పూర్వంపూర్వం పరఃకర్తా తదభావే పరఃపరః ॥

తా॥ పుత్రుఁడు, పౌత్రుఁడు, ప్రపౌత్రుఁడు, పుత్రికాపుత్రుఁడు, భార్య, భ్రాతయు, అతని పుత్రుఁడును, తండ్రియు, తల్లియు, కోడలును, చెల్లెలును, మేనల్లుఁడును, సపిండుఁడును, ధనహర్తయు వీరు పూర్వ పూర్వాభావమునం దుత్తరోత్తర కర్తృత్వముగలవారు.

మరీచిః॥ శ్లో॥ స్త్రీకర్త్రీ భర్తృకృత్యేషు పిత్రోః కర్మణి చోద్యది । దశాహాభ్యంతరే దైవాద్రజోదోషేణదూషితా ॥ తత్కర్మ వ్యర్థతామేతి సాస్నాత్వా పంచమేహని । నగ్నశ్రాద్ధం సమారభ్య పునః కర్మసమారభేత్ ॥

తా॥ భర్తయొక్క పిత్రకృత్యంబులయందు భార్యయే కర్తయైయుండి పదిదినములలోపల రజోదోషితురాలయ్యేనేని అదివఱకు చేసిన కర్మయంతయును వ్యర్థమగును. కావున పంచమదినమునందు స్నానంబుజేసి నగ్నశ్రాద్ధంబును ప్రారంభించి మఱల కర్మను జేయవలయునని మరీచి వచించెను

శ్లో॥ జ్యేష్ఠోవాఽథ కనిష్ఠోవా జ్యేష్ఠభార్యా సుతోదహేత్ । అగ్నికార్యే ప్రధానత్వాత్ జ్యేష్ఠభార్యా సుతోఽగజః॥ అనేకపత్నీపుత్రాణాం యస్తు జ్యేష్ఠస్స ఏవహి । పితుస్సపిండీకరణం కుర్యాదిత్యాహ కాశ్యపః ॥

తా॥ జ్యేష్ఠుఁడైనను, కనిష్ఠుఁడైనను జ్యేష్ఠభార్యా సుతుఁడు అగ్నికార్యమునందుఁ బ్రధానుఁడు అనేకపత్నులయొక్క పుత్రులలో జ్యేష్ఠపుత్రుఁడు తండ్రికి సపిండీకరణమును జేయవలయునని కాశ్యపుఁడు వచియించెను.

శ్లో॥ ఔరసః క్షేత్రజశ్చైవ పుత్రికాపుత్ర ఏవచ। భ్రాతావా భ్రాతృపుత్రోవా సపిండీకరణంచరేత్ ॥ అత్ర భ్రాతా కేవల సోదరః । ఏషామభావే పత్నీచ ధనహర్త్యపివా భవేత్ ॥

కేచిత్॥ శ్లో॥ పుత్రాభావేతు పత్నీస్యాత్పత్న్యభావేతు సోదరః । పత్న్యభావేతు సాపత్న్యః పుత్రఏవ నియుజ్యతే । తదభావేతు తత్పుత్రః ఆసన్నో న్యస్తతః పరం । ఆద్యశ్రాద్ధమశుద్ధోపి కుర్యాదేకాదశేహని ॥

తా॥ ఔరసపుత్రుఁడు లేనప్పుడు క్షేత్రజాతులును, పుత్రిక యును పుత్రికాపుత్రుఁడును, సోదరుఁడును, తత్పుత్రుఁడును సపిండీకర ణమును జేయవలయును. వీరు లేనప్పుడు భార్యయును, ధనహార్త యును జేయవచ్చును. కొంతమంది పుత్రాభావమందు పత్నియ నిన్ని, పత్ని అభావమందు సొదరుఁడును- అట్లుగాక భార్యా భావ మందు సవతితల్లియును, ఆమె లేనప్పుడు ఆమె పుత్రుఁడును, వీరు లే నప్పుడు వీరి పుత్రుఁడును, పిమ్మట దగ్గఱ సంబంధులును కర్తృత్వము గలవారు ఆద్యశ్రాద్ధము ౧౧ వ దినమునందు జేయవలెను. ఇందు వలన కర్తకు శుద్ధిగలదు. తక్కిన విషయములు ధర్మశాస్త్రముల యందు జూడఁదగును: గ్రంథవిస్తరభీతిచే వ్రాయనైతిని.

ఇతి కర్తృనిరూపణం సమాప్తమ్.

* అథ కర్తృ భార్యా రజస్వలా విషయః *

శ్లో॥ ఏకాదశేహ్ని సంప్రాప్తే కర్తృభార్యా రజస్వలా। ఆద్య శ్రాద్ధం ప్రకుర్వీత ఊనాద్యాది విసర్జయేత్ । శ్రాద్ధకర్తుర్యదా భా ర్యా ఆశౌచాంతే రజస్వలా ॥ శ్రాద్ధశేషం ప్రకుర్వీత వర్జయిత్వా సపిండనమితి ॥ శ్రాద్ధశేషం ప్రకుర్వీత్యనేనవాక్యేన ఏకాదశేహని విహిత మాద్యమాసికం రుద్రగణాఖ్యశ్రాద్ధం వృషోత్సర్జనాఖ్య శ్రా ద్ధంచ కుర్యాత్ ॥ వర్జయిత్వా సపిండనమితి తదర్థ మపకృష్య పంచ దశైకోద్దిష్టశ్రాద్ధాని వర్జయేత్॥ కేచిత్పంచమదినే శుద్ధింసంపాద్య । ఆద్యాది షోడశైకోద్దిష్టశ్రాద్ధం సపిండీకరణశ్రాద్ధం కుర్యుః ॥

తా॥ పదనొకండవ దినము సంప్రాప్తమగుచుండఁగా కర్త యొక్క భార్య రజస్వలయ్యెనేని ఆద్యశ్రాద్ధంబును జేయవలయును. ఊనాద్యాదులను వదలయును. శ్రాద్ధకర్తయొక్క భార్య ఆశౌ చాంతమునందు రజస్వలయ్యెనేని సపిండనమును వదలి శ్రాద్ధ శేష మును జేయవలయును. అనఁగా ౧౧ వ దినమునందు శాస్త్రోక్త ప్రకారముగ జేయఁదగిన పుణ్యాహవాచనము, ఆహ్నికము, రుద్ర గణాఖ్య శ్రాద్ధము, వృషోత్సర్జనాంగ శ్రాద్ధంబును జేయవలెను. షోడశశ్రాద్ధములలో ఆద్యశ్రాద్ధముతప్ప పంచదశైకోద్దిష్ట శ్రా ద్ధము మాత్రము వదలవలెను. కొందఱు ఆద్యశ్రాద్ధము గూడ

భార్యరజస్వలయైన యైదవదినంబున స్నానముచేసినపిమ్మట ఆద్యాది షోడశైకోద్దిష్టశ్రాద్ధము సపిండీకరణశ్రాద్ధము ఒకదినమునందే ఆచరింపుచున్నారు. తక్కిన విషయములు దేశాచారములనుబట్టి జఱుపవలయును.

ఇతి కర్తృ భార్యా రజస్వలా విషయ స్సమాప్తః.

* ఏ కా ద శా హ ది న ం బు న జ్ఞా త్యా శౌ చ మ్ *

కాలామృతే॥ శ్లో॥ త్యక్త్వా బాంధవసూతకేతు సకలం చాద్యాది పశ్చాచ్చరే । త్కార్యంతర్లఘు సూతకేతువిహితం చాద్యాదియచ్చోదితమ్ । సాపిండ్యార్థ మథాపకృష్యమఖిలం శ్రాద్ధం పరిత్యజ్యత । త్సాపిండ్యాద్విహితోద కుంభమథవా పూర్వ్యాసంచ పశ్చాచ్చరేత్ ॥

తా॥ దశాహదినమునైనను, ఏకాదశాహ దినమునైనను జ్ఞాతిసంబంధ దశరాత్రాశౌచము సంభవించెనేని ౧౧ వ దినంబున నేకాదశాహ శ్రాద్ధముచేసి ఆశౌచము నివృత్తియైన పిమ్మట తక్కిన కృత్యముల జేయవలయుననియు, త్రిరాత్రాశౌచము సంభవించెనేని అద్యైకాదశాహ శ్రాద్ధముతోడ నప్పుడు చేయఁదగిన అన్ని శ్రాద్ధములు జేయువచ్చుననియు ౧౨ వ దినంబున సపిండీకరణము చేయనిచ్ఛగల పురుషుఁడాదినంబున చేయఁదగిన సోదకుంభశ్రాద్ధమును వదలి తక్కిన ౧౪ వ ఏకోద్దిష్టశ్రాద్ధమునందుచేర్చి ౧౧వ దినంబున చేయవలెను. సపిండీకరణంబైన పిమ్మట మఱల నాయాకాలములందు ఊనాది మాసశ్రాద్ధములను తక్కిన సోదకుంభశ్రాద్ధములను జేయవలయును.

వా॥ మధ్యే ప్రత్యాబ్దికే ప్రాప్తే ఏకాదశేహని ఆద్యాదీని శ్రాద్ధాదీని కృత్వా । తదహారేన ప్రత్యాబ్దికం కుర్యాత్ ॥ ఇతి బ్రాహ్మణవిషయః ॥ క్షత్రియ వైశ్యశూద్రాణాం శుద్ధిదినే కర్తవ్యం ॥

తా॥ ఆశౌచ దినంబుల లోపల శ్రాద్ధంబు సంభవించిన యెడల పదునొకండవ దినమునందు ప్రత్యాబ్దికశ్రాద్ధమును జేయవలెను. ఇది బ్రాహ్మణవిషయము, క్షత్రియులకు శుద్ధి ౧౩ వ దినమునందును, వైశ్యులకు ౧౬ వ దినమునందును, శూద్రులకు

న్యాయవిధి ప్రకారము ౩౦ వ దినమునందును శుద్ధిగలదు. కొన్ని స్మృతులలో "త్రింశద్దివాని శూద్రస్య తదర్థం న్యాయవర్తినః" అని చెప్పియుండెను. కాఁబట్టి దేశాచారప్రకారము ౧౫ వ దినమువఱకు ఆశౌచము నవలంబించి ౧౬ వ దినంబున శుద్ధిస్నానముచేసి పిమ్మట ఆబ్దికము జఱుపవలయును.

* త్రైపక్షికాదిశ్రాద్ధకాలః *

తిథిదర్పణే ॥ శ్లో॥ కుర్యాత్త్రైపక్షికం శ్రాద్ధం త్రిపక్షే విషమేహని । అపరః ॥ త్రిపక్షే ద్వాదశేపక్షే చతుర్వింశతిపక్షకే। పక్షత్రిపంచకం కృత్వా ఆది మధ్యాంత్య పంచకే ॥

తా॥ త్రైపక్షిక శ్రాద్ధమును మూఁడవపక్షములో విషమ దినమందు జేయవలయునని తిథిదర్పణమను గ్రంథమునందుఁ జెప్పఁబడియె. మూఁడవపక్షంబున నాదియందు ౧౦ దినములకు పిమ్మట ౫ దినములలో నొకదినంబున త్రైపక్షిక శ్రాద్ధము చేయవలెను. అనఁగా మృతదినమునకు ౪౦ రోజులకు పిమ్మట ౪౫ దినములకు లోఁగా- అట్లుగాక కొందరు ఒకనెలమీఁద అయిదు దినముల లోఁగా జరుపుచున్నారు. ఆఱవమాసమున యిఱువది దినములు మొదలు యిరువది ఐదుదినములకులోపుగా శుద్ధిగల యొకదినంబున ఊనషాణ్మాసికంబును, పండ్రెండవ మాసంబున యిరువది ఐదు దినములకు పైనొక శుద్ధిగలదినమునందు ఊనాబ్దిక శ్రాద్ధంబును జేయవలెను.

* ఊనత్రయములకు నిషిద్ధకాలములు *

కాలామృతే ॥ శ్లో॥ నందాదర్శ చతుర్దశీ భృగుశని షఁగిఛత్రి పూర్వాసురే । మూనాన్యే వనహిత్రి పుష్కరదినే వ్యస్యేష్టు వర్జ్యే స్మృతి ॥ కుర్యాదుత్తరమాసికేనసహ తద్వాణ్మాసికంచాబ్దికం । న త్రైపక్షిక మూనకర్మచ తథా పశ్చాచరే దేవతత్ ॥

తా॥ పాడ్యమి, షష్ఠి, ఏకాదశి, యీ నందతిథులును, అమావాస్యయు, ఉభయపక్ష చతుర్దశీ తిథులును శుక్ర శనివారంబులును కృత్తిక- పూఫ- పూషా- పూభా- మూల- ద్విపా త్రిపాన్నక్షత్రంబులును, పూర్వము తిథ్యాది శాంతిప్రకరణమునందు యీ గ్రంథములలో వ్రాయఁబడిన త్రిపుష్కర దినంబులును ఊనత్రయమునకు

నిషిద్ధంబులనియు, ప్రతిమాసంబున జేయవలసిన మాసికములు అనుపపత్తిచేత నిలిచియున్న యెడల ఆమాసికములు పైమాసికముతో జేర్చి చేయవచ్చుననియు, ఊన త్రైపక్షికమాసికము లట్లు చేయగూడదు.

శ్లో॥ త్రైపక్షికోనషాణ్మాసికోనాబ్దిక మథాచరేత్ । ఏతేషామన్యకాలేతు నపునః కరణం స్మృతమ్ ॥

తా॥ త్రైపక్షికోన షాణ్మాసికోనాబ్దిక శ్రాద్ధములనుట యీ శ్రాద్ధములకు విద్యుక్తకాల మతిక్రమించకమునుపే జేయవలయును గాని అతిక్రమించినపిమ్మట జేయఁగూడదని యభిప్రాయము. విశ్వాదర్శమునందును నీయర్థమే ప్రతిపాదింపఁబడినది

స్మృత్యంతరే ॥ శ్లో॥ గణశః క్రియమాణేతు మాసికే ష్వనుభావిషు । త్రీణిస్యురర్ఘ్యపాత్రాణి పిండాః త్రీన్యేవనిర్వపేత్ ॥

తా॥ అనేకములగు మాసికముల నొక్కతూరి చేయు నెడల అర్ఘ్యపాత్ర పిండములు మూఁడేసి యేయని యెఱుఁగవలెను.

వ్యాసః ॥ శ్లో॥ నాసపిండీకృతే ప్రేతే పితృత్వ ముపపద్యతే । అకృతస్యతుపుత్రస్య శుభం కించిన్నవిద్యతే । నచనైమిత్తికంకామ్యమిష్టాపూర్తాదికంచన నా సపిండీకృతేపిత్రో రన్యేషాంశ్రాద్ధమేవచ॥

తా॥ సపిండీకరణము చేయనియెడల ఫ్రేతత్వము విడిచిపోదు. చేయని పుత్రునకు శుభము కొంచెమైనను లేదు. తల్లిదండ్రులకు సపిండీకరణమును జేయకిమునుపు యితరులకు శ్రాద్ధములను జేయఁగూడదని వ్యాసుఁడు వచియించెను.

ఇతి త్రైపక్షికాది శ్రాద్ధకాలాః సమాప్తాః.

* అథ స్నానోదక నిర్ణయః. *

శ్లో॥ మృతౌజన్మని సంక్రాంతౌ శ్రాద్ధే పర్వణిపర్వణి । అస్పృశ్య స్పర్శనేచైవ నస్నాయాదుష్ణవారిణా । జాసన్ననా పదితదా య స్నాయా దుష్ణవారిణా । సగోహత్యాకృతం పాపం ప్రాప్నోత్యేవ నసంశయః ॥ (తాశ్చాపో నద్యాది తీర్థేషు పవిత్రతమాః ॥ అలాభే మంత్రపూతా, ఇతి ॥)

తా॥ జనన మరణములయందును, సంక్రమణమునందును, శ్రాద్ధమునందును, దర్శ మొదలగు పర్వములయందును, అస్పృశ్య స్ప

ర్నయందును ఉష్ణోదకముచేత స్నానమును జేయఁగూడదు. రోగ హితుడై యుండియు నీకార్యములయం దుష్ణోదకముచేత స్నానముఁ జేయువాఁడు గోహత్యకుఁ దుల్యమైన పాపమును జేసిన వాఁడగును. నద్యాది తీర్థములయందు స్నానముజేయుటయుత్తమము. అవిలభిం చనియెడల మంత్రపూతోదకములచే స్నానము జేయవలయును.

ఇతి స్నానోదకనిర్ణయః.

* జీవత్పితృనకుశ్రాద్ధనిషేధమ్ *

తండ్రి జీవించియున్న ఇతరులగు జ్ఞాతులుమాత్రము తిలోదా దుల నీయఁగూడదు. జ్ఞాతులతోగూడ నాశౌచ దినంబుల యందు సహవాసంబును జేయఁగూడదు. తండ్రి బ్రతికియున్నను తల్లి శ్రా ర్ధము మాత్రము యథావిధిగా వారి వారి కులాచారములను బట్టి తప్పక చేయవలెను. తండ్రి జీవించియుండఁగా జ్యేష్ఠభ్రాతయైనను కనిష్ఠభ్రాతయైనను మృతినొందినయెడల తిలోదకాది ప్రేతకృత్యము లన్నిటిని తన తండ్రియే చేయవలెను. కర్తృత్వము వహించినను తల్లిదండ్రుల కాయుర్వృద్ధినిగోరు పుత్రుఁడు ప్రేత కృత్యంబులను జేయఁగూడదని తెలియవలయును. ఇతి శ్రార్ధనిషేధ స్సమాప్తః.

* అథ తిలతర్పణనిషేధః *

స్మృతిసార సంగ్రహే॥ శ్లో॥ తీర్థశ్రార్ధే గయాశ్రార్ధే ప్రేత శ్రార్ధేనుమాసికే। సపిండీకరణేచైవ నకుర్యాత్తిలతర్పణమ్ ॥ వృద్ధి శ్రార్ధే పిండ్యాంచ మాసికే చానుమాసికే। అబ్దికే ప్రథమేచైవ నకుర్యాత్తిలతర్పణమ్॥ దర్శే తిలోదకంపూర్వం పశ్చాద్దద్యా న్మహా లయే। పిత్ర్యర్ధేనా పరంపూర్వం పరేహని తిలోదకమ్॥ పిత్ర్యర్ధాం గం తిలందద్యా న్నిషిద్ధేపి పరేహని। వర్గైకస్య వచోయేషామ న్యే షాంతు విసర్జయేత్ ॥

తా॥ తీర్థ శ్రార్ధమునందును, గయా శ్రార్ధమునందును, ప్రేత శ్రార్ధమునందును, అనుమాసిక శ్రార్ధమునందును, ప్రథ మాబ్దికశ్రార్ధమునందును, సపిండకరణ శ్రార్ధమునందును, వృద్ధి శ్రార్ధమునందును, సాపిండ్యమునందును, మాసిక అనుమాసికము

నందును తిలతర్పణమును జేయఁగూడదు. దర్శ శ్రాద్ధమునందు శ్రాద్ధకర్మాచరణమునకు ముందుగాను మహాలయ శ్రాద్ధమునందు పిమ్మటను తిలతర్పణమును జేయవలయును. ప్రత్యాబ్దిక శ్రాద్ధమునందు సద్యస్కాలమునందే తిలతర్పణమును జేయగూడదు. పరదిన ప్రాతఃకాలమునందు తిలతర్పణమును జేయవలయును. పరదినమందు తిలతర్పణము జేయుటకు నిషిద్ధమైనను తిలతర్పణమును జేసియే తీరవలయును. శ్రాద్ధమునందలి వర్గత్రయమునకే తిలతర్పణమును జేయవలయునుగాని యితరులకు తిలతర్పణమును జేయఁగూడదు.

స్మృత్యంతరే॥ శ్లో॥ సజీవ పితృకః కుర్యాచ్ఛ్రాద్ధాంగ తిల తర్పణం। శ్రాద్ధామాత్రం ప్రకుర్వీత తర్పణంతు పితాచరేత్ ॥

తా॥ జీవపితరులుగలవాఁడు శ్రాద్ధంబును మాత్రంబొనర్ప వలయునుగాని శ్రాద్ధాంగ తిలతర్పణము జేయఁగూడదు, ఆ తర్పణంబును తండ్రి చేయవలయునని స్మృతికారులు వచించిరి. అనఁగా తన తండ్రి జీవించియుండఁగా కుమారుఁడు తన తల్లి శ్రాద్ధమును జేసి తర్పణము మాత్రము తండ్రి చేయవలెననుట.

ఇతి తిలతర్పణనిషేధస్సమాప్తః.

* దర్శే తిలతర్పణఫలమ్. *

శ్రీభారతే అనుశాసనికపర్వణి శతోత్తర పంచవింశాధ్యాయే॥ పితర ఊచుః ॥ శ్లో॥ అమావాస్యాంతు యేమర్త్యాః ప్రయచ్ఛంతి తిలోదకం । కృతం భవతి తైః శ్రాద్ధం సరహస్యం యదార్థవిత్॥ హృష్టపుష్ట మనాస్తేషాం ప్రజాభవతి నిత్యశా । కులవంశస్య వృద్ధిస్తు పిండదస్య ఫలంలభేత్ । శ్రద్ధాయుతస్తు యఃకుర్యా త్పితౄణా మనృణోభవేత్ ॥

తా॥ పితృదేవతలు చెప్పుచున్నారు. ఏ మనుజులైనా అమావాస్యా దినమునందు మధుమిశ్రమగు ఔదుంబరపాత్రలో తిలోదకము పితరుల నుద్దేశ్యముగా యిచ్చునెడల వారలు యదార్థజ్ఞానము కలవారు ధర్మపు రహస్య మెఱిఁగినవారుగా నుందురు వారలకు హృష్ట పుష్టలుగా నుండు సంతానము ముక్తి ప్రదమైనదై యుండును. కులము వంశము యభివృద్ధియగును. పిండదానము చేసిన ఫలము

లభించును. శ్రద్ధతో తిలతర్పణము జేయువాఁడు పితృఋణములో నుండి ముక్తుఁడు కాఁగలడు.

కించ॥ అనుశాసనికపర్వణి శతోత్తరషడ్వింశధ్యాయే॥ దేవా ఊచుః ॥ శ్లో॥ బలిం భిక్షాంతథార్ఘ్యంచ పితౄణాంచ తిలోదకం। తామ్రపాత్రేణ దాతవ్య మన్యథాల్పఫలం భవేత్ । గుహ్యామే తత్స ముద్దిష్టం యథాతుష్యంతి దేవతాః ॥

తా॥ దేవతలు చెప్పుచున్నారు. బలిప్రదానము, భిక్షమొసఁగుట, అర్ఘ్యమిచ్చుట, పితరులనుద్దేశ్యముగా తిలోదకమిచ్చుట, అవి యావత్తు తామ్రపాత్రంబున జఱుపవలెను. లేనియెడల అల్పఫలము కలుగును. ఏకార్యముచే దేవతలు సంతసింతురో ఆ రహస్యమును జెప్పఁబడెను. మాతాపితరుల శ్రాద్ధదినములలో బ్రహ్మయజ్ఞ-నిత్యతర్పణములను శ్రాద్ధాత్పూర్వమునందే కొందఱును, శ్రాద్ధాత్పరమునందు కొందఱును ఆచరింపుచున్నారు. వానిలో సమీచి సమేదని శోధింపఁగా శాఖాభేదములచేత ఆయాచారభేదములు కలవు.

శ్లో॥ ఆదౌ నైమిత్తికంకుర్యా త్పశ్చాన్నిత్యం సమాచరేత్॥

అను ప్రమాణము ననుసరించి ఋక్శాఖలు శ్రాద్ధానంతరమే బ్రహ్మయజ్ఞ- నిత్యతర్పణములు జఱిగించుటయును, యజుశ్శాఖలు శ్రాద్ధాత్పూర్వమునందే ఆచరించుటయునుగలదు.

ఇతి దర్శే తిలతర్పణఫలం సమాప్తమ్.

* కర్త్రా తాంబూలచర్వణమ్. *

ప్రయోగపారిజాతే ॥ శ్లో॥ పక్షశ్రాద్ధే తథాదర్శే యుగమన్వంతరాదిషు । శ్రాద్ధం నిర్వర్త్యభుక్త్వాతు తాంబూలం ఖాదయే ద్ద్విజః ॥ మోహాద కృత్వాయ శ్రాద్ధం తాంబూలం యదిఖాదయేత్ । శ్రాద్ధహంతా భవేత్కర్తా రౌరవం నరకంవ్రజేత్॥ వా॥ పితౄః ప్రత్యాబ్దికే శ్రాద్ధే దివారాత్రౌ తాంబూల చర్వణం నిషిద్ధమ్ ॥ అంగతిలతర్పణస్య పరేద్యుః ప్రాతర్విహితత్వేన సాంగపితృకర్మాని వృత్తేః ॥

తా॥ పక్ష దర్శ యుగ మన్వంతరాదులయందు శ్రాద్ధకర్మ నాచరించి పిదప తాంబూల చర్వణాదికమును జేయవలయును. ఒక

వేళ శ్రాద్ధము నాచరింపక తాంబూలచర్వణాదికమును జేసెనేని రౌరవాదాది నరకములనుబొందును. తల్లిదండ్రులయొక్క ప్రత్యాబ్దిక శ్రాద్ధములయందు పరదిన ప్రాతః కాలమునందు తిలతర్పణము జేయువఱకు తాంబూలచర్వణాదికమును జేయఁగూడదు.

శ్లో॥ మృతాశౌచే తథా శ్రాద్ధే మాతాపిత్రో ర్మృతేహని ।
ఉపవాసేచ తాంబూలం దివారాత్రౌ విసర్జయేత్ ॥

తా॥ మృతాశౌచమునందును, శ్రాద్ధదివసమునందును, తల్లి దండ్రులయొక్క ప్రత్యాబ్దిక శ్రాద్ధమునందును, ఉపవాస వ్రతదినములయందును తాంబూల చర్వణంబును జేయఁగూడదు.

శ్రాద్ధదర్పణే ॥ శ్లో॥ భక్ష్యంచ పిండనైవేద్యం వికిరాన్నంచ స్పర్శనం । తాంబూల చర్వణం కృత్వా పునశ్శ్రాద్ధం సమాచరేత్ ॥

తా॥ మాషముతో వండిన భక్ష్యమును పిండనైవేద్యము జేసినను వికిరాన్నము భోజనపాత్రకు స్పర్శతగిలినను, కర్త తాంబూలము భక్షించినను తిరిగి శ్రాద్ధము చేయవలయునని శ్రాద్ధదర్పణము ఘోషింపుచుండెను. ఇతి తాంబూలచర్వణం సమాప్తమ్.

* మా తు ర్ద శా మ ధ్యం బు పి తృ మృ తి *

స్మృత్యంతరే ॥ శ్లో॥ మాతుర్దశాహ మధ్యేతు పితాయస్య ప్రమీయతే । పైతృకంతు యథాకాలం పితుస్సర్వం సమాపయేత్ । తతో మాతుస్త్రి పక్షాదా శేషం కర్మ సమాపయేత్ ॥

తా॥ తల్లి మృతిబొందిన దశాహమధ్య తండ్రిమృతిఁబొందిన యెడల తండ్రికి శ్రాద్ధము సంపూర్తిచేసి పిమ్మట 3 వ పక్షములో ఆదియందు అనఁగా పదిదినములకు పిమ్మట అయిదు దినములలో తల్లికి లోగడచేసిన క్రియలుగాక తక్కిన శ్రాద్ధమంతయు సమాప్తిఁ జేయవలయును.

శ్లో॥ మాతుర్దశాహ మధ్యేతు మృతశ్చే ద్యదివైపితా । పితుర్మరణ మారభ్య దశాహం సూతకం భవేత్ ॥

తా॥ తల్లి దశాహమధ్యమందు తండ్రి మృతినొందిన యెడల మృతిబొందినది మొదలు ౧౦ దినములు సూతకము.

ధర్మప్రవృత్తౌ ॥ శ్లో॥ మాతాపిత్రో ర్యథాశౌచం దశాహం విహితంబుధైః । పైతృకాదూర్ధ్వమేవస్యా న్మాత్రాశౌచంతుపక్షిణి॥

తా॥ తల్లి తండ్రి మొదలగువారి మృతులయందు ౧౦ దినములాశౌచము. తండ్రియొక్క శ్రాద్ధము చేయుచుండఁగా ఊర్ధ్వభాగమునందు తల్లిచనిపోయినయెడల మాత్రాశౌచము ఒకటిన్నరదినము.

శ్లో॥ ఆద్యశ్రాద్ధ మశుద్ధోపి కుర్యాచ్చైకాదశేహని । కర్తుస్తాత్కాలికాశుద్ధి రశుద్ధిః పునరేవసః ॥

తా॥ ఆద్యశ్రాద్ధంబును అపరిశుద్ధుండై చేయవలెను. ఈ శ్రాద్ధముజేయుటవలన కర్తకు తత్కాలంబునందు పరిశోద్ధి గలుగును.

శ్లో॥ పితురాశౌచమధ్యేచే న్మాతుశ్రాద్ధం పతేద్యది । రుద్రాహే షోడశాత్పశ్చా న్మాతుశ్రాద్ధం విధీయతే ॥ మాతురాశౌచమధ్యేచేత్పితుశ్రాద్ధం పతేద్యది । రుద్రాహే షోడశాదర్వాక్తచ్ఛ్రాద్ధంతు విధీయతే ॥ ఇతి ఆశౌచనిండే శాతాతపః ॥

అస్యార్థః ॥ ఏకాదశాహే పితుః షోడశాది శ్రాద్ధం కృత్వా ॥ తతః మాతుః ప్రత్యాబ్దికం కర్తవ్యం ఏకాదశాహే ఆద్యశ్రాద్ధం నిర్వర్త్య ॥ పితుః మృతాహశ్రాద్ధం కృత్వా అథ ఆద్యాది షోడశశ్రాద్ధాని కారయేదిత్యర్థం॥ మాతుర్దశాహమధ్యే పితృమృతిసమాప్తః

* అధికమాసప్రకరణమ్. *

అధికమాసములో మృతిఁబొందినవానికి తిఱిగి ఆమాసము యెప్పుడైనా అధికమాసము వచ్చినయెడల ఆమాసమునందే ప్రత్యాబ్దికము. శుద్ధ మాసములో జేయనక్కరలేదు. శుద్ధమాసమునందు మృతులైనవారికైతే అధికమాసమునందు అవసరములేదు. మాసికములు మాత్రము అధికమాసమునందుగూడ శ్రాద్ధముచేయ వలెను. అధికమాసములో మృతులైనవాటికి నిజమాసములో మృతతిథియందు అన్వాద్యశ్రాద్ధముచేసి అక్కడనుంచి ౨౮ వ దినమందు ఊనమాసికము పెట్టి అదిమొదలు ముప్పదవ దినమందు ద్వితీయ మాసికము పెట్టి, అక్కడనుంచి ౪౫ దినములలోగా ఆదిపంచకమునందు త్రైపక్షికశ్రాద్ధముచేసి క్రమముగా సంవత్సరాంతము జఱిగించవలెను. సంవత్సరముమధ్య అధికమాసము సంభవించే యెడల శుద్ధాదికములకు

కబట్టే సంకల్పముచేసి అధికమాసమందే శ్రాద్ధము పెట్టవలయును సంవత్సరాంతమందు అధికము వచ్చేపక్షమున ఊనాబ్దికమును, సంవత్సర విమోకమును, ఆబ్దికమును ఈ మూడును అధికమాసములోనే పెట్టవలయునుగాని శుద్ధమాసంబున నాచరింపఁగూడదు. మధ్యాధికమువచ్చిన ప్రథమాబ్దికానికి లోగడమాసానికే ३౽० దినములగును కనుక లోగడ మాసములో ఊనాబ్దిక విమోకములు జరిగించవలెననే మాట యుక్తముగాదు. ఆరెండుమాసములు ३० దినముల సంజ్ఞ కనుక ప్రథమాబ్దికముతో కూడానే జరిగించవలయును. శుద్ధమాసమునందు మృతులైనవారికి ప్రథమాబ్దికము మలమాసమందు వచ్చినచో నప్పుడే చేయవలయును ద్వితీయాబ్దికాదులు మాత్రము శుద్ధమాసమునందే జరుపవలెను.

కించ.॥ గర్గః ॥ శ్లో॥ అగ్న్యాధానం ప్రతిష్ఠాంభ యజ్ఞ దాన వ్రతానిచ । దేవవ్రత వృషోత్సర్గ చూడాకరణ మేఖలాః ॥ గమనం దేవతీర్థానాం వివాహమభిషేచనం । యానంచ గృహకర్మాణి మలమాసే వివర్జయేత్ ॥

తా॥ అగ్న్యాధానం, ప్రతిష్ఠ, యజ్ఞదాన వ్రతములు, దేవవ్రతములు, కామ్య వృషోత్సర్గము, చూడాకరణము, మేఖల, దేవక్షేత్ర తీర్థాటనము, వివాహము, అభిషేచనము, యాచనము, గృహకర్మలు అనువానిని మలమాసమునందు విడువవలెనని గర్గుఁడు చెప్పె.

శ్లో॥ అవశ్య కర్మమాసాఖ్యం మలమాసమృతాబ్దికం । తీర్థేభచ్ఛాయయోశ్శ్రాద్ధం మఖకర్మ పితృక్రియాః ॥ కుర్యాన్మలిమ్లుచే వర్షమధ్యేచేత్స తదాధికం । తత్రస్యాన్మాసికం మృత్యు మాసాత్స ద్వాదశోయది ॥ ప్రేతకియా సమాప్యాత్ర కుర్వీతాభ్యుదయంతథా। శ్యామాకాగ్రయణం కృచ్ఛ్రత్రయ వర్జమతోన్యథా ॥

తా॥ మలమాసమునందు ఆవశ్యముగా జేయఁదగినమాసికాదికర్మలును, ఆబ్దికములను, తీర్థ శ్రాద్ధములను, యజ్ఞకర్మములను, పితృక్రియల్లను చేయవచ్చునని యెఱుఁగవలయును. మఱియును వర్షమధ్యమందుమలమాసమువచ్చేనేని అప్పుడధికమాసములు గ్రహించవలయును. మలమాసము మొదలుకొని పదిరెండవమాసము మల

మాసమయ్యేనేని దానియందు ప్రేతకర్మలను సమాప్తిని బొందించి పిమ్మట అభ్యుదయ కర్మములను జేయవలయునని సూర్యోదయమను గ్రంథమునందు జెప్పఁబడియె.

కించ॥ శ్లో॥ కామ్యారంభం వృషోత్సర్గం పర్వోత్సవ ముపాకృతిం । మేఖలా చౌలమాంగల్యా ఽగ్న్యాధానోద్యాపన క్రియా ॥ వేదవ్రత మహాదానా ఽభిషేకా స్వధమాసికం । ఇష్టం పూర్తం తథాయస్య విద్యలోపో స్యథాకృతౌ । తత్సర్వ మష్ట కాదన్య దధిమాసేవివర్జయేత్ । సూతకేపిచకర్తవ్యం స్నానాద్యం రాహుదర్శనే ॥

తా॥ కామ్యారంభము, వృషోత్సర్గము, పర్వోత్సవము, ఉపాకర్మము, మేఖలము, చౌలము, మాంగల్యము, అగ్న్యాధానము, ఉద్యాపనక్రియ, వేదవ్రతము, మహాదానము, అభిషేకము అనువానిని అధికమాసమునందు విడువవలయును, గ్రహణకాలమునందు జనన మరణాశౌచములు గలిగియున్నప్పటికిని గ్రహణప్రయుక్త స్నానాదికమును జేయవలయుననియును సూర్యోదయ మను గ్రంథమునందుఁ జెప్పఁబడియె. మరియును,

శ్లో॥ గర్భవార్ధుషికే భృత్యే ప్రేతకర్మణి మాసికే । సపిండీకరణే నిత్యే నాధిమాసంతు వర్జయేత్ ॥

తా॥ గర్భమునందును, వడ్డి యందును, భృత్యుని యందును, ప్రేతకర్మమునందును, మాసికమునందును, సపిండీకరణము నందును, అధికమాసము విడువవలనుపడదని పరాశరస్మృతియందుఁ జెప్పఁబడె.

గ్రంథాంతరే॥ శ్లో॥ మాసద్వయేబ్ద మధ్యేచ సంక్రమోన భవేద్యదా । ప్రాకృత స్తత్రపూర్వస్స్యా దుత్తరస్తు మలిమ్లుచః॥

తా॥ సంవతర మధ్యమందు రెండధికమాసములు తటస్థించెనేని మొదటిమాసమును ప్రాకృతమాసమునుగాను, రెండవమాసమునుమలిమ్లుచః- అధికమాసముగాను గ్రహింపవలయునని గ్రంథాంతరమందుఁ జెప్పఁబడియె. అధికమాస ప్రకరణం సమాప్తమ్.

* ప్రేత శవానుగమనే నియమః *

శ్లో॥ ప్రేతస్య పార్శ్వయోరగ్రే నగచ్ఛేయుః కదాచన । తస్మాదగ్రేతు గంతృణా మాయుఃక్షీణం పదేపదే॥ మృతస్య పశ్చాద్గమనే

ప్రాయశ్చిత్తం విధీయతే । కిల్బిషా[illegible]దగ్రగమనే నిష్కృతిర్నోప పద్యతే ॥ఇతి దోషశ్రవణాత్ స్మృత్యంతరే విశేషః ॥ శ్లో॥ సంస్కారోప క్రమాత్పూర్వం కామం స్నాత్వా విశుధ్యతి । ప్రారబ్ధేపిహి సంస్కారే సమాప్తేస్నానమాచరేత్ ॥ ఏతదన్యవిషయం॥ ఆరంభాత్ప్రాక్ప్రరస్నాయా త్తస్య శుద్ధిర్భవిష్యతి ॥

తా॥ ప్రేతమునకు పార్శ్వమునందుగాని, పశ్చాద్భాగంబునందుగాని పోవలయును. అట్లుగాక ప్రేతమునకు ముందుభాగమునందు నడచినయెడల ఆయువు క్షీణించిపోవునని యభిప్రాయము. పార్శ్వ పశ్చాద్భాగంబులయందు నడచినవానికి ప్రాయశ్చిత్తముగలదు అగ్రభాగమునందు నడచినవానికి ప్రాయశ్చిత్తములేదు. కావున నగ్రభాగమందు బోఁగూడదని యభిప్రాయము, దహనసంస్కారంబుల నుపక్రమించుటకు మునుపు స్నానంబు జేసినయెడల పరిశుద్ధి గలుగును. దహన సంస్కారంబుల నుపక్రమించినపిమ్మట దహన మగువఱకును స్నానంబుచేసినయెడల శుద్ధిగలుగదు. కావున సగోత్రుఁడు సంస్కారంబు నుపక్రమించుటకు పూర్వంబునందు స్నానంబును జేయవలయునని స్మృత్యంతర వచనాభిప్రాయము.

ఇతి శవానుగమనే నియమస్సమాప్తః.

* శ్మశానే ప్రేత పునర్జీవః *

శ్మశానంబునకు ప్రేతమును తీసికొనిపోయిన పిమ్మట నా శవమునకు ప్రాణంబులు వచ్చినయెడల మఱల నామనుఁడు గృహమునకు వచ్చెనేని యాగృహంబునకుఁ గీడువాటిల్లును. కావున నాకీఁడు దొలగిపోవుటకొఱకు క్షీరమిశ్రిత సమిధశ్శతమును, ఆజ్యంబును, హోమమును జేయవలెను. బ్రాహ్మణులకు గోదానాది మహాదానములు జేసి సావిత్ర్యష్ట శతంబులచేత క్షీరంబులతో శాంతిని జేయవలయును. కపిలధేనువును, తిలలను, సువర్ణమును, వస్త్రమును ఆయుర్వృద్ధికొఱకు కర్త దానముచేసి బ్రాహ్మణాశీర్వాదము గ్రహించవలయును. ఇది యముని మతమని నారదమునివరుఁడువచించె. కొందఱు ఇతరజంతువును ఇతనిమీఁదదిగతుడిచి ఆగ్రామమంతయు ద్రిప్పిపారవేయుదురు-

ఇతి శ్మశానానీత శవజీవన విచార స్సమాప్తః.

* ప్రేతశిలానష్టమ్. *

దశాహముతోగా జరుపు నిత్యకర్మ ప్రారంభించిన పిమ్మట దశాహములోపల ప్రమాదంబువలన శిలనష్టమైనయెడల అన్య శిల నుంచి పూర్వమువలె ఆవాహనముజేసి మఱల తొలుతయిచ్చిన మృత్తికాస్నాన వాసోదక తిలోదకాదులు పిండప్రదానంబులు మొదటి రోజునుంచి యథాక్రమముగా జరుపవలెను నష్టమైనశిల మరల లభించినయెడల విధ్యుక్తముగ వాసోదకాదుల నీయనక్కరలేదు. స్థల భ్రంశమునందును, శిలాపాత్ర కర్తృద్రవ్యంబులు నశించినను ప్రాజాపత్యత్రయంబునుజేసి పిండోదక దానంబులను మఱల యథావిధిగా చేయవలయునని స్మృత్యంతరమందుఁ జెప్పఁబడియె. తక్కిన విషయములు ధర్మశాస్త్రములందు జూడవలయును.

ఇతి శిలానష్ట విషయ స్సమాప్తః.

* సంవత్సర విమోకే తిథిద్వయ శ్రాద్ధ నిర్ణయః *

గౌతమః॥ శ్లో॥ తిథిద్వయేపి సంప్రాప్తె విమోకం ప్రథమాబ్దికమ్ । తస్మిన్నేవ క్రమాత్కుర్యాత్పూర్వాహ్ణే చాపరాహ్ణకే ॥

తా॥ సంవత్సర విమోకదినమందు తిథిద్వయము తటస్థించెనేని సంవత్సరవిమోక ప్రథమాబ్దికములు రెండును ఆదినమందే నాచరింపవలెను. ఎట్లనిన పూర్వాహ్ణమందు సంవత్సరవిమోక శ్రాద్ధంబును అపరాహ్ణమందు ఆబ్దికశ్రాద్ధంబు నాచరించవలయునని శ్రీ గౌతముల వారి యభిప్రాయము.

కించ॥ పరాశరాది ఋషిభిః రత్నావళ్యాం విష్ణుస్మృతౌ ॥

శ్లో॥ విమోకాదిద్వయంకుర్యా ద్విజశ్రేష్ఠ స్తిథిద్వయే। విమోకం పూర్వతఃకృత్వా ఆబ్దికం తదనంతరం । తిథిద్వయే తథాకార్యం అన్యథా దోషభాగ్భవేత్ ॥

తా॥ తిథిద్వయ దినమునందు విమోకము ప్రథమాబ్దికము వచ్చినయెడల పూర్వాహ్ణమునందు విమోకముజరిపి అపరాహ్ణమందు ప్రథమాబ్దికము చేయవలెను. అలా చేయనియెడల దోషము చేసినవాడగును.

కించ॥ శ్లో॥ సంవత్సరవిమోకాఖ్యం శ్రాద్ధంకుర్యాద్విచక్షణః। తథాబ్దికం వినాపూర్వం ఊనాబ్దికమథాపివా। ఊన త్రైపక్షికంచైవ నకుర్యా న్మాసికంవినా। ఊనాంత్య మాసికం త్యక్త్వా విమోకం నైవ కారయేత్॥

తా॥ కర్మనిష్ఠగలవాఁడు సంవత్సరవిమోకమును జేయ వలసినది. ఊనాబ్దికమును జేయకుండ ప్రత్యాబ్దికమును జేయఁగూడదు. త్రైపక్షికమును విడిచి మాసికమును పెట్టకూడదు. ఊన మైన తరువాత మాసికమును విడిచి సంవత్సరవిమోకమును జేయఁకూడదు.

ఇతి సంవత్సరవిమోకే తిథిద్వయ శ్రాద్ధనిర్ణయ స్సమాప్తః.

* మృతతిథినిర్ణయః. *

సిద్ధాంతసార సంగ్రహే॥ శ్లో॥ సాయంతన్యపరత్రచే న్మృతతిథి స్సైవాబ్దికే మాసికే। సాగ్రాహ్యాద్వ్యపరాహ్ణయో ర్యదితదా యత్రాధికా సామతా। తుల్యాచేదుభయ పరాహ్ణసమయే పూర్వానచేత్తద్వయోః। పూర్వైవత్రి ముహూర్త గాస్త సమయే నో చేత్పరైవోచితా॥

తా॥ అహః ప్రమాణ ఘటికలను అయిదుపాళ్ళు చేయునది. వానిలో మొదటిభాగము ప్రాతఃకాలము. ౨ వ భాగము సంగమకాలము. 3 వది మధ్యాహ్నము. ౪ వది అపరాహ్ణము. ౫ వది సాయాహ్నము. ఈ అయిదుకాలములలో ౪ వ అపరాహ్ణ కాలమున నేతిథి ఘటికలు వ్యాపించియుండునో ఆ తిథి శ్రాద్ధాది పైతృకము మొదలగు సత్కర్మలకు ముఖ్యము. ఒకతిథికి రెండుదినములలో వ్యాప్తిగలిగియుంటే యేదినమున అధికముగానుండునో దాని నాచరింపవలయును. రెండుదినములలో అపరాహ్ణవ్యాప్తి సమముగానుండిన పూర్వమనఁగా మొదటి దినమే ముఖ్యము, రెండు అపరాహ్ణములలోను వ్యాపింపకపోయిని పూర్వదినమున సాయాహ్నవ్యాప్తిచక్కఁగానుండిన నాఁడేముఖ్యము. రెండు అపరాహ్ణములలోను సమముగా నుండినప్పుడు తిథి వృద్ధిపక్షమున రెండవనాఁడును, క్షయపక్షమున మొదటినాఁడును కర్తవ్యము. దీనినెఱిఁగి శిష్టులందఱును ఆచరిక పుచున్నారు, ఇఁక సంకల్ప స్నాన దాన వ్రత దేవపూజాదుల

లో విశేష విధులు గలుగునవి తప్ప తక్కినవన్నియు సత్కర్మలకును సూర్యోదయకాలమున నేతిథి గలిగియుండునో ఆతిథియే సంకల్పమునకు ముఖ్యము.

కించ॥ శ్లో॥ యాంతిథిం సమనుప్రాప్య ఉదయం యాతి భాస్కరః । సాతిథి స్సకలాజ్ఞేయా స్నానదాన వ్రతాదిషు ॥

తా॥ సూర్యుఁడు యేతిథియందుదయించునో ఆ తిథి స్నానదాన వ్రతములు మొదలుగాగల సకలకార్యములకు ప్రాముఖ్యము. ఆతిథియందే సంకల్పము. ఇతి మృతతిథినిర్ణయ స్సమాప్తః.

* శ్రాద్ధ స మ యే త్యా జ్య వి ష య ః *

జ్యోతిస్సంగ్రహే ॥ శ్లో॥ స్నానే దానే జపే హోమే వైశ్వదేవే సురార్చనే । ప్రాయశ్చిత్తే తథాశ్రాద్ధే ప్రశస్తావిషనాడికాః ॥

తా॥ స్నానకాలమునందు. దానకాలమందు, జపకాలమందు, హోమకాలమందు, వైశ్వదేవకాలమందు, దేవతార్చనకాలమందు, ప్రాయశ్చిత్తాదులయందు, శ్రాద్ధకాలమందు, త్యాజ్యము వచ్చినప్పటికిని పై కార్యములు చేయవచ్చును

కించ॥ ప్రాచీనగ్రంథే॥ శ్లో॥ ఆసనే శయనే భోజ్యే మలమూత్రోత్సృజేతథా । ఉగ్రకర్మణ్యస్త్రవధా ప్రశస్తా విషనాడికాః ॥

తా॥ కూర్చుండుటయందు, నిద్రించుట, భోజనకాలము, మలమూత్రములు విడుచుట, చెడుపనివిషయమై, అస్త్ర ప్రయోగాదులయందును విషఘడియలు నింద్యములుగావు.

ఇతి శ్రాద్ధసమయే త్యాజ్యవిషయ స్సమాప్తః

* దా నా ది ఫ ల ని రూ ప ణ మ్ *

అయ్యా, ౮౪ లక్షల జీవరాసులలో నీమనుష్యజన్మము లభించుట బహుదుర్లభము. ఇట్టిజన్మము లభించియు దాన ధర్మాదులు చేయకయుండు మనుష్యుఁడు మఱుజన్మమునందు దరిద్రుఁడై పుట్టునని స్మృతులు ఘోషింపుచుండెను. లోకమందు మనము రు జూచుచుంటిమి. మనుష్య జన్మమునందు దరిద్రుఁడై పుట్టి పాపకార్యములఁ జేయుచు అందువలన నరకముఁజెంది సమస్తబాధల నోర్వలేక దుఃఖింపుచు మఱల దరిద్రుఁడుగా పుట్టును. తత్ప్రమాణము–

శ్లో॥ అదానదోషేణ భవేద్దరిద్రో దారిద్ర్య దోషేణ కరోతి పాపం । పాపాదవశ్యం నరకం ప్రయాతి పునర్దరిద్రః పునరేవ పాపీ ॥
అన్నట్లు దానముచేయని దోషమువల్లనే వాఁడు దరిద్రుఁడుగా బుట్టుచు మఱల గిట్టుచు యీప్రకారము సంసార సాగరమునందగిలి అల్లాడుచుండును గాని ఒకప్పుడయినను ముక్తిపొందజాలఁడు.

శ్లో॥ దరిద్రాయ కృతందానం శూన్య లింగస్య పూజనం । అనాథ ప్రేత సంస్కార మశ్వమేధసమం విదుః ॥

తా॥ దరిద్రునికొఱకు చేయఁబడిన దానమును, పూజలేనిగుళ్ళకు పూజగలుగఁజేయుటయు, దిక్కులేని పీనుగనెత్తికాల్చుటయు ఈ మూఁడును అశ్వమేధయాగము చేయుటవలన గలుగు ఫలమునకు సమానమగు ఫలమునిచ్చునని బహుగ్రంథములు చెప్పుచున్నవి.

శ్లో॥ అనిత్యాని శరీరాణి విభవోనైవ శాశ్వతః। నిత్యం సన్నిహితో మృత్యుః। కర్తవ్యో ధర్మసంగ్రహః॥

తా॥ ఈ శరీరము నిత్యముకానిది. సంపదలు నిలుకడలేనివి. మృత్యుదేవత దగ్గరనే కాచియున్నది. కాఁబట్టి మనము పితృమాతృ కర్మలందయినా తనశక్తికొలఁది దానధర్మములు చేయుటచే ఈ జన్మము వచ్చినందున తన పితరులు సంతోషిండమేగాక తనకు రాఁబోవు జన్మమందు మహా భాగ్యవంతుఁడై జ్ఞానముగలవాఁడై ధనముగల గృహాదులందు జన్మించును. ఇదియునుఁగాక—

శ్లో॥ చలాలక్ష్మీశ్చలాః ప్రాణాశ్చలో దేహోపి యౌవనం । చలం చలశ్చ సంసారః కీర్తిర్ధర్మశ్చ నిశ్చలా ॥

తా॥ సంపదలు, ప్రాణము, దేహము, యౌవనము, సంసారము యివియన్నియును నీటిబుగ్గలరీతిగా అస్థిరములైనవి. అయితే సత్యముగా కీర్తియు ధర్మమును యీరెండుమాత్రమే స్థిరముగానుండును.

శ్లో॥ అర్థాః పారదచంచలాః గిరినదీ వేగోపమంజీవితం। ధర్మం యోనకరోతి నిశ్చలమతిః స్వర్గార్గళోద్ఘాటనం । పశ్చాత్తాప యుతో జరాపరిణత శోకాగ్నినా దహ్యతే । తస్మాన్మాతృ పితృ క్రియాది సమయే దానం ప్రశస్తం స్మృతమ్ ॥

తా॥ సంపదలు పాదరసమువలె నిలకడగానివి, కొండమీఁద నుండి క్రిందికి ప్రవహించునదులు యెంత శీఘ్రముగా ప్రవహించునో అంత శీఘ్రముగా జీవితము పారిపోవును. సముద్రమునందలి అలల యందు బుట్టిన నీటితుంపరలు యెట్లునిలకడలేకపోవునో అట్లు మానవ జన్మము నిలకడలేనిదాను. సముద్రమునందలి నురుగురీతిగా మన జీవితకాలమా అస్థిరమైనది కాఁబట్టి స్వర్గద్వారమునకు అడ్డముగా మూసియుండెడు తలుపును దెఱచి మనలను స్వర్గమునజేర్చి సకల సౌఖ్యములను బొందునట్లుజేసెడు ధర్మము నెవ్వఁడు చేయఁడో వాఁడు మరణకాలమున శోకాగ్నిచేత తపించును. కాఁబట్టి తల్లి దండ్రుల శ్రాద్ధాది దినములయందయినను దానముజేయుట ప్రశస్తము.

శ్లో॥ ధర్మః శర్మ భుజంగపు గవపురీ సారం విధాతుంక్షమో। ధర్మః ప్రాపిత మర్త్యలోక విపుల ప్రీతి స్తథాశంసినా। ధర్మస్స్వర్న గరీ నిరంతరసుధా స్వాదోదయస్యాస్పదం । ధర్మః కిం నకరోతి ముక్తి వనితా సంభోగ భాగ్యాంతరమ్ ॥

తా॥ ధర్మము నాగేంద్ర పట్టణమునందలి స్థిరమైన సుఖము ననుభవించునట్లు చేయును. భూలోకమున ధర్మముఁ జేయువానికే మంచి కీర్తియు, జనులవలన ప్రీతియు కలుగును. మఱియు ధర్మము స్వర్గలోకమునందలి దేవామృతము పానముచేసి చావు పుట్టుకలు లేక సదా దేవేంద్రభోగముల ననుభవించునట్లుచేయును. ధర్మమువలన సకలసుఖములుకల్గును. ధర్మము ముక్తికాంతతో భోగించునట్లు జేయును.

శ్లో॥ ఏవం త్యాగదుణశ్లాఘ్యః సర్వేషు గుణరాసిషు । త్యాగా జ్జగతి పూజ్యంతే పశు పాషాణ పాదపాః ॥

తా॥ దానము చేయునట్టి గుణమే సకల గుణములలోపల సద్గుణము. దానముచేయువాఁడే గుణవంతుఁడు- పశువులలో కామధేను వును, వృక్షములలో కల్పవృక్షమును, శిలలలో చింతామణియను శిల యును యెవరెవరు యేదియడిగినను తడవులేక నిచ్చునట్టి గుణమును కలిగియుండుటవల్లనేగదా అవి దేవతలు, మనుష్యులు మొదలయిన వారిచేత సదా పూజింపఁబడుచున్నవి. ఇంతియేగాదు-

దానమాహాత్మ్యమందు- శ్లో॥ సాలగ్రామ శిలాం పృథ్వీం కన్యాం విద్యాంచ వైదికీం । యోదత్తేయశ్చగృహ్ణాతి తావుభౌస్వర్గ గామినౌ ॥ అని చెప్పఁబడినది.

ఆదిత్యపురాణమందు- శ్లో॥ జ్ఞానదాదధికం కించిద్దృశ్యతే భువనత్రయే । దానేన ప్రాప్యతే స్వర్గః ॥ అని చెప్పఁబడినది. యస్య విత్తం నధర్మాయ నోపభోగాయ తస్యవిత్తం నిరర్థకమ్ ॥

గరుడపురాణమందు- శ్లో॥ పితుశ్శతగుణం దానం సహస్రం మాతురుచ్యతే । భగిన్యాం దశసహస్రం సోదరే దత్తమక్షయమ్ ॥

తా॥ దానాదులవలన స్వర్గ పశు పుత్ర విత్తాదులును, కీర్తియును గలుగుచున్నవి. అందువలన దానమునకన్న నధికమైన దొక్కఁడను మూఁడులోకములయం దేదియునులేదు. ఎవ్వనియొక్క ద్రవ్యము ధర్మము కొఱకైనను, తాననుభవించుట కొఱకైనను ఉపయోగించునో అతని ద్రవ్యము సార్థకము; లేకున్నచో నిరర్థకము.

కించ॥ మనుస్మృతౌ॥ శ్లో॥ వారిదస్తృప్తిమాప్నోతి సుఖమక్షయమన్నదః । తిలప్రదః ప్రజామిష్టాం దీపదశ్చక్షురుత్తమమ్ ॥

తా॥ జలమునిచ్చినవాఁడు క్షుత్పిపాసలులేని తృప్తినిబొందును అన్నదాత యక్షయసుఖమునొందును. తిలలనిచ్చువాఁడు తనకిష్టమగు సంతానముగలవాఁడగును. దేవ బ్రాహ్మణాదులకుపయోగముగ దీపంబిడినవాఁడుత్తమములగు చక్షుస్సుల నొందును.

శ్లో॥ భూమిదో భూమిమాప్నోతి దీర్ఘమాయుర్హిరణ్యదః । గృహదోగ్ర్యాణివేశ్మాని రూప్యదో రూపముత్తమమ్ ॥

తా॥ భూదాత భూపతియగును- సువర్ణము దానమిచ్చువాఁడు దీర్ఘాయుష్యము నొందును- గృహప్రదుఁడు మంచి గృహములుగలవాఁడగును. వెండి నిచ్చినయతఁ డందఱికంటె నెక్కుడు సౌందర్యము గలవాఁడగును.

శ్లో॥ వాసోద శ్చంద్రసాలోక్య మశ్విసాలోక్య మశ్వదః। అనడుత్ప్రదశ్శ్రియం పుష్టాం గోదో బ్రధ్నస్య విష్టపమ్ ॥

తా॥ వస్త్రదాత చంద్రలోకమును, గుఱ్ఱమునిచ్చినవాఁ డశ్వినీదేవతల లోకమును, యెద్దునిచ్చేనేని సంపూర్ణనుగుసంపత్తిని, గోవు నిచ్చినయతఁడు సూర్యలోకమును నొందును.

శ్లో॥ యాన శయ్యాప్రదో భార్యా మైశ్వర్య మభయప్రదః। ధాన్యద శ్శాశ్వతంసౌఖ్యం బ్రహ్మదో బ్రహ్మసాష్టితామ్ ॥

తా॥ రథాదియానములు శయ్యలు నొసఁగినవానికి భార్యా లాభమగును. ప్రాణుల కభయమిచ్చునతఁడు- ప్రాణహింస చేయని వాఁడు గొప్ప యైశ్వర్యమును బొందును. ధాన్యముననఁగా శాలి యవ గోధూమాదుల నిచ్చువాఁడు శాశ్వత సుఖమునొందును. వేదమును జెప్పినను- తదర్థమును దెలిపినను బ్రహ్మ లోకమునందు ముక్తుఁడగును.

శ్లో॥ సర్వేషామేవ దానానాం బ్రహ్మదానం విశిష్యతే। వార్యన్న గోమహీవాస స్తిలకాంచన సర్పిషామ్ ॥

తా॥ అన్నోదక గోమహీ తిల కాంచనాది దానము. లేవి గలవో వాని యన్నింఁటిలోను వేద వేదాంగములను బ్రాహ్మణునికిఁ జెప్పుట యుత్కృష్ట ఫలప్రదంబగును.

శ్లో॥ యేనయేనతు భావేన యద్యద్దానం ప్రయచ్ఛతి। తత్తత్తేనైవ భావేన ప్రాప్నోతి ప్రతి పూజితః ॥

తా॥ ఎవరు యేయే అభిప్రాయముచే స్వర్గా ద్యపేక్షచేగాని, ముముక్షువైతే నిష్కామనచేగాని యేదియేది దానముచేయునో ఆ యా భావముచే నాయా దానముల ఫలముగా జన్మాంతరమందు పూజితుఁడై దానిదాని ఫలమును బొందుదురు.

శ్లో॥ ధర్మం శనైస్సంచినుయా ద్వల్మీకమివ పుత్రికాః। పరలోక సహాయార్థం సర్వభూతాన్యపీడయన్ ॥

తా॥ భూతపీడ లేనుండ పరలోక సహాయార్థమై ధర్మమును చెదలపురుగులు పుట్టఁబెట్టినట్లు మెల్లమెల్లగా వృద్ధినొందించవలెను.

శ్లో॥ నాముత్రహి సహాయార్థం పితా మాతావతిష్ఠతః। నపుత్రి దారా నజ్ఞాతి ర్ధర్మస్తిష్ఠతి కేవలః ॥

తా॥ పరలోకమునందు సహాయులు తల్లి- తండ్రి- భార్య- పుత్రుఁడు- జ్ఞాతి- వీరెవ్వరును గాదు. ధర్మమొక్కటియే పరలోక సహాయమై యుండును. సకల చుట్టములు తనతోఁగూడ వచ్చువారుగారు. వాఁడుచేసిన పాపముగాని పుణ్యముగాని వానివాని వెంటనంటిపోవును ఒక మనుష్యుఁడు యెంత ధనవంతుఁడైనను దానమూలముగా నిచ్చినది తప్ప తక్కిన ద్రవ్యమంతయు తనకు చెందునదిగాదు, పూర్వజన్మమందు విశేషముగ ద్రవ్యమార్జించి దానిని సత్కర్మలయందును, దానాది క్రియలయందును ఉపయోగించిన వాఁడే యీజన్మమున మహాభాగ్యవంతుఁడగును, అట్టివాఁడీ జన్మమున విశేష భక్తిశ్రద్ధలతోడ సత్కర్మములఁజేసెనేని యింకొకజన్మమున మిగుల భాగ్యవంతుఁడై ధర్మార్థ కామమోక్షముల కర్హుఁడగును. భక్తిశ్రద్ధలులేక ధర్మముఁజేసినను ఆధనము వ్యర్థము- భక్తిశ్రద్ధలతో నొనర్చిన ధర్మము కొంచెమైనను కొండంతయగును. ఎట్టి కార్యమునకుగాని మనస్సు నిర్మలముగా నుండవలయును. మనోనిశ్చయములేక చేసిన తపముగాని, దానముగాని, ధర్మముగాని నిరర్థకంబగును. ప్రతిమానవుఁడును తనకు రోగమువచ్చుననియు, వృద్ధత్వము వచ్చుననియు, బలముతగ్గుననియు చక్కఁగాదెలిసికొని అంత్యకాలమందు సద్గతిఁబొందుట బాల్యములో వివేకము దెలిసినవిమొదలు సత్కార్యములుచేయుచు రావలెను. సత్కర్మములను రేపుచేయుదము, తర్వాతచేయుదమను తలంపుగూడదు. ఏలనఁగా, దేహము నిత్యము కనుక సాధ్యమైనమట్టుకు తలఁచిన పని తలఁచినట్లు చేయవలయును. ప్రపంచమందు పుణ్యాత్ములుచేసిన స్థిరమగు యేర్పాట్లు యెన్ని జీవరాసులు బ్రతుకుచున్నవో చూడుడు. మనము యెన్నాళ్ళు బ్రతికినను మరణము స్థిరమని తలఁచువారు బహు అరుదుగానుండెదరు. లోకమందు ఒకవంశములో నొక పుణ్యాత్ముఁడు సత్రము, వనము, తటాకము, ధతనిక్షేపము శివాలయము, కూపము, గ్రంథము మొదలగు నిట్టి మహోపకారములలో నొకదానిని ప్రతిష్ఠించి నందున అశేషజనులు అట్టివారిని నిత్యము స్మరింపుదురు. అట్టివారు మృతిఁబొందినను బ్రతికియున్నవారితో సమానులే. వారికి స్వర్గమే

నిశ్చయము. మన జీవితకాలము విచారింపఁగా రేపో మాపో అన్నట్లుండెను. ఇంతలో ద్రోవదోచుట, తప్పుసృష్టులు జేయుట, హత్యఁజేయుట మొదలగు తప్పుకార్యములఁజేసి సంపాదించి దారాపుత్రులు మొదలగు బంధువులకుఁ బెట్టును. అందువలన యీ జీవునకు ఫలము కలదా ? లేదు. ఎవ్వఁడైతే పాపకార్యములను జేయునో వాఁడు మాత్రమే దానిఫలము ననుభవింపవలెను. అనఁగా నరకకూపమందు బడి చాలాకాలము నాబాధకోర్వలేక యేడ్చుచుండును. తిరిగి అట్టి మహాపాపనివృత్తికొఱకు మఱుజన్మంబున తానుచేసిన పాపమునకే అట్టి దుష్కృతశేషము ననుభవించుటకు నీచజన్మమందు మహారోగవంతుఁడై పుట్టుచు గిట్టుచు నుండును కాని ఒకప్పుడయినను భగవద్భక్తియు, దేవబ్రాహ్మణ గురుపూజయు, విద్యాదానది మహాదానములు మొదలగు మహోపకారములను తాను జేయుటకు శక్తిలేకపోయినను చేయువారికయినా తాను సహాయభూతుడై అధర్మములను వృద్ధిజేసినట్లాయెనా యితనికికూడ ఫలముగలదు. కాని దానప్రదాతకు మాత్రము ఇహలోక పరలోకములయందు బహుకీర్తియు, ప్రతిష్ఠయు అందువలన స్వర్గము నిశ్చయముగా కలుగునని గ్రంథములు ఘోషింపుచున్నవి. కనుక అటువంటివానిజన్మము సార్థకము. లేకున్నచో నిరర్థకము పట్టిమాటలతో నేమిప్రయోజనము- తన శక్తికొలఁది తాను జీవించియుండఁగానే గోదానాది మహాదానములు తత్క్షణమే జఱుపవలయును. దేహమనిత్యముగనుక పుణ్యకార్యముల విషయమై తలఁచినపని తలఁచినట్లు చేయుట ప్రథమకర్తవ్యము.

* కారుణ్యవిషయః *

శ్లో॥ అదౌ పితా తథా మాతా సాపత్నీ జననీతథా। మాతామహా స్సపత్నీకా ఆత్మపత్నీ త్వనంతరమ్ ॥ సుత భ్రాతృ పితృవ్యాశ్చ మాతులాస్సహ భార్యకా। దుహితా భగినీచైవ దౌహిత్రో భాగినేయకః ॥ పితృష్వసా మాతృష్వసా జామాతా భావుక స్నుషా। శ్వశుశస్స్యాలకశ్చైవ స్వామినో గురురర్థినః ॥ కించ ॥ (జనక పితృ మాతౄణాం తర్పణం విశేషః)

తా॥ ముందు తల్లి దండ్రులు, పిదప సవతితల్లి, అటు పిమ్మట మాతామహః మాతుః పితామహః మాతుః ప్రపితామహులు, మాతామహీ మాతుః పితామహీ మాతుః ప్రపితామహీలు, తనభార్య, కుమారుఁడు, అన్నదమ్ములు, పినతండ్రి, పెదతండ్రి, మేనమామ, మేనమామభార్య, కుమార్తె, తోడబుట్టువు. మనుమఁడు, మేనల్లుఁడు మేనత్తలు, పినతల్లి, పెదతల్లులు, అల్లుఁడు, లోబుట్టువుల భర్త, కోడలు, భార్యయొక్క తండ్రి, భార్యయొక్క సోదరుఁడు, గురువు, యాచకులు వీరలు క్రమముగ కారుణ్యములోనివారని తెలియవలెను.

అక్క (జ్యేష్ఠభగిని)
అత్త (శ్వశ్రువు)
అన్న (జ్యేష్ఠభ్రాత)
అన్నకూతురు (జ్యేష్ఠభ్రాతృపుత్రి)
అన్నకొడుకు (జ్యేష్ఠభ్రాతృపుత్రః
అప్పకూతురు (జ్యేష్ఠభగినీపుత్రి)
అప్పకొడుకు (జ్యేష్ఠభగినీపుత్రుఁడు
అప్పమగడు (భావుకుడు)
అమ్మమ్మ (మాతామహీ)
అల్లుడు (జామాత)
తమ్మునికొడుకు (కనిష్ఠభ్రాతృ పు॥)
తల్లిచెల్లెలు (కనిష్ఠమాతృభగిని)
తల్లి అప్పకూతురు (జ్యేష్ఠమాతృ భగినీ పుత్రిక)
కూతురు (దుహిత)
కొడుకు కూతురు (పౌత్రి)
చెల్లెలు (కనిష్ఠభగిని)
చెల్లెలుకూతురు (కనిష్ఠభగినీపుత్రి
చెల్లెలికొడుకు (క॥ భ॥ పుత్రుఁడు)
చెల్లెలిమగడు (భావుకుఁడు)
తండ్రి (పిత)

తండ్రి తండ్రి (పితామహుఁడు)
తమ్ముడు (కనిష్ఠభ్రాత)
తమ్మునికూతురు (క॥ భ్రాతృపుత్రి)
పినతల్లికొడుకు (క॥ మా॥ భ॥ పు॥
పెదతండ్రి (జ్యేష్ఠపితృవ్యుడు)
పెదతండ్రి కూతురు (జ్యేష్ఠ పితృవ్య పుత్రి)
తల్లి అప్పకొడుకు (జ్యేష్ఠ మాతృ భగినీ పుత్రుఁడు)
నాయనమ్మ (పితామహీ)
పినతండ్రి (కనిష్ఠపితృవ్యుడు)
పినతండ్రి కూతురు (క॥ పి॥ పుత్రి)
పినతండ్రి కొడుకు (క॥ పి॥ పు॥)
పినతండ్రిభార్య (క॥ పి॥ పత్ని)
పినతల్లికూతురు (క॥మా॥భ॥పుత్రి
పెదతండ్రికొడుకు (జ్యేష్ఠ పితృవ్య పుత్రుఁడు)
పెదతండ్రిభార్య (జ్యే॥ పి॥పత్ని
భార్యసోదరుడు (స్యాలకుడు)
మగని తమ్ముని కూతురు (భర్తృ కనిష్ఠ భ్రాతృ పుత్రి)

మనుమరాలు (దౌహిత్రి)	మేనత్తకూతురు (పితృభగినీపుత్రి)
మేనత్త (పితృభగిని)	మేనత్తకొడుకు (పితృభ॥పుత్రుడు

కాత్యాయనః॥ శ్లో॥ సంకల్పాసనయోష్షష్టి ద్వితీయావాహనే తథా । అన్నదానే చతుర్థీస్స్యాచ్ఛేషాస్సంబుద్ధయస్స్మృతాః ॥

పారస్కరః॥ శ్లో॥ అర్ఘ్యదానేచ సంకల్పే పిండదానే తథాక్షయే । గోత్ర సంబంధనామాని తథా శత్ప్రతిపాదయేత్॥

ఇతి కారుణ్య విధిస్సమాప్తః.

* కారుణ్య శబ్దములు. *

ఋకారాంతః- పుంలింగః-పితృశబ్దః-(తండ్రి)

విభక్తిః.	ఏకవచనమ్.	ద్వివచనమ్.	బహువచనమ్.
ప్ర	పితా	పితరౌ	పితరః
సం	హేపితః	హేపితరౌ	హేపితరః
ద్వి	పితరః	పితరౌ	పితౄన్
తృ	పిత్రా	పితృభ్యాం	పితృభిః
చ	పిత్రే	పితృభ్యాం	పితృభ్యః
పం	పితుః	పితృభ్యాం	పితృభ్యః
ష	పితుః	పిత్రోః	పితౄణాం
స	పితరి	పిత్రోః	పితృషు

ఏవం భ్రాతా- జామాతా- ఇత్యాదయః.

ఋకారాంత - స్త్రీలింగో - మాతృశబ్దః - (తల్లి)

	ఏకవచనమ్.	ద్వివచనమ్.	బహువచనమ్.
ప్ర	మాతా	మాతరౌ	మాతరః
సం	హేమాతః	హేమాతరౌ	హేమాతరః
ద్వి	మాతరం	మాతరౌ	మాతౄః
తృ	మాత్రా	మాతృభ్యాం	మాతృభిః
చ	మాత్రే	మాతృభ్యాం	మాతృభ్యః
పం	మాతుః	మాతృభ్యాం	మాతృభ్యః
ష	మాతుః	మాత్రోః	మాతౄణాం
స	మాతరి	మాత్రోః	మాతృషు

ఏవం దుహితా- ఇత్యాదయః.

ఈకారాంత స్త్రీలింగో జననీ శబ్దః (జనకతల్లి)

	ఏకవచనమ్.	ద్వివచనమ్.	బహువచనమ్.
ప్ర	జననీ	జనన్యౌ	జనన్యః
సం	హే జనని	హే జనన్యౌ	హే జనన్యః
ద్వి	జననీం	జనన్యౌ	జననీః
తృ	జనన్యా	జననీభ్యాం	జననీభిః
చ	జనన్యై	జననీభ్యాం	జననీభ్యః
పం	జనన్యాః	జననీభ్యాం	జననీభ్యః
ష	జనన్యాః	జనన్యోః	జననీనాం
స	జనన్యాం	జనన్యోః	జననీషు

ఏవం భగినీ- పితృభగినీ- మాతృభగినీ- దేవీ- దాసీ- ఇత్యాదయః.

అకారాంతః పుంలింగో మాతామహ శబ్దః (తల్లితండ్రి)

	ఏకవచనమ్.	ద్వివచనమ్.	బహువచనమ్.
ప్ర	మాతామహః	మాతామహౌ	మాతామహాః
సం	హే మాతామహ	హే మాతామహౌ	హే మాతామహాః
ద్వి	మాతామహం	మాతామహౌ	మాతామహాన్
తృ	మాతామహేన	మాతామహాభ్యాం	మాతామహైః
చ	మాతామహాయ	మాతామహాభ్యాం	మాతామహేభ్యః
పం	మాతామహాత్	మాతామహాభ్యాం	మాతామహేభ్యః
ష	మాతామహస్య	మాతామహయోః	మాతామహానాం
స	మాతామహే	మాతామహయోః	మాతామహేషు

ఏవం దౌహిత్రః- భాగినేయః- భావుకః- ఇత్యాదయః

ఈకారాంత స్త్రీలింగో మాతామహీ శబ్దః (తల్లి తల్లి)

	ఏకవచనమ్.	ద్విచనమ్.	బహువచనమ్.
ప్ర	మాతామహీ	మాతామహ్యౌ	మాతామహ్యః
ం	హే మాతామహి	హే మాతామహ్యౌ	హే మాతామహ్యః

ద్వి	మాతామహీం	మాతామహ్యౌ	మాతామహీః
తృ	మాతామహ్యా	మాతామహీభ్యాం	మాతామహీభిః
చ	మాతామహ్యై	మాతామహీభ్యాం	మాతామహీభ్యః
పం	మాతామహ్యాః	మాతామహీభ్యాం	మాతామహీభ్యః
ష	మాతామహ్యాః	మాతామహ్యోః	మాతామహీనాం
స	మాతామహ్యాం	మాతామహ్యోః	మాతామహీషు

ఈకారాంతః స్త్రీలింగో పత్నీశబ్దః- (భార్య)

	ఏకవచనమ్.	ద్వివచనమ్.	బహువచనమ్.
ప్ర	పత్నీ	పత్న్యౌ	పత్న్యః
సం	హేపత్నీ	హేపత్న్యౌ	హేపత్న్యః
ద్వి	పత్నీం	పత్న్యౌ	పత్నీః
తృ	పత్న్యా	పత్నీభ్యాం	పత్నీభిః
చ	పత్న్యై	పత్నీభ్యాం	పత్నీభ్యః
పం	పత్న్యాః	పత్నీభ్యాం	పత్నీభ్యః
ష	పత్న్యా	పత్న్యోః	పత్నీనాం
స	పత్న్యాం	పత్న్యోః	పత్నీషు

ఏవం దేవీ- దాసీ- ఇత్యాదయః

అకారాంతః పుంలింగో సుతశబ్దః- (పుత్రుఁడు)

	ఏకవచనమ్.	ద్వివచనమ్.	బహువచనమ్.
ప్ర	సుతః	సుతౌ	సుతాః
సం	హేసుత	హేసుతౌ	హేసుతాః
ద్వి	సుతం	సుతౌ	సుతాన్
తృ	సుతేన	సుతాభ్యాం	సుతైః
చ	సుతాయ	సుతాభ్యాం	సుతేభ్యః
పం	సుతాత్	సుతాభ్యాం	సుతేభ్యః
ష	సుతస్య	సుతయోః	సుతానాం
స	సుతే	సుతయోః	సుతేషు

ఏవం మాతులః- భావుకః- శ్వశురః- స్యాలకః- గుప్త-
దాసః- ప్రేతః- ఇత్యాదయః.

అకారాంత స్త్రీలింగో స్నుషా శబ్దః (కోడలు)

	ఏకవచనమ్.	ద్వివచనమ్.	బహువచనమ్.
ప్ర	స్నుషా	స్నుషే	స్నుషాః
సం	హేస్నుషే	హేస్నుషే	హేస్నుషాః
ద్వి	స్నుషాం	స్నుషే	స్నుషాః
తృ	స్నుషయా	స్నుషాభ్యాం	స్నుషాభిః
చ	స్నుషాయై	స్నుషాభ్యాం	స్నుషాభ్యః
పం	స్నుషాయాః	స్నుషాభ్యాం	స్నుషాభ్యః
ష	స్నుషాయాః	స్నుషయోః	స్నుషాణాం
స	స్నుషాయాం	స్నుషయోః	స్నుషాసు

ఏవం గుప్తా - ప్రేతా - ఇత్యాదయః,

ఊకారాంత స్త్రీలింగో శ్వశ్రూ శబ్దః (అత్త)

	ఏకవచనమ్.	ద్వివచనమ్.	బహువచనమ్.
ప్ర	శ్వశ్రూః	శ్వశ్ర్వౌ	శ్వశ్ర్వః
సం	హేశ్వశ్రు	హేశ్వశ్ర్వౌ	హేశ్వశ్ర్వః
ద్వి	శ్వశ్రూం	శ్వశ్ర్వౌ	శ్వశ్రూః
తృ	శ్వశ్ర్వా	శ్వశ్రూభ్యాం	శ్వశ్రూభిః
చ	శ్వశ్ర్వై	శ్వశ్రూభ్యాం	శ్వశ్రూభ్యః
పం	శ్వశ్ర్వాః	శ్వశ్రూభ్యాం	శ్వశ్రూభ్యః
ష	శ్వశ్ర్వాః	శ్వశ్ర్వోః	శ్వశ్రూణాం
స	శ్వశ్ర్వాం	శ్వశ్ర్వోః	శ్వశ్రూషు

ఉకారాంతః పుంలింగో గురు శబ్దః (గురువు)

	ఏకవచనమ్.	ద్వివచనమ్.	బహువచనమ్.
ప్ర	గురుః	గురూ	గురవః
సం	హేగురో	హేగురూ	హేగురవః

ద్వి	గురుం	గురూ	గురూన్
తృ	గురుణా	గురుభ్యాం	గురుభిః
చ	గురవే	గురుభ్యాం	గురుభ్యః
పం	గురోః	గురుభ్యాం	గురుభ్యః
ష	గురోః	గుర్వోః	గురూణాం
స	గురౌ	గుర్వోః	గురుషు

నకారాంతః పుంలింగో స్వామి శబ్దః (స్వామి)

	ఏకవచనమ్.	ద్వివచనమ్.	బహువచనమ్.
ప్ర	స్వామీ	స్వామినౌ	స్వామినః
సం	హేస్వామిన్	హేస్వామినౌ	హేస్వామినః
ద్వి	స్వామినం	స్వామినౌ	స్వామినః
తృ	స్వామినా	స్వామిభ్యాం	స్వామిభిః
చ	స్వామినే	స్వామిభ్యాం	స్వామిభ్యః
పం	స్వామినః	స్వామిభ్యాం	స్వామిభ్యః
ష	స్వామినః	స్వామినోః	స్వామినాం
స	స్వామిని	స్వామినోః	స్వామిషు

ఏవం శర్మా - వర్మా - ఇత్యాదయః.

గ్రంథవిస్తరభయంబున కొన్ని శబ్దములే గ్రంథమందు చేర్చనైతిని.

* శ్రాద్ధాదులవలన పితృదేవతలు సంతోషించుట. *

అయ్యా, యీ కలికాల మహిమవలన కొందఱు పుత్రులు మాతాపితరులను సదా దూషింపుచు వారుమృతులైనవెనుక వారికి సకాలములయందు శ్రాద్ధములఁజేయక మా తల్లిదండ్రులు తినవచ్చినారా, పురోహిత బ్రాహ్మణులకొఱకు యీ శ్రాద్ధను లేర్పడినవనే అభిప్రాయము గలవారలగుచున్నారు.

శ్లో॥ పున్నామ్నో నరకద్యస్మాత్ త్రాయతే పితరం సుతః। తస్మాత్పుత్ర ఇతిప్రోక్తస్స్వయమేవ స్వయంభువా॥ అనఁగా పుత్రుఁడు పుట్టుటచేత తండ్రికి సద్గతి నిచ్చుచున్నాఁడుగదా? పుత్రుఁడుపుట్టుట

చేత తండ్రియొక్క దుఃఖము నివర్తించును. ధర్మ ప్రజా సంతతి పరంపరను తనతో పోనియ్యక పెంచినదగుటచే తండ్రికి దుఃఖనివృత్తి యగును.

శ్లో॥ జీవతో వాక్యకరణాత్ ప్రత్యబ్దంభూరిభోజనాత్। గయాయాం పిండదానాచ్చ త్రిభిః పుత్రస్య పుత్రతా ॥ నాస్తిమాతృసమం నాస్తిపితృసమోగురుః । తయోర్నిత్యం ప్రియం కుర్యాత్కర్మణా మనసాగిరా ॥ అయ్యా, తల్లితో సమానమైన దైవమును, తండ్రితో సమానమైన గురువును లేరు. ఎల్లప్పుడు మనోవాక్కాయములనెడు త్రికరణ శుద్ధిగా వారికిఁ బ్రియముగా నడుచుకొనుచు వారిని సేవింపుచుండుటయే పుత్రలక్షణము. శ్లో॥ భూప్రదక్షిణషట్కేన కాశీయాత్రాయుతేనచ । సేతుస్నానశతైర్యచ్చ తత్ఫలం మాతృవందనే ॥

తా॥ భూమండలమంతయు నాఱునూఱులు తిఱుగుటచేతను, పదివేలమార్లు కాశీక్షేత్రమునకు పోవుటచేతను, నూరుపర్యాయములు సేతుస్నానము చేయుటచేతను యెంతపుణ్యముగల్గునో అంతపుణ్యము సూక్ష్మముగ కలుగును. ఎట్లనఁగా- తనతల్లిగారికి ఒకతూరి ప్రదక్షిణముజేసి భక్తితో నమస్కరించిన ఆఫలము తప్పకకలుగును.

శ్లో॥ అపుత్రస్యగతిర్నాస్తి స్వర్గోనైవచనైవచ। తస్మాత్పుత్రముఖందృష్ట్వా భవేత్పశ్చాద్ధితాపసః ॥

తా॥ పుత్రసంతానము లేనివానికి స్వర్గాది భోగములు లేవు. కనుక పుత్రసంతానము కలిగినవెనుకనే తండ్రి సన్యసించితపస్సుజేయవలెను. ఈవిషయమై అనేక ప్రమాణములుగలవు. గ్రంథవిస్తరభీతిచే వ్రాయనైతిని. పుత్రుఁడైనవాఁడు తల్లి దండ్రుల వద్దనుండి సమస్తమైన ఉపచారములు చేయుచు పిదప వారుగతించినచో వారికి సకాలములయందు దహనాది కర్మలు మొదలగునవిజరిపి తన శక్తికొలఁది దానధర్మములఁ జేయుచురావలెను. పిదప ప్రతిమాసమందును జఱుపు మాసికాది శ్రాద్ధములొనర్చి సంవత్సరవిమోక శ్రాద్ధము, ఆబ్దికశ్రాద్ధము వఱకును వారివారి కులాచార ప్రకారముగాజఱుపుచు రావలెను. పితృస్థానంబునకిచ్చిన ఆమముగాని, అన్నముగాని పిత్రాదులు దేవరూపులైయుండి రేని మంత్రబలముచేత వారికి చెందుచున్న

వని శాస్త్రములు జెప్పుచున్నవి. అట్లుగాక వారు గంధర్వులై జన్మిం చియుంటే భోగ్యరూపమైచెందును, పశువులై జన్మించితే తృణ రూపమైచెందును. సర్పజన్మమెత్తితే వాయురూపమై యాహారమ గును. రాక్షసాది జన్మమెత్తితే అది మాంసరూపమగును. లేక ప్రేతరూపులైతే రక్తమై తృప్తిగలుగును. లేక మనుష్య జన్మము సంభవించితే అన్నాదిరూపముచే జీవుఁడు సంతోషించును. ఆకార ణముచేతనే పూర్వులు బంధువులను జ్ఞాతులను బిలచి వారి కందఱికి భోజనములు పెట్టుటకలదు. ఇప్పటికిని ఈయాచారము లోకమందు జఱుగుచునేయున్నది. ఈ విషయమై యనేక ప్రమాణములుగలవు వాని నన్నిటిని ఈ గ్రంథమందు చేర్చనైతిని. శ్రాద్ధదర్పణే విశే షః ॥ శ్లో॥ తస్యతే పితరశ్శ్రుత్వా శ్రాద్ధకాల ముపస్థితం। అన్యోన్యం మనసా ధ్యాత్వా సంపతంతి మనోజనాః । తైర్బ్రాహ్మణైస్సహా శ్నంతి పితరో వాయురూపిణః ॥

తా॥ పితృదేవతలు శ్రాద్ధకాలమురాగానే మనస్సుచే నన్యో న్యము ధ్యానించి యందఱు వాయురూపముచే మనోవేగమున వచ్చి యావాహనముచేసిన బ్రాహ్మణులతో శ్రాద్ధమందు భుజింతురని శా స్త్రములు చెప్పుచున్నవి గనుకనే శ్రీరామచంద్రమూర్తి శ్రాద్ధముఁ జేయునప్పుడు సీతాదేవి బ్రాహ్మణులయందు దశరథాదులదు జూచె నని కథ వినఁబడుచున్నది. మఱియు కలియుగమునందు శాపము సంభవించినందున పితృదేవతలు దృశ్యముకానేరరు.

శ్లో॥ ప్రావృష్యంతే యమః ప్రేతాన్ పితౄంశ్చాపి యమాల యాత్ । విసర్జయతి భూలోకం కృత్వా శూన్యం స్వకం పురం ॥ తే పుత్రాదీ॥ ప్రకాంక్షంతి పాయసం మధుసంయుతం । కన్యాగతే సవి తరి పితరో యాంతివై సుతాన్ ॥ అమావాస్యా దినే ప్రాప్తే గృహ ద్వారం సమాశ్రితాః । శ్రాద్ధాభావే స్వభవనం శాపందత్వా వ్రజం తితే ॥ అతో మూలైః ఫలైర్వాపి తథా ప్యుదకతర్పణైః పితృ తృ ప్తిం పరికుర్వీతనైవశ్రాద్ధం విసర్జయేత్ ॥

తా॥ వర్షాకాలము తుదిని యముఁడు ప్రేతలను పితృదేవత ను దనపురమునుండి భూలోకమునకు బంపును. అప్పుడు వారు

పుత్రాదులిచ్చు పాయస మధువులఁగ్రోలి సూర్యుఁడు కన్యయందు ప్రవేశించినదిమొదలు పుత్రుల గృహద్వారము నాశ్రయించి అమావాస్యలోగా శ్రాద్ధము జరుగనిచో శపించి వెళ్ళిపోదురు. గనుక తనశక్తికొలఁది మూలములు ఫలములు మొదలగువానిచే నయినను, జలతర్పణములచేనయినను వారికిఁ దృప్తిచేయవలెననియున్నది. ఇంతియేకాదు. బ్రహ్మమొదలుగ తృణము పర్యంతం భూతములకుఁదృప్తి యగునని జెప్పఁబడుచున్నది ఎట్లనిన పిశాచాది స్వరూపులకు వికిరాన్నముచేతను తృప్తి. వృక్షాది రూపములకు స్నాన వస్త్రోదకాదుల చేతను, మఱి కొందఱికి ఉచ్ఛిష్టపిండాదికముచేతను పితరును తృప్తులగుచున్నారు.

ప్రాచీనగ్రంథే॥ శ్లో॥ అగ్నిహోత్రేణ దేవస్థాః స్వర్గస్థా విప్రభోజనే । యమస్థాః పిండదానేన వికిరం నరకం తథా। దక్షిణామర్త్యలోకేషు అసురాభూరి భోజనాత్ ॥

తా॥ పితృదేవతలు దేవలోకమునందుండునప్పుడు అగ్నిహోత్రముచేతను, అట్లుగాక పితృదేవతలు స్వర్గమందుండునప్పుడు బ్రాహ్మణ భోజనము పెట్టుటచేతను పితరులు యమలోకమందు నప్పుడు పిండ ప్రదానముచేతను, నరకమందుండు నప్పుడు వికిరముచేతను, మర్త్యలోకమందు దక్షిణచేతను, రాక్షసజన్మమందు భూరిభోజనము పెట్టుటచేతను, పితృచేవతలు సంతోషింపుచున్నారు. వారుసంతోషించుటచే కర్తయొక్కవంశము క్రమముగా వృద్ధిబొందును.

శ్లో॥ మృతాహంతు పరిత్యజ్య చండాలః కోటిజన్మసు ॥

తా॥ తల్లిదండ్రుల మృతతిథులు పరిత్యజించినవానికి కోటిజన్మములెత్తినప్పటికిని వానికి చండాలత్వము పోనేరదని శాస్త్రములు ఘోషింపుచున్నవి, పితృకర్మలను జేయుటకు సమ్మతించక దురాత్ముడై యుండెనేని యనేక జన్మంబులయందు మాలవాఁడై పుట్టునని విష్ణుపురాణము జెప్పుచున్నది. పితృదేవతాతృప్తి విచారసమాప్తః.

* అథ పంచగవ్య ప్రాశనమ్ .

పరాశర॥ శ్లో॥ గోమూత్రం గోమయంక్షీర దధిసర్పి కుశోదకమ్ । నిర్దిష్టం పంచగవ్యంతు పవిత్రం పాపశోధనమ్ ॥ గోమూత్రం

కృష్ణవర్ణాయా స్స్వేతాయాశ్చైవ గోమయమ్ । పయశ్చ తామ్ర వర్ణాయా రక్తాయా గృహ్యాతేదధి ॥ కపిలాయా ఘృతం గ్రాహ్యం సర్వం కపిలమేవవా। మూత్రమేక ఫలందద్యా దంగుష్ఠార్థంతు గోమయం ॥ క్షీరం సప్తఫలందద్యా ద్దధిత్రిఫల మిష్యతే । ఘృతమేకఫలం దద్యా త్ఫలమేకం కుశోదకమ్ ॥

వృద్ధపరాశరః ॥ శ్లో॥ గోమూత్రం మాషకాణ్యష్టౌ గోమయస్యతు షోడశ । క్షీరస్య ద్వాదశప్రోక్తా దధ్నస్తు దశకీర్తితాః ॥ గోమూత్రవద్ఘృతస్యాష్టౌ తదర్థంతు కుశోదకమ్ ॥ ఏతదశక్త బాలాది విషయం ద్రష్టవ్యమ్ ॥ మాషప్రమాణం పూర్వముక్తమ్ ॥ పంచగవ్య మృతాపూతం స్థాపయేద్ద్విజసన్నిధౌ । గోమూత్రం స్థాపయేత్పూర్వే గోమయం దక్షిణేన్యసేత్ । క్షీరంతు పశ్చిమేస్థాప్యం దధిచైవోత్తరేణతు । ఘృతసాతం తథాగ్నేయ్యా మైశాన్యాంతు కుశోదకమ్ ॥ స్థాప్యపశ్చాదేకపాత్రే తన్మంత్రైస్తానియోజయేత్ । బ్రహ్మకూర్చం దహేత్సర్వం ప్రదీప్తాగ్నిరి వేంధనమ్ ॥ పవిత్రం త్రిషు లోకేషు దేవతాభిరధిష్ఠితమ్ ॥ ప్రయోగః ॥ ఏవం... ర్థం మమ సమస్తపాపక్షయార్థం శరీరశుద్ధ్యర్థం పంచగవ్య ప్రాశనాఖ్యంకర్మకరిష్యమాణః... పుణ్యాహవాచనం కరిష్యే ॥ ఆదౌ గణాధిపతి పూజాం కరిష్యే ॥ అథ గణాధిపతిపూజాం పుణ్యాహవాచనంకృత్వా ॥ నారాయణేతి మంత్రేణ పంచగవ్యం నిధాయ ॥ గోమూత్రం గోమయం క్షీరం దధిసర్పిః కుశోదకం ॥ అత్రినారాయణేతి మంత్రేణ షోడశోపచారై రభ్యర్చ్య॥ కూర్చం కృత్వా ॥ ఏకస్మిన్ పాత్రేపంచగవ్యమేళనం కృత్వా ॥ అథ ప్రాశనం కరిష్యామీతి సంకల్ప్య॥ శ్లో॥ యత్త్వగస్థిగతంపాపం దేహేతిష్ఠతిమామకే। ప్రాశనం పంచగవ్యస్య దహత్యగ్నిరి వేంధనమ్ ॥ ఆచమ్య ॥ సూర్యావలోకనం కుర్యాత్ ॥ తతః గోదానాది బ్రాహ్మణేభ్యో దద్యాత్ ॥ పంచగవ్య ప్రాశనం విప్రద్వారా కార్యమ్ ॥ స్వయంతూష్ణీం పిబేత్॥ తతః విష్ణుతీర్థప్రాశనమ్॥ శ్లో॥ ఓం నమోవాసుదేవాయ నమస్సంకర్షణాయచ । ప్రద్యుమ్నాయానిరుద్ధాయ శ్రీధరాయచ విష్ణవే । శ్రీ విష్ణవేనమః ॥ శుద్ధజలం పిబేత్ ॥ ఇతి పంచగవ్య ప్రాశనవిధి స్సమాప్తః.

ఆశౌచధర్మశాస్త్రమ్.

* ముందు రజస్వలాశౌచము వ్రాయుచున్నాను. *

స్త్రీలకు రజోదర్శనమైన దినము మొదలు ౪ వర్ణములవారికి మూఁడుదినములాశౌచము. నాలుగవదినమునందు స్నానముజేసి ౫దవ దినంబున గృహకృత్యములుచేయుట కుపయోగమగును.

రజోదర్శనమైన దినము మొదలు ౧౭ దినములలోఁగా తిరిగి రజోదర్శనమయ్యేనేని స్నానము. ౧౮ వ దినమునందైతే ౧దినము. ౧౯ వ దినమునందైతే ౨ దినములు. ఆపైన తిరిగి రజోదర్శనమయ్యేనేని 3 దినములు.

ద్రావిడాచార మెట్లనిన; ఆఁడుదానికి రజోదర్శనమైన దినము మొదలు 3నములు ఆశౌచము. రజోదర్శనమైనది మొదలు ౧౨ దినములలో తిరిగిరజోదర్శనమయ్యేనేని మూత్రమునందువలెనే శౌచమున శుద్ధియగును. ౧౮ దినముల వఱకు స్నానము. ఆపైని ఆశౌచము మూఁడుదినములు.

* జాతాశౌచప్రకరణము. *

జాతాశౌచము- స్రావము, పాతము, ప్రసూతియని మూఁడు విధములు. స్రావమనఁగా గర్భధారణమయినది మొదలు ౪ మాసములలోఁగా గర్భలోనిది చెడి పైకి నీరుగా కారుట.

స్రావము- మృదుస్రావము, కఠినస్రావమని రెండువిధములు. పాతమనఁగా ౫ వ నెలలోను, ౬ వ నెలలోను గర్భములోనిపిండము చెడిపోవుట, ౭ వ నెలమొదలు ప్రసూతి. అనఁగా ప్రసవము.

* మృదుస్రావాశౌచము. *

అందు తండ్రికి స్నానము- జ్ఞాతులకు స్నానమైన నక్కఱలేదు. తల్లికి మూఁడుమాసములలోఁగా 3 దినములు- నాలుగవ మాసమున నాలుగు దినములు ఆశౌచము.

* కఠినస్రావాశౌచము. *

తండ్రికి 3 దినములాశౌచము- సోదరులకు జ్ఞాతులకుస్నానం.

* పాతాశౌచము. *

తండ్రికి ఆశౌచము 3 దినములు- జ్ఞాతులకు 3 దినములు- తల్లికి ఐదవమాసమున ౫ దినములు- ఆఱవమాసమున ౬ దినములు. (ప్రాచీనమదశీతిలో మృదుస్రావమునకును, కఠినస్రావమునకును వివేచనములేకయే తండ్రికిని జ్ఞాతులకును 3 దినములు పురుడు చెప్పఁబడి ది.

* ప్రసవాశౌచము. *

మాతామహుని యింటిలో పిల్ల పుట్టినయెడల మాతామహి మాతామహులకు 3 దినములు పురుడు- తల్లి సోదరుల కొక్క దినము భర్తయింట పిల్ల పుట్టినయెడల మాతామహులకు పురుడు లేదు- ఒక్క మగపిల్లయైనను ఒక్క మాఱిద్దరు మగపిల్లలైనను పుట్టినయెడల తల్లికి ౨౦ దినములు పురుడు- ఒక్కమాఱు పుట్టినయిద్దరనఁగా సవలవారు (సంస్కృ) యమళులు ॥ ... (పిల్లచనిపోయి పుట్టినను, బొడ్డుకోయఁబడినతరువాత పదిదినములలోపున చనిపోయినను దలిదండ్రులకును జ్ఞాతులకును ౧౦ దినములు పురుడుతప్పదు. మైలలేదు బొడ్డుకోయకమునుపు పిల్ల చనిపోయినను తల్లికి ౧౦ దినములు తండ్రికిని జ్ఞాతులకును మూఁడుదినములు పురుడు మైలలేదు. (ఆంధ్రాచారము) బొడ్డుకోయకమునుపు శిశువు చనిపోయినయెడల తల్లితోపాటు తండ్రి మొదలగు జ్ఞాతులు ౧౦ దినములు పురుడు పట్టుదురు. సమానోదకులకు త్రిపురుషులవఱకు 3 దినములు. జ్ఞాతులనఁగా కూటస్థుఁడు మొదలు ౭ పురుషులవఱకు నుండువారు సమానోదకులనఁగా ౮ వ పురుషుఁడు మొదలు ౧౪ వ పురుషుఁడు వఱకు నుండువారు. (ద్రావిడాచారము) కాశ్యపః ॥ శ్లో॥ రాత్రింభాగత్రయంకృత్వా ద్వౌభాగౌ పూర్వవాసరే। ఉత్తరార్ధం పరదినే మృతౌ తు మృతసూతయోః॥

తా॥ రాత్రియందు రజోదర్శనము, జాతము, మృతము సంభవించినయెడల ఆరాత్రికాలమును 3 వంతులు చేయవలయును మొదటి రెండువంతుల కాలములోను రజోదర్శనాదులు సంభవించిన యెడల పూర్వదినము. మూఁడవ వంతులో సంభవించెనేని పరదినమని చెప్పదగును.

* మృ తా శౌ చ ము . *

పరదినములు వెళ్ళిన పిమ్మట నామకరణము జేయక మునుపు శిశువు మరణించెనేని సపిండులు స్నానముచేతనే పరిశుద్ధులగుదురు. తల్లిదండ్రులకు 3 రాత్రులాశౌచము. కన్యకయైతే ఒక్క దినము. నామకరణమునకు ముందు ఖననమేగాని ఉదక దానాదికము లేదు. నామకరణము చేసినపిమ్మట సంవత్సరమువఱకు దాహఖననములలో నే దైన చేయువచ్చును.

నామకరణానంతరం దంతోత్పత్తికి ముందు పుత్రమరణము కలిగితే దహనముచేసిరేని సపిండుల కొకదినమాశౌచము ఖనన పక్షమునందు స్నానముచేతనే పరిశుద్ధి. తల్లిదండ్రులకు దహన ఖననముల రెంటియందును మూఁడు దినములు కన్యా మరణమునందు త్రిపురుష సపిండులకు దహన ఖననముల రెంటియందును స్నానముచేత శుద్ధికలుగును. తల్లిదండ్రులకు ఒకదినమాశౌచము దంతోత్పత్త్యనంతరం పుత్రమరణము గలిగినేని దహన ఖననములయందు సపిండుల కొకదినమాశౌచము. తల్లిదండ్రులకు మూఁడు రాత్రులు, కన్యకయైతే త్రిపురుష సపిండులకు స్నానముచేతనే శుద్ధి తల్లి దండ్రిలకు మూఁడు దినములు. మొదటి సంవత్సరమునందు కృతచూడుఁడగు పుత్రుఁడు మరణించెనేని పిత్రాది సపిండులకు మూఁడు దినములు దాహము నియతము మూఁడుసంవత్సరములు వెళ్ళినపిమ్మట చూడాకర్మయైనను కాకున్నను ఉపనయనమునకు ముందు మరణముకలిగినేని పిత్రాది సపిండులకు మూఁడుదినము లాశౌచము. దాహము నియతముగ చేయవలయును, ఉదకదానాదికము మంత్రరహితముగ చేయవలయును చూడాకర్మయైనవానికి మంత్రరహితముగ పిండదానము చేయవలెను.

కన్యకకు మూఁడుసంవత్సరములైన పిమ్మట వాగ్దానమగుటకు ముందు మరణము కలిగినేని త్రిపురుషసపిండుల కొకదినము- తల్లిదండ్రిలకు మూఁడుదినములు- దాహోదక దానాదులు మంత్ర రహితముగ జేయవలెను..... ... వాగ్దానానంతరమందు వివాహ మగుటకు ముందు కన్యలు మరణించిరేని భర్తృకుల పితృకులములయందలి సప్త

పురుష సపిండులకును పిత్రాదులకును అందఱకును 3 దినములు- దా హోదక దానాదికమును మంత్రరహితముగ జేయవలయును.

ఉపనయనమైనపిమ్మట మరణించిన పురుషునకు బ్రాహ్మణులలో పదిదినములాశౌచము- క్షత్రియులకు ౧౨ దినము లాసౌచము వైశ్యులకు పదునైదుదినములు- శూద్రులకు ఉపనయనములేదు- స్త్రీశూద్రయోస్తు వివాహస్యోపనయన స్థానాపన్నత్వేన వివాహోత్తర మేవాశౌచాధికారః ॥ స్త్రీశూద్రులకు వివాహ ఉపనయనస్థానము నందుంచబడినదికనుక వివాహానంతరమే పూర్ణాశౌచము- ఈపూర్ణా శౌచము రెండువిధములు- శూద్రాణాం మాసం. సచ్ఛూద్రాణాం మాసార్థం (అనఁగా శూద్రులకు 30 దినములు, సచ్ఛూద్రులకు ౧౫ దినములు) సోదకులకు మూఁడు దినములు, గోత్రజులకు స్నానము వలన శుద్ధి కలుగును.

* పితృగృహమునందు కన్యామృతి. *

వివాహాంతరమందు కన్య పితృగృహమందు మృతిఁ బొందిన యెడల తల్లిదండ్రులకు సోదర భ్రాతలకు 3 దినములు- పిన తండ్రి మొదలగువారి కొకదినము- అట్లుగాక భర్తృగృహమందు మరణము సంభవించినప్పటికిని తల్లిదండ్రులకు 3 దినములు ఆశౌచముతప్పదు.

* మాతాపితృమృతి. *

తల్లిదండ్రులయొక్క మరణమునందు వివాహితులగు పుత్రికలకు పదిదినములవఱకును మూఁడుదినములాశౌచము- దశాహానంతర మందు సంవత్సరము వఱకును పక్షిణ్యాశౌచము- "అత్రైవ అతి క్రాంతాశౌచం బ్రాహ్మణ వచనాద్భవతి నాన్యత్ర"అనఁగా యిక్క డనే అతిక్రాంతాశౌచము బ్రాహ్మణ వచనమువలన కలుగుచున్నది గాని మఱియొక స్థలమునందు లేదని యెఱుఁగవలయును.

♦ భ్రాతృ భగినీల మృతి. ♦

భ్రాతృ భగినీలయొక్క పరస్పరగృహములయందు మరణము కలుగుచుండఁగా పరస్పరమును మూఁడుదినములు, గృహాంతరమందు మరణము కలుగుచుండఁగానే పరస్పరము పక్షిణ్యాశౌచము.

◆ మేనమామమృతి. ◆

మేనమామయొక్క మరణమునందు భగినీపుత్రునకు పక్షిణ్యాశౌచము- ఉపనయనమైన మేనమామయొక్క మరణమునందు మూడు దినములాశౌచము.

◆ మేనమామభార్యామృతి. ◆

మేనమామ భార్యాయొక్క మరణమందు భర్తృభగినీల యొక్క పుత్రులకు పక్షిణ్యాశౌచము.

◆ ఉపనయనమైన మేనల్లునిమృతి. ◆

ఉపనయనమైన భాగినేయునియొక్క మరణమందు మేనమామకును, మాతుల భగినికిని మూఁడుదినములు. అనుపనీతుడగు మేనమామమరణమునందు మేనల్లునికి మాతులభగినికిని పక్షిణ్యాశౌచము.

◆ మాతామహునియొక్క మరణము. ◆

మాతామహునియొక్క మరణమునందు పుత్రికా పుత్రునకు మూఁడుదినము లాశౌచము.

◆ అనుపనీతుఁడగు దౌహిత్రుని మరణము. ◆

అనుపనీతుఁడగు దౌహిత్రుని మరణమునందు మాతామహునకును మాతామహికిని పక్షిణ్యాశౌచము- ఉపవీత దౌహిత్రిమరణమునందు మూఁడుదినములని కొందఱు చెప్పుచున్నారు.

◆ మాతామహియొక్క మరణము. ◆

మాతామహి మరణమందు దౌహిత్రునకు పక్షిణ్యాశౌచము.

◆ భార్యయొక్క తల్లిదండ్రుల మరణము. ◆

భార్యయొక్క తల్లిదండ్రుల మరణమునందు జామాత సన్నిధియందున్నయెడల 3 దినములు- అసన్నిధియందు పక్షిణ్యాశౌచము- గ్రామాంతరమందైనయెడల యొకరాత్రి యాశౌచము.

◆ అల్లుడిమృతి. ◆

అల్లుఁడు మృతుఁడైన అత్తమామలకు స్నానమువలన శుద్ధి కలుగును- ఒక్కదినమాశౌచమని కొందరు చెప్పుచున్నారు.

◆ స్యాలకుడి మృతి. ◆

స్యాలకుఁడు మరణమునుబొందెనేని భగినీభర్తకునొక్కదినము స్యాలకసుత మరణమందు స్నానమువలన శుద్ధికలుగును.

◆ పితృభగినీల మృతి. ◆

తండ్రి తోఁబుట్టువగు నాడుది మరణమునుబొందిన దగుచుండఁగా మేనల్లుడికి పక్షిణికాలమాశౌచము.

◆ పితృమాతృ బాంధవ్యము. ◆

ఆత్మనః పితృష్వస్రు మాతృష్వస్రు మాతులపుత్రాః ఆత్మబాంధవాః । పితుః పితృష్వస్రు మాతృష్వస్రు మాతులపుత్రాః పితృబాంధవాః । మాతుః మాతృష్వస్రు పితృష్వస్రు మాతుల పుత్రాః మాతృబాంధవాః । ఏతే త్రివిధా బాంధవాః ॥ బంధుత్రయే ష్వేతేషు మృతేషు పక్షిణి । పితృష్వసాది కన్యనా మూఢానాం మరణే ఏకాహః । దత్తక మృతౌతు పూర్వాపరపిత్రో స్త్రిరాత్రం । సపిండానా మేకాహః ॥

తా॥ పితృష్వస్రు మాతృష్వస్రు మాతులపుత్రులు ఆత్మబంధువులు- తండ్రియొక్క పితృష్వస్రు మాతృష్వస్రు మాతుల పుత్రులు పితృబంధువులు- తల్లియొక్క మాతృష్వస్రు పితృష్వస్రు మాతుల పుత్రులు మాతృబంధువులు- ఈ మూఁడువిధములగు బంధువులును మరణమును బొందినప్పుడు పక్షిణ్యాశౌచము. పితృష్వసాదుల యొక్క కన్యకలు వివాహమైన పిమ్మట మరణమునుబొందిరేని యొక దినమాశౌచము దత్తకునిమరణమునందు పూర్వాపరులగు తలిదండ్రులకు మూఁడుదినము లాశౌచం. సపిండుల కొక్కదినము.

◆ జనక తలిదండ్రుల మరణము. ◆

పూర్వాపరులగు తల్లి దండ్రులయొక్క మరణమునందు దత్తకునకు మూఁడుదినము లాశౌచము. దత్తకునియొక్క పుత్రపౌత్రాదుల మరణమందును, జననమందును సపిండుల కొకదినము.

◆ దత్తకుడి మృతి. ◆

దత్తత జఱిగిన తరువాత మరణముబొందెనేని దత్తతవంశము నందు సపిండులకు వారివారి వర్ణాచార ప్రకారము పూర్ణాశౌచము.

♦ ఆచార్యమరణము. ♦

ఆచార్య మరణమునందు శిష్యునకు 3 దినములు, తత్పుత్రపత్నులయొక్క మృతియందొకదినము- ఉపనయనమును జేసి వేదమును జెప్పినవాఁడు ఆచార్యుఁడనఁబడును. వేదమునందు కొంత భాగమును జెప్పినవాఁడు ఉపాధ్యాయుఁ డనఁబడును. అట్టి యుపాధ్యాయుని మరణమునందు శిష్యున కొకదిన మాశౌచము. ఉపవీతుఁడయిన శిష్యుని యొక్క మరణమందు గురువునకు మూఁడు దినములాశౌచము పరులచేత నుపనీతుఁడగు శిష్యునియొక్క మరణమునందొకదిన మాశౌచము. ఏకగ్రామవాసులును, అనూచానశ్రోత్రియులును నయిన సహాధ్యాయులయొక్క మృతియందొక దినము సాంగవేదాభ్యాసియు అనూచానుఁడనఁ బడును. వేద మాత్రాధ్యాయి శ్రోత్రియుఁడనఁబడును. అధ్యయమనఁగా అర్థజ్ఞాన సహితముగ వేదమును జదువుట యని గ్రహింపవలయును

వానప్రస్థులు, యతులు మరణమును బొందిరేని సపిండులకు స్నానసముమాత్రము.

♦ అతిక్రాంతాశౌచము. ♦

అతిక్రాంతాశౌచములో జననము అతిక్రాంతమయ్యెనేని అతిక్రాంతాశౌచములేదు- తండ్రికిస్నానముమాత్రము- మరణాశౌచమునందయితే అనుపనీత మరణాదినిమిత్తక త్రిరాత్రాదుల యందును భగినీమాతులాది మరణనిమిత్తక త్రిరాత్రాదులయందును అతిక్రాంతాశౌచములేదు. మఱియుమనిన, అతిక్రాంతాశౌచము దశాహాదిమృతాశౌచ విషయమేయని గ్రహింపవలయును.

✱ దశాహమధ్యంబున శ్రవణము. ✱

జనన మరణములు పదిదినములలోపలఁ దెలిసెనేని పుత్రాదులకందఱకును మిగిలిన దినములచేతనే సమాప్తియగును.

✱ మూఁడుదినములలోపల. ✱

మొదటి మూఁడుదినములలోపల సమానోదక మరణము తెలియబడెనేని సమానోదకులకు మిగిలిన దినములచేతనే శుద్ధికల్గును. త్రిరాత్రముల నతిక్రమించి పదిదినములలోపల తెలియఁ బడినప్పటికిని

ఆశౌచము లేదనియును, మఱియేమనిన- స్నానమాత్రముచేతనే శుద్ధి కలుగును. ఈ నియమమే మాతులాది త్రిరాత్రుల యందుఁగూడ తెలియవలయును

* మాతాపితృమరణము. *

తల్లిదండ్రులయొక్క మరణము దూరదేశము నందైనప్పటికిని సంవత్సరకాలముకూడ అతిక్రమించినప్పటికిని విన్నదిమొదలు పుత్రునకు పదిదినములు- ఇది బ్రాహ్మణవిషయము. తక్కినవారు వారివారి వర్ణాచారము ననుసరించి పూర్ణాశౌచము పట్టవలయును- స్త్రీ పురుషులయొక్క పరస్పరమునందు పరస్పరమును, దేశాంతరమందు సంవత్సరాంతమైనను పూర్ణముగ పదిదినములాశౌచము. సవతులకు పరస్పరమరణమందు పరస్పరంబును, దేశకాలంబుల నపేక్షింపకయే పదిదినంబులాశౌచము పూర్ణముగ నుండును. సాపత్న్య మాతృ మరణమందు సంవత్సరాంత మందుగూడ దేశాంతర మైనప్పటికిని 3 దినములు.

♦ ఔరసపుత్రమరణము ♦

ఔరస పుత్రుని మరణము సంవత్సరానంతరమందుఁ దెలిసినను తల్లిదండ్రులకు మూఁడుదినము లాశౌచము.

* పదిదినములుగడచినపిమ్మట. *

పదిదినములు గడచినపిమ్మట బదునొకండవదినము మొదలుకొని మూఁడు మాసములవఱకును దశరాత్రాశౌచముకలవారి మరణమందు మూఁడుదినములు. ఆఱు మాసముల వఱకును పక్షిణ్యాశౌచము. తొమ్మిది మాసములవఱకును ఒకదినమాశౌచము. అటు పిమ్మట స్నానమాత్రమని వృద్ధవసిష్ఠుఁడు చెప్పెను. మూఁడు పక్షముల వఱకును మూఁడు దినములనియును, ఆఱు మాసములవఱకును పక్షిణియనియును- సంవత్సరము వఱకొక దినమనియును- అనంతరమందు స్నానమాత్రమనియును 'పరాశర మాధవీయమను గ్రంథమందు దేవలుఁడు వచించె. ఇక్కడ నిది యాపద్విషయమునుగాఁ దలఁచి వ్యవస్థను దెలిసికొనవలెను.

* జ్ఞాతి మరణము. *

పదిదినములు గడచిన పిమ్మట దేశాంతరమందలి జ్ఞాతి మరణము తెలియఁబడినదగుచు నుండఁగా మూఁడు పక్షములవఱకును మూఁడుదినములు, అదిమొదలుకొని యాఱుమాసములవఱకును యొక దినము, అది మొదలుకొని సంవత్సరమువఱకును పగలు మృతవార్త వినఁబడేనేని ఆపగలంతయును, ఆరాత్రి వినఁబడెనేని రాత్రియంతయు ఆశౌచమని యెఱుంగవలయును సంవత్సరానంతరమందు స్నానంబువలన శుద్ధికలుగును. ఈ అతిక్రాంతాశౌచమంతయును సర్వవర్ణ సాధారణమని యెఱుంగవలయును. ఈవిషయములో దేశాంతరమందలి జ్ఞాతి మరణము తెలియఁబడినదగుచుండఁగా స్నానంబువలననే శుద్ధియని కొందఱు చెప్పుచున్నారు. ఆ మాధవో దాహృత విష్ణుస్మృతి తెలియకపోయిన దోషముచేత యిట్లు చెప్పఁబడెనని యెఱుంగవలయును. బ్రాహ్మణునకు దేశాంతరము ౨౦ యోజనముల అంతరము కలదనియు, క్షత్రియునకు ఇఱువదినాలుగు యోజనంబుల అంతరము కలదనియు, వైశ్య- శూద్రులకు ముప్పది యోజనముల యంతరంబు కలదనియు, సచ్ఛూద్రునకు అఱువదియోజనముల యంతరము కలదనియును తెలియవలయును. పక్షాంతరములు యిప్పుడు చెప్పఁబడిన పక్షంబుల ననుసరించి తెలిసికొనవలయును. ఇక్కడ నీవిధముగా నిష్కర్షను జేసికొనవలయును ఎట్లనిన- ఏవచనములు ఏకగోత్రవిషయక జననమరణాతిక్రాంతాశౌచ విషయంబులలో దానిని భార్యాభర్తల నిఱువురచేతను సమానంబుగా అనుష్ఠింపఁదగినవని యెఱుంగవలయును. ఏవచనంబులు భగినీ మాతులాది భిన్నగోత్రాశౌచ విషయంబుతో ఆ వచనములయందు భార్యా భర్తల మధ్యయందు యేసంబంధముకలదో ఆసంబంధముచేతనే అనుష్ఠింపవలసిన దనియును- పూర్వ సంబంధముచేతను కాదనియును తెలియవలయును.

* ఆ శౌ చ సం పా త ము. *

ఆశౌచ సంపాతము కలుగుచుండఁగా చేయఁదగిన విషయము తెలుపఁబడుచున్నది. ఎట్లనిన- దశాహాశౌచ మధ్యమందు పది

దినంబు లాచరింపఁదగిన యాశౌచముగాని, అంతకుతక్కువదినంబుల చేత నాచరింపఁదగిన యాశౌచముగాని సంప్రాప్తమయ్యేనేని మొదటి దానిచేతనే పరిశుద్ధి. తక్కిన యాశౌచంబుల నవలంబింప నక్కఱ లేదని తెలియవలయును. పదిదినముల పురుడు వచ్చియుండఁగా వేఱొక పదిదినంబుల పురుడుగాని, దానికి తక్కువ పురుడుగాని వచ్చెనేని మొదటి పురుడుచేతనే శుద్ధియగును. పురుడు వచ్చియుండఁగా పదిదినంబులకు తక్కువ మృతాశౌచంబుగాని, దశాహ మృతాశౌచంబుగాని వచ్చెనేని మృతాశౌచంబునే అవలంబింపవలెను. ఆ విషయములో సూతకము అనఁగా పురుడు మిగిలియున్నను మృతాశౌచము చేతనే పరిసమాప్తియగునని యెఱుఁగవలయును. మూఁడు దినముల చేత పరిసమాప్తిని బొందింపఁదగిన మృతాశౌచమైనను, జననాశౌచమైనను వచ్చియుండఁగా పదిదినంబులచేత పరిసమాప్తిని బొందదగిన మృతాశౌచమైనను, జననాశౌచమైనను సంప్రాప్త మయ్యేనేని పూర్వాశౌచముచేత పరిశుద్ధి కానేరదని యెఱుఁగవలయును. మృతాశౌచమునందు సమ న్యూనమగు జననాశౌచము సంప్రాప్తమయ్యేనేని పూర్వాశౌచంబుచేతనే పరిశుద్ధికలుగునని యెఱుఁగవలయును.

పురుడు అధికమైనను మృతాసౌచముచేతనే శుద్ధియని శుద్ధి వివేకకారుఁడు చెప్పెనని యెఱుంగవలయును పూర్వాసౌచమధ్యమందు పుట్టినప్పటికి పూర్వాసౌచానంతరమందు తెలియఁబడెనేని యుత్తరకాలపుదానినే యాచరింపవలయును. పదిదినంబు లాచరింపదగిన యాసౌచంబును అవలంబించి యుండఁగా పదియవదినము యొక్క రాత్రియందు పదిదినంబు లాచరింపఁదగిన యాసౌచము సంప్రాప్తమయ్యేనేని తొలుతటి పదిదినంబులుకాక రెండుదినములు ఆ సౌచంబును అవలబింపవలయును. ఆ రాత్రియును, పరదినమును అని యెఱుంగవలెను.

పదియవదినంబు యొక్క రాత్రియందలి నాల్గవ యామమందు పదిదినంబులుగల యాసౌచము సంప్రాప్త మయ్యేనేని అప్పుడు అది మొదలుకొని మూఁడుదినములు ఆసౌచముగలవాఁడగును. మూడు దినములు అట్లుగాక ఒకటి రెండుదినములు అవలంబింపఁబడిన యా

శౌచములోపల యిట్టి యాశౌచమే సంప్రాప్తమైనప్పుడు రాత్రిమాన ము మిగిలియుండెనేని పూర్వాసౌచంబుచేతనే పరిశుద్ధియగుననియును ద్వ్యహాద్యాసౌచమును అవలంబింప నక్కరలేదనియును తెలియవల యును. రెండుమూఁడు దినంబులు అవలంబింపఁదగిన యాసౌచ మధ్యయందు ఆసౌచాంతరము తటస్థించెనేని అధికాసౌచమునకు పూర్వాసౌచంబుచేత శుద్ధిలేదని యెఱుంగవలయును. సమన్యూన ములయందు పూర్వాసౌచముచేతనే శుద్ధియని యెఱుంగవలయును. సపిండాసౌచంబుచేత మాతృ పితృ భ్రాతృలకు ఆసౌచంబు తొలగి పోదని యెఱుంగవలయును. మాతాసౌచమధ్యమందు పితాసౌ చమధ్యమందు పితాసౌచము సంప్రాప్తమయ్యెనేని పూర్వాశౌచము చేతనే శుద్ధియని యెరుంగవలయును. తండ్రికి (లేక) తండ్రియొక్క యాసౌచముచేతనే శుద్ధియని కొందఱందురు. వానియొక్క శేష పదమునకు పూర్ణ పరత్వంబు లాక్షణికార్థమని యెఱుఁగవలయును. పితాసౌచమధ్యమందు మాతృమరణము సంప్రాప్తమయ్యెనేని పితా శౌచము సమాప్తినిబొందించి పక్షిణీకాల మధికముగ నాసౌచమునవ లంబింప వలసినదని యెరుఁగవలయును. ఇది పదిదినముల పిమ్మట నాచరింపఁదగినదని యెరుఁగవలయును పదియవ రాత్రి యందలి నాల్గవ యామమునందు మాతృమరణము సంప్రాప్తమయ్యెనేని రెండు దినములయినను, మూఁడుదినములయినను ఆసౌచము నవలంబింపవల యునేగాని పక్షిణీకాలముకాదని యెఱుంగవలయును. తల్లికి తండ్రి తోఁగూడ అన్వారోహణము కలిగినయెడల పక్షిణీకాలముకూడ అధిక ముగ నాసౌచము లేదనియును, పూర్వాసౌచముచేతనే శుద్ధియనియు దెలియవలెను

* సూతకమునందు *

సూతకమునందు మృతాసౌచము సంప్రాప్త మగుచుండఁగా పిండదానమందు ప్రతిబంధములేదని యెరుంగవలయును. మృతా సౌచమందు పురుడు సంప్రాప్తమయ్యెనేని జాతకర్మాదికమును అప్పు డైనను ఆసౌచాంతమందైనను చేయవలసినదని తెలియవలెను. తల్లికి ఆచరింపఁదగిన యధికాసౌచములోపల తండ్రికి పదునొకండవ దినము

నందు చేయవలసిన వృషోత్సర్జనాది శ్రాద్ధమును, ఆద్యాది షోడశ శ్రాద్ధములను జేసియే తీరవలెను.

శవస్పర్శము.

శవస్పర్శము పగలు అయ్యేనేని నక్షత్రదర్శనమైనపిమ్మటశుద్ధి యనియును, రాత్రియందయ్యేనేని సూర్యదర్శనమైన పిమ్మట శుద్ధి యనియును తెలియవలయును ఆశౌచాన్న భక్షణమును ఆశౌచ గృహవాసము నెంతకాలముకలిగియుండునో అంతవఱకును ఆశౌచము కలిగియుండునని తెలియవలయును.

ధర్మార్థము.

ధర్మార్థముగ అనాథ సవర్ణ శవమును వహించినను, అపరక్రియలను జేసినను, అగ్నిదానము చేసినను అనంతఫలము కలుగునని ప్రాణయామాగ్ని స్పర్శములచేతనే శుద్ధికలుగును.

ఆశౌచధర్మశాస్త్రం సమాప్తమ్.

♦♦♦ పైతృమేధికకారికలు. ♦♦♦

అత్రాదౌ శ్రాద్ధకాలే కార్యకార్యాణి

♦ శ్రాద్ధదినే గృహాలంకారనిషేధః *

యల్లాజీయే॥ శ్లో॥ గోమయేనో పలేపంచ సర్వశ్రాద్ధే ప్రకీర్తితమ్। గృహాలంకరణం నాస్తి ఇతి శాతాతపోబ్రవీత్ ॥౧॥

తా॥ సమస్తశ్రాద్ధదినంబులయందును గోమయంబుచే భూమి నలుకవలెనుగాని ముగ్గులు మొదలగునవి పెట్టఁగూడదని శాతాతపుఁడు చెప్పెను.

♦ అథ ఉష్ణవారినిషేధః ♦

శ్లో॥ మృతేజన్మని సంక్రాంతౌ శ్రాద్ధే జన్మదినేతథా। అస్పృశ్య స్పర్శనేచైవ న స్నాయా దుష్ణవారిణా। స గోహత్యా కృతం పాపం ప్రాప్నోత్యేవ నసంశయః ॥౨॥

తా॥ మరణాశౌచమునందును, జాతాశౌచమునందును, సంక్రమణదినమందును, శ్రాద్ధదినమందును, జన్మదినమందును, తాకఁగూడనివస్తువులు తాకినప్పుడును వేడినీళ్ళస్నానము జేయఁగూడదు. అట్లు చేసినవాఁడు గోహత్యఁ జేసినంత పాపమును బొందును.

♦ అథ దేవతార్చన నిషేధః ♦

శ్లో॥ దానాధ్యయన దేవార్చా ఉపహోమ వ్రతాదికం । న కుర్యాచ్ఛ్రాద్ధ దివసే ప్రాగ్విప్రాణాం విసర్జనాత్ ॥3॥

తా॥ శ్రాద్ధదినమందు భోక్తలు భుజింపక పూర్వము దానము అధ్యయన, దేవతాపూజ, ఉపహోమ వ్రతములు చేయఁగూడదు.

♦ అథ ఆచమన కాలాః ♦

శ్లో॥ ఆదావంతేచ పాద్యేచ విష్టరేచ విశేషతః । ఉచ్ఛిష్టే పిండదానేచ షట్సుచాచమనం స్మృతమ్ ॥౪॥

తా॥ ప్రారంభమందును, అంతమందును, పాదప్రక్షాళన మందును ఆసనమిచ్చినప్పుడును, ఉచ్ఛిష్టాన్న విసర్జనమందును, పిండప్రదానమందును ఈ ఆరుసమయములందును ఆచమనము జేయవలెను.

♦ ఆశ్వలాయనానాం గోత్రాద్యుచ్చారణ క్రమః. ♦

శ్లో॥ సపిండీకరణాత్పూర్వ మాశ్వలాయన శాఖినాం। గోత్రం బ్రూయాత్ప్రథమతః పశ్చాన్నామాదికం వదేత్ ॥౫॥

తా॥ ఆశ్వలాయనశాఖవారు సపిండీకరణము చేయక పూర్వం ముందుగా గోత్రమునుజెప్పి పిమ్మట పేరు చెప్పవలయును.

♦ అథ విష్ణ్వర్చన విధిః. ♦

దక్షః॥ శ్లో॥ యత్కించిత్పార్వణం శ్రాద్ధం తత్ర సర్వత్రచ ద్విజే । పూజయేద్విష్ణుమిత్యేవమితి ప్రాహపితామహః ॥౬॥

తా॥ పార్వణయుక్తమైన యే శ్రాద్ధమును జేసినను బ్రాహ్మణునియందు విష్ణుమూర్తి నావాహనముఁజేసి పూజింప వలయునని బ్రహ్మ చెప్పెను

భారతే॥ శ్లో॥ యచ్ఛ్రాద్ధం పార్వణం ప్రోక్తం తచ్ఛ్రాద్ధం వైష్ణవంవినా। కృతం నశ్యతి కౌంతేయ పతితే నేక్షితంయథా ॥౭॥

తా॥ ఏశ్రాద్ధము పార్వణ సహితముగా నాచరింపఁబడునో అట్టి శ్రాద్ధము విష్ణు దైవత్యము లేకుండ చేసినయెడల వర్ణభ్రష్టునిచే జూడఁబడిన శ్రాద్ధవలెనేచెడిపోవునని భారతమందుఁ జెప్పఁబడెను.

శ్లో॥ దర్శే మహాలయే తీర్థే సపిండీకరణేతథా। వ్యర్థంభవతి తచ్ఛ్రాద్ధం వాసుదేవం వినాకృతమ్ ॥౮॥

తా॥ దర్శశ్రాద్ధము, మహాలయము, తీర్థశ్రాద్ధము, సపిండీకరణము ఈ శ్రాద్ధములయందు విష్ణుస్థానము లేకుండా చేసినయెడల ఆశ్రాద్ధములు వ్యర్థమగును.

♦ పాదప్రక్షాళనే కర్తృః పశ్చిమాభిముఖత్వ నియమః. ♦

వ్యాసః॥ శ్లో॥ ప్రాతఃకాలేచ మధ్యాహ్నే సాయాహ్నే నిశి సంధ్యయోః । పశ్చిమాభిముఖశ్రాద్ధే విప్రపాదాభిషేచనమ్ ॥౯॥

తా॥ శ్రాద్ధదినమందు ప్రాతఃకాలమునందు గాని, మధ్యాహ్నమునందుగాని, సాయంకాలమందుగాని, రాత్రియందుగాని సంధ్యాకాలమందుగాని బ్రాహ్మణుల పాదప్రక్షాళనము పశ్చిమ ముఖముగా కూర్చుండి చేయవలయును అని వ్యాసుఁడు చెప్పెను.

♦ పాదప్రక్షాళనే కర్తృభోక్తృ ఉపవేశనవిధిః. ♦

యల్లాజీయే । శ్లో॥ విప్రప్రక్షాళనకాలేతు దాతాభోక్తా ద్విజోత్తమః । సుఖాసీనో భవేచ్ఛ్రాద్ధే త్వన్యథా నరకం వ్రజేత్ ॥౧౦॥

తా॥ శ్రాద్ధంబునందు, పాదప్రక్షాళనము జేయునప్పుడు కర్తయు భోక్తయు కూర్చుండవలయును. లేనియెడలనరకమునుబొందును.

♦ భోక్తృ రాశౌచమ్ ♦

వా॥ భోక్తుస్తృతీయ నిమంత్రణ ప్రభృత్యాశౌచాభావః । తత్పూర్వమాగతం చేత్ ఆశౌచ మస్త్యేవ ॥౧౧॥

తా॥ భోక్తకు మూఁడవపర్యాయము నిమంత్రణమైనది మొదలాశౌచములేదు. అంతకుపూర్వము వచ్చినయెడల ఆశౌచముండును.

♦ కర్తు రాశౌచమ్. ♦

వా॥ కర్తుస్తు ప్రారంభానంతర మాశౌచాభావః। తత్పూర్వం చేదాశౌచమస్త్యేవ ॥౧౨॥

తా॥ కర్తకు ప్రారంభముమొదలు ఆశౌచములేదు. ప్రారంభించకపూర్వము వచ్చినయెడల ఆశౌచముకలదు.

♦ ప్రారంభ వివరణమ్. ♦

వా॥ పాకసమాప్తిః ప్రారంభ ఇత్యేకః పక్షః । సంకల్పో ప్రారంభ ఇత్యేకఃపక్షః । పాకప్రోక్షణమారంభ ఇత్యేకఃపక్షః । తృతీయ నిమంత్రణ ఇత్యేకఃపక్షః ॥ ఏతేషు పాకపరిసమాప్తిపక్షః । ఆపద్విష

యే, అశక్తవిషయశ్చ । ఇతరేషు పక్షేషు తత్తద్దేశ శిష్టాచారోను
వర్తనీయః ॥ ఏతేషు చతుర్షు పక్షేషు ఆశౌచసంప్రాప్తే కర్తా సద్యః
స్నాత్వా స్వయమేవ శ్రాద్ధం కుర్యాత్ । పక్వాన్నమన్యేన ఆశౌచ
రహితేన పరివేషయేత్ । భోజనపాత్రస్థ మన్నం భోక్తా ప్రోక్షేత్ ।
కర్తా తద్భోజనపాత్ర మస్పృశన్నేవ అన్నత్యాగం కుర్యాత్ ॥౧౩॥

తా॥ వంటచేయుట పూర్తియగుట ప్రారంభమని యొక పక్షము సంకల్పముచేయుట ప్రారంభమని యొకపక్షము, వంటపదార్థము మీాద ప్రోక్షించుట ఆరంభమని యొకపక్షము, మూఁడవపర్యాయం నిమంత్రణముచేయుట ప్రారంభమని యొక పక్షము. ఈ నాలుగు విధములలో వంటచేయుట పూర్తియగుటయే ప్రారంభమనునది యాపత్తు సంభవించినప్పుడును శక్తిలేనప్పుడు చెప్పఁ తగినది మిగిలిన విధములలో ఆయా దేశములలో శిష్టులయాచారప్రకారముగా నాచరించవలయును. ఈనాలుగు పక్షములయందును ఆశౌచమురాగానే కర్త తత్కాలమందే స్నానముజేసి తానే శ్రాద్ధము పెట్టవలయును. అప్పుడు ఆశౌచములేని మఱియొకనిచే పదార్థమును వడ్డించునట్లు చేయవలెను. పిమ్మట భోక్తయే పదార్థమును ప్రోక్షించవలయును. కర్త భోక్తయొక్క భోజనపాత్రమును స్పృశింపకుండా శ్రాద్ధము నంతయు చేయవలయును.

♦ జానునిక్షేపవిధిః.

యల్లాజీయే॥ శ్లో॥ నిక్షిప్య దక్షిణంజాను దేవాన్ పరిచరే
ద్బుధః । భూమౌ తథాపరంజాను పితౄన్ పరిచరేత్సదా ॥౧౪॥

తా॥ తెలిపినట్టివాఁడు దేవతాపూజఁ జేయునప్పుడు కుడిమోకాలును, పితృపూజఁ జేయునప్పుడు యెడమ మోకాలును భూమియందు ఆనించవలయును.

♦ ఘృతపాత్రనిధానమ్. ♦

శ్లో॥ సూపేవా పరమాన్నేవా ఘృతపాత్రం న నిక్షిపేత్ ।
తద్భోజ్యమాహారం ప్రాహుర్నదాతుస్స్వర్గలౌకికమ్ ॥

తా॥ నేతిదోన్నెను పప్పుయందును, పరమాన్నమునందు నుం చగూడదు. అట్లు చేసినయెడల ఆభోజనము రాక్షసభోజనమనియు, శ్రాద్ధకారకు సుకృతములేదనియు చెప్పిరి.

♦ చిత్రగుప్తబలినిషేధః. ♦

శ్లో॥ దత్తేవాప్య ధవాదత్తే భూమావోనిక్షిపేద్బలిం । తద న్నం విఫలం యాంతి నిరాశాః పితరోగతాః ॥

తా॥ త్యాగము చెప్పకపూర్వమునందుగాని, చెప్పిన పిమ్మట గాని భూమియందు చిత్రగుప్తబలినుంచినయెడల ఆయన్నము వ్యర్థ మగుచున్నది. పితృదేవతలు ఆశనువదలుకొని తిరిగిపోవుచున్నారు అనఁగా శ్రాద్ధమునందు చిత్రగుప్తబలిని విడువవలయును.

♦ సువాసినీభోజనవిధిః. ♦

యల్లాజీయం॥ శ్లో॥ సువాసిన్యాం మృతాయాంతు బ్రాహ్మణై స్సహ భోజనే । సువాసినీం తతః పశ్చాదనుంత్రిత మాధాన్చయేత్ ॥

తా॥ ముత్తైదువ మృతినొందినయెడల బ్రాహ్మణులతోఁగూడ ముత్తైదువకు భోజనము పెట్టవలయును. మంత్రవిధ్యుక్తముగా ముత్తైదులను పూజించనక్కఱలేదు.

♦ అధిశ్రవణవిధిః. ♦

శ్లో॥ అధిశ్రవణ హీనంతు శ్రాద్ధం కుర్వీత మూఢధీః । తద న్నం మాంసతుల్యంచ తద్ఘృతం సురయాసమమ్ ॥

తా॥ ఏ మూఢుఁడైనను అధిశ్రవణము లేకుండా శ్రాద్ధము న్నాచరించినయెడల ఆ యన్నము మాంసముతో సమానమనియు నెయ్యి కల్లుతో సమానమనియు చెప్పఁబడెను.

♦ పితృసూక్తనిషేధః. ♦

శ్లో॥ షోడశే మాసికేచైవ తీర్థేచైవ సపిండినే । నిత్యశ్రాద్ధోద కుంభేచ పితృసూక్తాని వర్జయేత్ ॥

తా॥ షోడశమునందును, మాసికమునందును, తీర్థశ్రాద్ధము నందును, సపిండీకరణమునందును, నిత్యశ్రాద్ధములందును, ఉదకుంభ శ్రాద్ధమునందును పితృసూక్తములను విడువవలయును.

♦ పిండదూషణే. ♦

యల్లాజీయే॥ శ్లో॥ మార్జాల మూషికస్పర్శే పిండేచ ద్విదళీ కృతే। పునశ్శ్రాద్ధం విధాతవ్యం తేనపాకేన తత్క్షణాత్ ॥ వాక్యం ॥ పునశ్శ్రాద్ధం నామ పునః పిండదానమిత్యర్థః ॥

తా॥ పిండములను పిల్లి యెలుక మొదలగునవి ముట్టుకొన్నను పిండము విడిపోయినను తిరిగి శ్రాద్ధము జేయవలయును. అనఁగా తిరిగి పిండములను జేయవలయును.

♦ కర్తుః శ్రాద్ధ శేషాన్న భోజనవిధిః ♦

శ్లో॥ ప్రదక్షిణమనువ్రజ్య భుంజీత పితృసేవితమ్॥ మాధవీయే॥ శ్లో॥ శ్రాద్ధం కృత్వాతు యో విప్రో సభుంజైతు కదాచన। దేవాహవ్యం నగృహ్ణాంతి కవ్యంతు పితరస్తథా ॥

తా॥ బ్రాహ్మణులకు ప్రదక్షిణముజేసి వారిని పంపించి శ్రాద్ధశేషాన్నమును కర్త భుజించవలయును. ఏ బ్రాహ్మణుఁడైనను శ్రాద్ధమునాచరించి పితృశేషమును భుజింపకుండా విడిచెనేని దేవతలు హవ్యమును గ్రహింపరు. పితృదేవతలు కవ్యమును గ్రహింపరు. అని మాధవీయమునందు జెప్పఁబడెను.

♦ ఉపవాసే శ్రాద్ధ శేషాన్న భోజననిషేధః ♦

నిర్ణయసింధౌ॥ శ్లో॥ ఉపవాసో యదానిత్య శ్శ్రాద్ధం నైమిత్తకం భవేత్। ఉపవాసం తదాకుర్యా దాఘ్రాయ పితృసేవితమ్ ॥

తా॥ నియతముగా తా నుపవాసము చేయుదినమందు శ్రాద్ధము సంభవించినయెడల శ్రాద్ధమాచరించి కణమునాఘ్రాణించి పిమ్మట నుపవాసము చేయవలయునని నిర్ణయసింధువునందు జెప్పఁబడెను.

♦ భిన్నగోత్రాణాం పితృశేషాన్నభోజన నిషేధః. ♦

శ్లో॥ పిత్రాదీనాం తథాన్యేషాం శ్రాద్ధ శేషాన్న భోజనం। వ్రతినాం విధవానాంచ యతీనాంచ నిగర్హితమ్ ॥ అన్యే భిన్న గోత్రియాః వ్రతినో బ్రహ్మచారిణః ॥ సగోత్రాణాం పితృశేష భోజనానుమతిః ॥

తా॥ ఇతర గోత్రికుల శ్రాద్ధశేషాన్నమును భుజించుట బ్రహ్మచారులకు, విధవలకు, యతీశ్వరులకు నిందితమైనది.

శ్లో॥ శ్రాద్ధావశిష్టభోక్తార స్తేవైనిరయ గామినః । సగోత్రాణాం సకుల్యానాం జ్ఞాతీనాంచ నదోషకృత్ ॥ అన్యగోత్రాణాంక్వచి త్పితృశేష భోజనానుమతిః ॥

తా॥ శ్రాద్ధశేషాన్నమును భుజించినవారు నరకమును బొందుదురు సగోత్రులకు, సకుల్యులకు, జ్ఞాతులకుమాత్రం నిషేధములేదు.

శ్లో॥ శ్వశురస్య గురోర్వాపి మాతులస్య మహాత్మనః । జ్యేష్ఠభ్రాతృశ్చ పుత్రస్య బ్రహ్మనిష్ఠస్య యోగినః । ఏతేషాం శ్రాద్ధశేషాన్నం భుక్త్వా దోషో నవిద్యతే ॥

తా॥ మామ, గురువు, మేనమామ, జ్యేష్ఠుఁడు, అన్న, కుమారుఁడు, బ్రహ్మజ్ఞాని, యోగీశ్వరుఁడు యీ మొదలగు వారియొక్క పితృశేషమును భుజించినను దోషములేదు.

♦ శూద్రస్య పితృ శేషాన్న దాన నిషేధః. ♦

యల్లాజీయే॥ శ్లో॥ నశూద్రం భోజయేత్తస్మిన్ గృహే యత్నేన తద్దినే । శ్రాద్ధశేషం నశూద్రాయ దదాతిచ బలేష్వపి ॥ శూద్రంతు భోజయేత్వాయో దద్యాచ్ఛ్రాద్ధేషుమానవః । శ్రాద్ధనిష్పీడితాయాంతి శ్రాద్ధం దేవాచ తత్క్షణాత్ ॥

తా॥ శ్రాద్ధదినమందు శ్రాద్ధమాచరింపఁబోవు గృహామునందు శూద్రునకు భోజనము పెట్టఁగూడదు. పితృశేషమును శూద్రునకు పెట్టఁగూడదు. మఱి యెచ్చోటనయినను తానుముందుగా శూద్రునకు భోజనము పెట్టఁగూడదు. ఇందుకు భిన్నముగా నాచరించినయెడల శ్రాద్ధము భంగమైనదానినిగా నెంచి శ్రాద్ధదేవతలు తత్క్షణమునందే వెళ్ళిపోవుదురు.

♦ ఆశౌచమధ్యే ప్రాప్త ప్రత్యాబ్దికస్య తదనంతరం శూన్యతిథౌ నిషేధః.

వసిష్ఠః శ్లో॥ ఆశౌచమధ్యే పిత్రోశ్చ భవేన్మృతతిథిస్తదా । ఆతిథిం వర్జయిత్వాంతే ప్రత్యబ్దం కారయేత్సుతః ॥

తా॥ తల్లిదండ్రుల మృతతిథులు ఆశౌచాక్రాంతములైనప్పుడు శూన్యతిథియందు శుద్ధియగునేని యాదినమువిడిచి మఱునాడు పెట్టవలయును- అని వసిష్ఠుఁడు జెప్పెను.

దక్షః॥ శ్లో॥ ఆశౌచమధ్యే పిత్రోశ్చ యథామృతతిథిర్భవేత్। ఆశౌచాంతే శూన్యతిథౌ నకుర్వంతి తిథిం బుధాః ॥

తా॥ ఆశౌచ నడుమ తల్లిదండ్రుల మృతదినంబులు సంభవించినయెడల శుద్ధిదినము శూన్యతిథియగునేని యాదినంబున శ్రాద్ధము నుతెలిసినవారు విసర్జింతురని దక్షుఁడు చెప్పెను

♦ శూన్యతిథ్యనంతరదినేకర్తవ్యత్వవిధిః ♦

శ్లో॥ శూన్యతిథ్యా ముపోష్యైవ శ్రాద్ధం కుర్యాత్పరేహని। కృత్వా సమ్యగ్విధానేన బంధుభిస్సహ భోజయేత్ ॥

తా॥ ఆశౌచ శుద్ధిదినము శూన్యతిథి యగునేని యాదినంబున నుపవాసముండి మఱుసటిదినంబున యథావిధిగా శ్రాద్ధము నాచరించి బంధువులతోఁగూడ భుజింపఁదగును.

♦ సూతకాంతరితశ్రాద్ధనిర్ణయః. ♦

శ్లో॥ శుచిభూతే నదాతవ్యా యాతిథి ప్రతి పద్యతే । సాతిథిస్తస్య కర్తవ్య నచాన్యాంవైకదాచన ॥ ఇతి ఋష్యశృంగః ॥

తా॥ జాతాశౌచ మృతాశౌచ దినములలో ఆబ్దికము సంభవించినయెడల శుద్ధిదినమునందు ఆబ్దికము పెట్టవలయునుగాని మఱియొక దినమునందు పెట్టఁగూడదని ఋష్యశృంగుఁడు చెప్పెను. దేశాచారము సర్వత్రా యిట్లే జఱుగుచుండెను.

♦ సంవత్సరవిమోకశ్రాద్ధవిధిః. ♦

శ్లో॥ వత్సరాంతే విమోకాఖ్యం శ్రాద్ధం పార్వణవద్భవేత్। మృతస్య తృప్తయే కార్యం యద్యాకాశ దినేపిహ ॥ (ఆకాశ దినం నామ శూన్యతిథిః)

తా॥ మృతినొందినవాని తృప్తినిమిత్తమై సంవత్సరాంతమందు శూన్యతిథి యైనప్పటికిని సంవత్సరవిమోకమును పార్వణసహితముగా యథావిధిగా నాచరించవలయును.

శ్లో॥ అబ్దస్యాంతే విమోకాఖ్యం శ్రాద్ధం ప్రథమవత్సరే। కుర్యాత్పార్వణ వచ్చైవ శ్రాద్ధహీన తిథౌ యది ॥ శ్రాద్ధహీన తిథి శ్శూన్యతిథిః ॥

తా॥ సంవత్సరాంతమునందు సంవత్సరవిమోకమును, శ్రాద్ధమును- పిమ్మట వత్సరారంభమునందు ప్రథమాబ్దికమును, శూన్యతిథి సంభవించినప్పటికిని పార్వణసహితముగా శ్రాద్ధమును యథావిధిగా నాచరింపవలయును.

శ్లో॥ మృతస్యవత్సరాంతేతు యదిశూన్యతిథిర్భవేత్ । తస్మిన్ దినే విమోకాఖ్యం కర్తవ్య మవిచారతః ॥ సంవత్సరవిమోకాఖ్యమకృత్వా ప్రథమాబ్దికం । యశ్చ్రాద్ధం కురుతే మోహాత్కృతం కర్మాపి నిష్ఫలమ్ ॥

తా॥ సంవత్సరాంతమునందు శూన్యతిథి సంభవించినప్పటికిని యాదినమందు మృతినొందినవానియొక్క తృప్తికొఱకు సంవత్సర విమోకము, శ్రాద్ధముజేయవలయును. నాలోచింప నక్కఱలేదు.

స్మృతిదీపికాయాం॥ శ్లో॥ ఆశౌచాది నిమిత్తైశ్చ విమోకాఖ్యమతిక్రమేత్ । తదాయది విమోకాఖ్యం నకర్తవ్యమితీరితమ్॥

తా॥ సంవత్సరవిమోకమను శ్రాద్ధము నాచరింపక అజ్ఞానముచే ప్రథమాబ్దికమునుబెట్టినయెడల ఆచేసినకర్మ నిష్ఫలమగును.

♦ దేశాంతరగత భ్రాతౄణాం ప్రత్యాబ్దికానుమాసికా ♦
ఉమావాస్యాది విధిః.

శ్లో॥ విభక్తోవాఽవిభక్తోవా దేశాంతర గతస్సుతః । పృథక్ శ్రాద్ధం ప్రకుర్వీత మాతాపిత్రోర్మృతేహని॥ అవిభక్తాఽవిభక్తావా దేశాంతరగతాయది । కర్తవ్యం తైరమావాస్యా ప్రత్యబ్ద మనుమాసికమ్ ॥

గ్రంథాంతరే॥ శ్లో॥ అవిభక్తసుతాః కుర్యా దేకః పిత్రోర్మృతాహికం । స్థానాంతరే పృథక్కుర్యా ద్దర్శశ్రాద్ధానుమాసికే ॥

తా॥ కుమారుడు విభక్తుడయినను, విభక్తుడు కాకున్నను దేశాంతరము వెళ్ళినప్పుడు తల్లితండ్రుల శ్రాద్ధదినంబులు సంభవించెనేని యాదినంబున తాను శ్రాద్ధము తప్పక నాచరింపవలయును. తనయులు విభజించుకొన్నను, విభజించుకొనకపోయినను . దేశాంతరము వెళ్ళినప్పుడు ప్రత్యాబ్దికము దర్శశ్రాద్ధము అను మాసికము వేరుగా నచ్చట నాచరింపవలయును. అన్న దమ్ములు వేరు పడక

పోయినను వారిలోనొకఁడు దేశాంతరము వెళ్ళినప్పుడు తల్లిదండ్రుల శ్రాద్ధములను, అనుమాసికమును, దర్శశ్రాద్ధమును తాను ప్రత్యేకముగానైనను జేయవలయును.

శ్రాద్ధనిమంత్రితస్య గాయత్రీజపసంఖ్యా.

శ్లో॥ షట్యబ్దే త్రిశతంచైవ మాసికే శతపంచకం । ద్విసహస్రం సపిండేచ అయుతం ప్రేతభోజనే ॥

తా॥ ప్రత్యాబ్దికమందు మూడువందలును, మాసికమునందు అయిదువందలును సపిండీకరణమునందు రెండు వేలును, ప్రేతభోజనకాలమందు పదివేలును గాయత్రీమంత్రజపమును జేయవలయును.

ఉపనయన వివాహానంతరే । శ్రాద్ధకర్తవ్యత్వ విధిః

శ్లో॥ మౌంజీబధ్వావివాహాశ్చ షణ్మాసంవర్షమేవవా । నకుర్యాత్పిండనిర్వాపం నదద్యాత్తుతిలోదకమ్ ॥ పుత్రీపుత్రవివాహయోశ్చ పరతష్షణ్మాసతోభ్యంతరే । పిత్రోరాబ్దికపైతృకేషు విధివత్ దూర్వాక్షతైరర్చయేత్ । దధ్యన్నంబదరీఫలైశ్చసహితం పిండాన్ వికీర్యాదికం । సవ్యంతిలతర్పణంచహితధా దర్భాస్తిలాన్ వర్జయేత్ ॥

తా॥ ఉపనయనమైన పిమ్మటను, వివాహమైనపిమ్మటను ఆరుమాసములవరకుగాని సంవత్సరమువరకుగాని పిండప్రదానము తిలతర్పణము చేయఁగూడదు. కుమార్తెకు కుమారులకు వివాహములు జరిగినపిమ్మట ఆరుమాసములలోపల తల్లిదండ్రుల ఆబ్దికములు సంభవించినయెడల గరికెలు అక్షతలతో శ్రాద్ధమునందు అర్చనచేయవలయును. పిండములను పెరుగు రేగిపండ్లు మొదలగువానితో మిశ్రితముచేయవలెను. వికిరాన్నము అపసవ్యము, తిలతర్పణము, తిలలు, దర్భలు మొదలగునవి విడువవలెను.

అనేక శ్రాద్ధసన్నిపాతే,

శ్లో॥ మాతాపిత్రోః క్షయేప్రాప్తే యదిదర్శసమాగతే పితృశ్రాద్ధంతుపూర్వంస్యాన్మాతృశ్రాద్ధమతఃపరం । దర్శశ్రాద్ధంతతః పశ్చాత్పార్వణస్తు మహాలయె । దర్శేసంక్రమణేప్రాప్తే తచ్ఛ్రాద్ధతుకథంభవేత్ । అమాశ్రాద్ధంనకర్తవ్యం కర్తవ్యసంక్రమాదితః । సంక్రమేగ్రహణే దర్శేత్రచ్ఛాదంతు కథంభవేత్ । ఉపరాగప్రయుక్తంతు సముకాలేసమాచరేత్ । దర్శేతుమాసికేప్రాప్తే మాసికం

పూర్వమాచరేత్ । దర్శప్రత్యాబ్ధికేప్రాప్తే ఆబ్ధికంపూర్వమాచరేత్ నిత్యనైమిత్తికేప్రాప్తే నిత్యంనపరిలంఘయేత్ । నైమిత్తికంపురాకుర్యాత్తతోనిత్యం మాచరేత్ ॥

తా॥ ఒక్కదినంబున తల్లిదండ్రుల శ్రాద్ధంబులు దర్శశ్రాద్ధము మొదలగు ననేకశ్రాద్ధంబులు సంభవించినప్పుడు ముందుగ తండ్రితిథియు పిమ్మట మాతృశ్రాద్ధమును, అనంతరము దర్శశ్రాద్ధమును పిమ్మట మహాలయశ్రాద్ధము నాచరింపవలయును. ఒక్కదినంబున దర్శసంక్రమణ శ్రాద్ధంబులు సంభవించినయెడల సంక్రమణశ్రాద్ధము నాచరింపవలయును. దర్శశ్రాద్ధముచేయనక్కరలేదు. సంక్రమణగ్రహణదర్శశ్రాద్ధంబు లొకదినంబునసంభవించినయెడల గ్రహణసంక్రమణశ్రాద్ధంబు లొకపర్యాయము నాచరింపవలయును. దర్శశ్రాద్ధము, మాసికము ఒక్కదినంబున సంభవించినయెడల ముందు మాసికముపెట్టి పిమ్మట దర్శశ్రాద్ధము నాచరింపవలయును దర్శశ్రాద్ధము ఆబ్ధికము ఒక్కదినంబున సంభవించినయెడల ముందుగా నాబ్ధికము పెట్టవలయును. నిత్యనైమిత్తికములు సంభవించినప్పుడు నిత్యకర్మను ఎప్పుడును విడువగూడదు. ముందుగానైమిత్తికకర్మనుచేసినపిమ్మట నిత్యకర్మనుచేయవలెను

గ్రహణే ఆశౌచన సూతకాభావః

శ్లో॥ చంద్రసూర్యగ్రహేస్నాయా త్సూతకేమృతకేతథా । అస్నాయీమృత్యుమాప్నోతి స్నాయీమృత్యుంనవిందతి ॥ సూతకేమృతకేచైవ నదోషారాహుదర్శనే । తావదేవభవేచ్ఛుద్ధిర్యావన్ముక్తిర్నదృశ్యతే ॥

సూర్యచంద్రగ్రహణములయందును, జాతాశౌచమృతాశౌచములయందును స్నానము చేయవలయును. అట్లుస్నానముచేయనియెడల మృత్యువును బొందును. స్నానముచేసినయెడల మృత్యుభయముకలుగదు జాతాశౌచ మృతాశౌచదినములలో గ్రహణము సంభవించినయెడల గ్రహణవిముక్తిపర్యంత మాశౌచములేదు.

జీవత్పితృకస్య తర్పణనిషేధః

శ్లో॥ జీవమానఃపితాయస్య మాతాయదివిపద్యతే । మాతృశ్రాద్ధంసుతఃకుర్యా న్నకుర్యాత్తిలతర్పణమ్ ॥

తా॥ తండ్రిజీవించియుండగ తల్లి మృతినొందినయెడల తల్లికి శ్రాద్ధకృత్యము నంతయు చేయవలయును తిలతర్పణము మాత్రము చేయనక్కరలేదు.

బోధాయనామావాస్యా నిర్ణయః.

శ్లో॥ భూతేహ్న్యమాయుతేయుగ్మా పక్షాదేస్స్యాయమేతిచేత్
బోధాయనానాంభూతేమా । శ్రాద్ధంకుర్యామితోన్యథా ॥

సౌరమాస తిథి నిర్ణయః

శ్లో॥ జన్మర్క్ష తర్క్ష మృతాన్వహాని ఇత్యేకమాసేచపునర్భవా
నిః పునర్భవేష్వేవహికర్మకుర్యా తేష్వేవసంక్రాంతియుతేషునైవ ।
మాస్యేకస్మిన్ ద్వేతిథేచేత్పరాస్యా తూర్వస్మిన్ తూర్వసం
క్రాంతియుక్తే । ద్యావవ్యేతౌ సంక్రమేచేత్పరస్యత్సర్వం చైవంచం
ద్రసూర్యోత్తరాగే ॥ వశ్చికాది త్రిమాసేషు మృతాహాసభవేద్యది
పూర్వమాసేతుకర్తవ్య మితిశాతాతపోబ్రవీతు । ఊర్ధ్వంముహూర్తం
కుతపా సంక్రాంతిర్యదిదృశ్యతే । పూర్వమానేనకర్తవ్యం కుర్యా
త్రాక్కృతపాదపి ॥

శ్రాద్ధవిఘ్నే ఆమశ్రాద్ధవిధిః.

శ్లో॥ శ్రాద్ధవిఘ్నేద్విజాతీనా మ్మామశ్రాద్ధంప్రకీర్తితం ।
అమావాస్యాదినియతం మాసంవత్సరాభృతఇతి ॥ హారీతః ॥

తా॥ శ్రాద్ధమునకు విఘ్నము సంభవించినప్పుడు దర్శశ్రాద్ధము, మాసికము, ఆబ్దికము మొదలగునవి ఆమద్రవ్యములచేతనే బ్రాహ్మణులుచేయదగినవని హారీతుడుచెప్పెను. ఆమద్రవ్యమనగా భోజనసామాగ్రి.

మరీచిః ॥ శ్లో॥ అనగ్నికఃప్రవాసీచ యస్యభార్యారజస్వలా। ఆమ
శ్రాద్ధంద్విజఃకుర్యా న్నతుకుర్యాన్మృతేహని ॥

తా॥ అహితాగ్ని కానివాడును, ప్రయాణమైనవాడును బహిష్టయినదాని పెనిమిటియు మృతదినమునందు ఆమశ్రాద్ధమునే జేయవలెను.

లోగాక్షిరపి॥ శ్లో॥ పుష్పవత్స్వపిదారేషు విదేశస్థాప్యనగ్నికః ।
అన్నేనైవాబ్దికంకుర్యా ద్ధేమ్నావామేనవాక్వచుత్ ॥

తా॥ భార్యబహిష్ఠురాలైనను, పరదేశమునందుండినను భార్యాగ్ని కానివాడైనను అన్నశ్రాద్ధమునే జేయవలయును. ఆదిసంభవముకాని పక్షమునందు హిరణ్యశ్రాద్ధమును జేయవలయును ఆదిసంభవము గాని పక్షమున ఆమశ్రాద్ధమయినను జేయవలయును.

అపుత్రాయాః రజస్వలాయాః భర్తృశ్రాద్ధవిధిః

శ్లో॥ అపుత్రాతుయదాభార్యా సంప్రాప్తే భర్తృరాబ్దికే రజస్వలాభవేత్సాతు కుర్యాత్తత్పంచమేహని ॥

తా॥ సంతానము లేనట్టి స్త్రీ బహిష్టయియుండగా అట్టిసమయమున పెనిమిటి యాబ్దికము సంభవించినయెడల అయిదవస్నానదినంబున ఆబ్దికము పెట్టవలయును.

ప్రభాసఖండే॥ శ్లో॥ విశుద్ధస్స్యాచ్చతుర్థేహ్ని స్నానాన్నారీరజస్వలా। దైవేకర్మణిపిత్రేచ పంచమేహనిశుధ్యతి ॥

తా॥ బహిష్ఠయిన స్త్రీ నాల్గవదినమున స్నానముచేసిన శుద్ధియగును గాని దేవపితృకార్యము విషయమయి అయిదవదినమందు శుద్ధిగలిగియగునని ప్రాభాసఖండమునందు జెప్పబడెను.

పాదప్రక్షాళన విధి.

శ్లో॥ మండలాత్పశ్చిమేభాగే బహిరేవస్థితోద్విజః । తత్రైవ నిసృజేత్పాద్యం క్షాళనంమండలోపరి । ఉదఙ్ముఖోపసిష్టానాం పాదానాంక్షాళసంభవేత్ । అన్యథాక్షాళనేశ్రాద్ధే నిరాశాఃపితరోగతాః ॥

తా॥ మండలమునకు పడమటిభాగమున పాదములనుంచి పాద్యమును విడువవలయును. పాదప్రక్షాళనము పాదములను మండలముమీదనుంచిన పిమ్మట జేయవలయును. బ్రాహ్మణుల నుత్తరముఖముగ గూర్చుండబెట్టి పాదప్రక్షాళనము జేయవలయును. లేనియెడల పితృదేవతలు ఆశారహితులై వెళ్ళుదురు.

శ్లో॥ పాదమూలేపితృస్థానం పాదమధ్యేపితామహః । ప్రపితామహస్తుపాదాగ్రే పాదాప్రక్షాళయేత్క్రమాత్ ॥

తా॥ పాదముల మొదట పితృలును పాదములమధ్య పితామహులును, పాదముల చివర ప్రపితామహులు నుందురుకాబట్టి క్రమముగా పాదములను ప్రక్షాళన జేయవలయును.

పాదప్రక్షాళ నోదకమార్జన విధిః

శ్లో॥ దేవపాదోదకం స్నానం స్పర్శనంపితృమండలే । ఉభయోస్నానమాప్నోతి పునఃకర్తావిధీయతే । పితృబ్రాహ్మణ పాదాంబునధారయ శిరసేక్వచిత్ ॥

తా॥ విశ్వదేవులయొక్క పాదోదకమును పైన మార్జనముచేసికొనుటయు పితృస్థానముయొక్క మండలమును స్పృశించుటయును కర్తకు స్నానముతో సమానమైనవి. కాబట్టి పితృస్థానమందు నిమంత్రితుండయిన బ్రాహ్మణుని పాదోదకమును శిరస్సున ధరింపగూడదు మడలమునుమాత్రము స్పృశింపవలయును.

ఆచమనప్రకారః.

శ్లో॥ మండలాత్పూర్వతో దేవాః పితృవిప్రాస్తథోత్తరే । కర్తా చైవతదీశాన్యే అన్యత్రరుధిరోపమమ్ ॥

తా॥ మండలమునకు తూర్పుగా విశ్వేదేవుఁడును, ఉత్తరమున పితృబ్రాహ్మణుఁడును కర్త ఈశాన్యభాగమందును గూర్చుండి యాచమనము జేయవలయును. దీనికి వ్యతిరేకస్థలములయందుండి యాచమనము జేసినయెడల రక్తపానముతో సమానమగును.

శ్లో॥ కర్తురాచమనాత్పూర్వం భోక్తురాచమనకయది । శునోమూత్రిసమంతోయ మిత్యేవం మనురబ్రవీత్ ॥

తా॥ కర్త యాచమనముజేయుటకంటె ముందు భోక్త యాచమనము జేసినయెడల శునకమూత్రపానముతో సమానమని మనువు చెప్పియుండెను.

గంధధారణమ్.

శ్లో॥ చందనం పితృకార్యేషు ఫాలమధ్యేవినిక్షిపేత్ । కంఠే కక్షే తథాపృష్ఠే నిరాశాః పితరోగతాః ॥

తా॥ పితృకార్యములయందు ముఖమునందే మంచిగంధమును ధరించవలయునుగాని కంఠమునందును, భుజములయందును, వీపునందును ధరించినయెడల పితృదేవతలు ఆశారహితులై వెళ్ళిపోవుదురు.

పరివేషణవిధిః.

శ్లో॥ మధ్యేఅన్నంప్రతిష్ఠాప్య దక్షిణేఘృతపాయసే । శాకాది పురతశ్చైవ అంతేసూపస్థితై వచ ॥

తా॥ అన్నమును మధ్యప్రదేశమందును, దక్షిణభాగమునందు నేతిదొన్నెయు, పాయసముదొన్నెయు, కూరలుమొదలగునవి ముందరను పప్పు చివర నుంచవలయును.

* (కడమవిషయములు మాధర్మశాస్త్రసంగ్రహమను గ్రంథమునందు అచ్చువేయబడినది.

గ్రంథం సమాప్తమ్.

174-8

జ్యోతిషామృతము

అను జాతకభాగము. 3-8-0

ఈ గ్రంథము కీ॥ శే॥ నాతండ్రిగారైన

చల్లా లక్ష్మీనృసింహశాస్త్రిగారిచే

వచనకావ్యముగా వ్రాయబడినది.

సంవత్సరములు, చాంద్రమాసములు, సౌరమాసములు, అరమాసములు 5 ఋతువులు, 6 అయనములు, 7 తిథులు, 8 నక్షత్రములు, 9 నక్షత్రముల వానివాని స్వరూపములు జంతువులు, 10 గణములు మొదలగునవి. 11 అశ్విన్యాదిరాసులు 12 నామనక్షత్రముల 13 జీవనిర్జీవ నక్షత్రములు 14 మహాదశలురాసులు కాలపురుషస్వభావములు, 15 రవ్యాదిగ్రహములు, 16 రవ్యాదిగ్రహస్వభావములరా చక్రములు 17 గ్రహసంచార కాలనిర్ణయము 18 లగ్నకారకత ములు 19 కేంద్రాదిస్థానసంజ్ఞలు, 20 లగ్నముకట్టువిధము, 21 అం చక్రవిభాగము. 22 అంశచక్రము 23 ఇందులగ్నము కట్టువిధము 24 తారాలగ్నముకట్టువిధము 25 జనలగ్నతెలిసేవిధము, 26 దేశ గ్నప్రమాణములు, 27 జన్మకాలఘడియలు తెలిసికొనుట 28 మహాదశానిర్ణయములు, 29 మహాదశాశేషము, 30 అంతర్దశలు, 31 విద శాసూక్ష్మదశాలక్షణములు, అంతర్దశాటేబిల్ గ్రహములయొక్క బలాబలములు చంద్రబలము వృద్ధిక్షయములు, గ్రహమిత్రత్వ శత్రుత్వములు, ఉచ్ఛస్వక్షేత్రమూలత్రికోణములు, గ్రహకారకత్వములు తాత్కాలికశత్రుమిత్రత్వములు షడ్వర్గము; షడ్బలములు గ్రహసమయములు, గ్రహములకుఅవస్థలు, గ్రహవక్రాదులు, గ్రహచ్ఛాదనము, ఆదాగ్రహదశాఫలము, సూర్యదశ, చంద్రదశ, కుజదశ రాహుదశ, గురుదశ, శనిదశ, బుధదశ, కేతుదశ, శుక్రదశ, సూర్యునియొక్క లగ్నాదిద్వాదశస్థానఫలములు; కేవలమారకనిర్ణయస్వభావము, రవ్యాదిగ్రహములవలన జాతకుడు యేలోకమునుండి వచ్చిన మొదలగు 172 విశేషములుగల గొప్పగ్రంథము.

వలయువారు !

లక్ష్మీనరసింహ ముద్రాక్షరశాల
మచిలీపట్టణము.
18|25 బచ్చుపేట,

ఆచమనప్రకారః.

శ్లో॥ మండలాత్పురతోదేవాః పితృవిప్రాస్తథోత్తరే । కర్తా చైవతదీశాన్యే అన్యత్రరుధిరోపమమ్ ॥

తా॥ మండలమునకు తూర్పుగా విశ్వేదేవులును, ఉత్తరమున పితృబ్రాహ్మణులును కర్త ఈశాన్యభాగమందును కూర్చుండి యాచమనము జేయవలయును. దీనికి వ్యతిరేకస్థలములయందుండి యాచమనము జేసినయెడల రక్తపానముతో సమానమగును.

శ్లో॥ కర్తురాచమనాత్పూర్వం భోక్తురాచమనకయది । శునో మూత్రసమంతోయ మిత్యేవం మనురబ్రవీత్ ॥

తా॥ కర్త యాచమనముజేయుటకంటే ముందు భోక్త యాచమనము జేసినయెడల శునకమూత్రపానముతో సమానమని మనువు చెప్పియుండెను.

గంధధారణమ్.

శ్లో॥ చందనం పితృకార్యేషు ఫాలమధ్యేవినిక్షిపేత్ । కంఠే కక్షే తథాపృష్ఠే నిరాశాః పితరోగతాః ॥

తా॥ పితృకార్యములయందు ముఖమునందే మంచిగంధమును ధరించవలయునుగాని కంఠమునందును, భుజములయందును, వీపునందును ధరించినయెడల పితృదేవతలు ఆశారహితులై వెళ్ళిపోవుదురు.

పరివేషణవిధిః.

శ్లో॥ మధ్యేఅన్నంప్రతిష్ఠాప్య దక్షిణేఘృతపాయసే । శాకాది పురతశ్చైవ అంతేసూపస్తథైవచ ॥

తా॥ అన్నమును మధ్యప్రదేశమందును, దక్షిణభాగమునందు నేతిదొన్నెయు, పాయసముదొన్నెయు, కూరలుమొదలగునవి ముందరను పప్పు చివర నుంచవలయును.

• (కడమవిషయములు మాధర్మశాస్త్రసంగ్రహమను గ్రంథమునందు అచ్చువేయబడినది.

గ్రంథం సమాప్తమ్.

174—8

జ్యోతిషామృతము

అను జాతకభాగము. 3-8-0

ఈ గ్రంథము శ్రీ॥ శ్రీ॥ నాతండ్రిగారైన

చల్లా లక్ష్మీనృసింహశాస్త్రిగారిచే

వచనకావ్యముగా వ్రాయబడినది.

సంవత్సరములు, చాంద్రమాసములు, సౌరమాసములు, అర మాసములు ౫ ఋతువులు, 6 అయనములు, 7 తిథులు, 8 నక్షత్రము లు, 9 నక్షత్రముల వానివాని స్వరూపములు జంతువులు, 10 గ ములు మొదలగునవి. 11 అశ్విన్యాదిరాసులు 12 నామనక్షత్రములు 13 జీవనిర్జీవ నక్షత్రములు 14 మహాదశలుదాసులు కాలపురుషస్వభా వములు, 15 రవ్యాదిగ్రహములు, 16 రవ్యాదిగ్రహస్వభాములరా చక్రములు 17 గ్రహసంచార కాలనిర్ణయము 18 లగ్నకారకత ములు 19 కేంద్రాదిస్థానసంజ్ఞలు, 20 లగ్నముకట్టువిధము, 21 అం చక్రవిభాగము. 2 అంసచక్రము 23 ఇందులగ్నము కట్టువిధమ 24 తారాలగ్నముకట్టువిధము 25 జనలగ్న తెలిసేవిధము, 26 దేశ గ్నపరిమాణములు, 27 జన్మకాలఘడియలు తెలిసికొనుట 28 మహ దశానిర్ణయములు, 29 మహాదశాశేషము, 30 అంతర్దశలు, 31 వి శాసూక్ష్మదశాలక్షణములు, అంతర్దశాటేబిల్ గ్రహములయొక్క బలాబలములు చంద్రబలము వృద్ధిక్షయములు, గ్రహమిత్రత్వ శత్ త్వములు, ఉచ్చస్వక్షేత్రమూలత్రికోణములు, గ్రహకారకత్వముల తాత్కాలికశత్రుమిత్రత్వములు షడ్వర్గము; షడ్బలములు గ్రహసవ యములు, గ్రహములకుఅవస్థలు, గ్రహవక్రాదులు, గ్రహచ్ఛా నము, ఆదాగ్రహదశాఫలము, సూర్యదశ, చంద్రదశ, కుజదశ రాహుదశ, గురుదశ, శనిదశ, బుధదశ, కేతుదశ, శుక్రదశ, సూర్యు నియొక్క లగ్నాదిద్వాదశస్థానఫలములు; కేవలమారకనిర్ణయస్వభా వము, రవ్యాదిగ్రహములవలన జాతకుడు యేలోకమునుండి వచ్చిన మొదలగు 172 విశేషములుగల గొప్పగ్రంథము.

వలయువారు!

లక్ష్మీనరసింహ ముద్రాక్షరశాల

మచలీపట్టణము.

18|25 బచ్చుపేట,